ఆంధ్రసచిత్రవారపత్రిక



28-6-74

55 పైసలు

అధిక దిగుబడికి అధిక పోషణనిచ్చే ఎరువులు ముఖ్యం



గ్రోమోర్
14-35-14



గ్రోమోర్
28-28-0

నేలకు సేవ, రైతుకు రక్షం - గ్రోమోర్

కృష్ణంరాజు సమర్పించు

గోపీకృష్ణామూవీస్

కృష్ణవేణి


ఈస్ట్మన్‌కలర్



సోల్ డిస్ట్రిబ్యూటర్స్: లక్ష్మీ కంబైన్స్

LAKSHMI PUBS

లక్ష్మీ ఫిలింస్



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938 – 1972)

శుక్రవారం : 28–6–'74

శ్రీ ఆనందనామ సం. ఆషాడమాస శు. నవమి.

సంపుటము : 67 సంచిక 44

స్థాపితం : 1908

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-3.

సంవత్సర చందా – రు. 31–20 పై.

ఆరుమాసాల చందా – రు. 15–60 పై.

విడి ప్రతి వెల 55 పైసలు

విషయానుక్రమణిక

మనలోమాట

జూలై నెలలో కొత్త సీరియల్ కథలు వరుసగా పడనున్నాయి. పదహారు వారాలుగా వెలువడుతున్న 'బంగారు కలలు' పూర్తి కాగానే, 'అన్నపూర్ణ సీరియల్ ప్రారంభం కానున్నది. ఈలోగా 'చిదంబర రహస్యం' అనే ఉత్కంఠ భరితమైన పెద్దకథ వేద్దామనుకుంటున్నాము.

జూలై సంచికలలోనే 'అతకని అనుబంధాలు' అనే మరో సీరియల్ కూడా ప్రారంభించ సంకల్పించాము.

కొత్త సీరియల్ కథలు ప్రారంభమయ్యే తేదీలు వేరే చోట ఆయా సందర్భాన్ని బట్టి యీ సంచికలోను పై సంచికలోను యిస్తున్నాము.

* * *

దేశవ్యాప్తంగా జరిగిన 'శివాజీ రాజ్యారోహణ త్రిశత వార్షికోత్సవాల'ను పురస్కరించుకొని యీ సంచికలో 'ఛత్రపతి' జీవిత విశేషాలను తెలిపే చిన్న వ్యాసం ఒకటి వేశాము.

* * *

భారత్ అణుపాటవ పరీక్షకు ప్రత్యక్ష నిదర్శనమై నిలచిన 'రాజస్థాన్ అణు మిట్ట' ఛాయా చిత్రాలను యీ వారం చిత్ర విశేషాలు శీర్షికలో చూడవచ్చును.

హైదరాబాద్ నోట్ బుక్

నిరుద్యోగానికి నిరుగుడు :

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మే 29న లాలాపేటలో చౌకధరల డిపోను ప్రారంభిస్తూ, విద్యావంతులలో నిరుద్యోగ నివారణకు పరిశ్రమలను పెద్ద ఎత్తున నెలకొల్పడంతప్ప మరో మార్గం లేదని ఉద్ఘాటించడం చాలా సముచితంగా వుంది. నిరుద్యోగం, జాతికి ఘోరశత్రువు. దానిని రూపుమాపడానికి చేయదగినదంతాచేసినప్పుడే ఆర్థికసమృద్ధి ఏర్పడి భావసమైక్యం దానంతట అదే ఏర్పడు తుంది.

శ్రీ డి. మోహన్‌రావు చిత్రాలు:


మూడు పదులు నిండని శ్రీ డి. మోహన్‌రావు ఆధునిక చిత్రరచనా రంగంలో సాధించిన ముప్పేట ముందడుగును ఇటీవలి అతని చిత్ర ప్రదర్శనం చూచినప్పుడు తెలుసుకుని ఆనందించిన వారిలో నేనొకణ్ణి. ఈప్రదర్శనాన్ని శ్రీ మోహన్‌రావుపని చేసే యూనియన్‌కార్బయిడ్ కంపెనీ మానేజర్ శ్రీ గోపాల్‌బెనర్జి కళాభవన్‌లో ప్రారంభించారు.మోహన్‌రావు 10వ ఏటే స్కెచ్ వేయడం ప్రారంభించి, పది సంవత్సరాల క్రితం పెయింటింగ్ మొదలుపెట్టి, పెక్కుచోట్ల ప్రదర్శనలు జరిపి మెప్పు పొందారు. ఈ ప్రదర్శనంలో 35 చిత్రాలుఉన్నాయి. ఎరుక, నాగస్వరము, శివపార్వతులు, ఉబుసుపోక మొదలయిన చిత్రాలు ఆకర్షకంగా ఉన్నాయి. స్వయంకృషితో చిత్రకారుడయిన శ్రీ మోహన్‌రావు యువ చిత్రకారులకు ఆదర్శం కావాలి. మార్గదర్శకులు కావాలి.

కవిచంద్రుడు శేషేంద్రుడు :—

కవి కమనీయభావుకత, సహృదయ విమర్శకుని సాహిత్యమర్మజ్ఞత, పరిశోధకుని పట్టుదల పెనవేసుకుని మేధాంతరంగాలు పడగలెత్తిన కవితేందిరేంద్రుడు శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ. 18వ ఏట గుంటూరు ఎ. సి. కాలేజీలో చదువుతున్నప్పుడు కేవలంశబ్దాడంబరపు రీతి మార్గంలోపడి, తెనాలిరామకృష్ణుడు, శ్రీనాథుడు ఆదర్శంగా, "తన వ్రాయుగంటంబు మొనవాడి విశ్వంభరాప్రజకు ప్రాణరక్షగాగ" అనిపాండురంగ మహాత్మ్యంలోని పద్యం వరవడిగా "షోరాబు" కావ్యం "తనవాలు దేశంబు జనపాలు వెమ్మోము గీతకు గంటంబు రీతిగాగ" అన్న ధోరణిలో రచించారు పొంతం. ఈపదగుంభన పర్యవసానమైన శైలీమాత్రరీతి వాదం ప్రయోజనం లేదని ఇది ఆయనే వేసవిని. వర్ణించినట్టు "చటుల దుర్జన రాజ్యశాసనమువోలె, సాగెచండప్రచండ మార్తాండ రథము" వలె సాగిందని గుర్తించినప్పుడు, కవితను భావనా సౌందర్యం వైపు మళ్లించారు, సహృదయులను కవితల కదంబగుచ్ఛాల జల్లులతో త్రుళ్లించారు, "తొలి బుసులు అగ్నికీలల్లో మంత్ర గ్రామాలు దర్శించినట్లు" "కవిత కౌగిట్లో ప్రేమ జ్యోతిని" చూచారు. "మనవారికి వెయ్యేళ్లు శబ్దం మీదే మొగ్గు. కేవలం ఉక్తిశిల్ప సౌందర్యగర్తంలో పడ్డారు. నేను భావసౌందర్యం కోసం కృషి చేశాను." అంటారు ఆయన. మనదేశంలో కవితాశాస్త్రం గురించి జరిగినంత చర్చ మరే దేశంలోనూ జరుగలేదు. శబ్దార్థజ్ఞాన మాత్రంతో ఎవరూ కవిగారు. ఏదోచమత్కృతి వుండాలి. ఆ చమత్కార సంపాదనకు అలంకారశాస్త్రం అధ్యయనంచేయాలి. కవికి ఆ శాస్త్రం రచనా మార్గంలో సహాయపడుతుంది అంటారు ప్రాచ్య ప్రాశ్చాత్య సాహిత్యాలను తలస్పర్శిగా మధించిన ఈ శేషేంద్రుడు. ఇన్‌స్పిరేషన్‌తో కవిత్వం పుట్టుకొస్తుందనేదాన్ని ఆయన నమ్మరు. "కవితా సాధనను తపస్సు అన్నారు కదా! అన్‌కాన్‌షస్ ప్రయత్నం తపస్సు ఎలా అవుతుంది.?" అంటారు ఈ కళా తపస్వి. నిజం! తెలివితేటలు అన్‌కాన్షస్‌కానట్లే, కవిత అన్‌కాన్షస్‌కాదు. ఈ కాన్షస్‌నెస్‌తోనే, ఋతుఘోష, పక్షులు, చంపూవినోదన, శేషజ్యోత్స్న మొదలయిన కవితా సంపుటాలు, ముబ్బుల్లో దర్బారు మొదలయిన నాటికలు, నరుడు నక్షత్రాలు, రామాయణ రహస్యాలు, వూహాలు, విశ్వవివేదన వంటి పరిశోధన నిర్భరఫలాలైన వ్యాససంపుటాలు, స్వర్ణహంస, సాహిత్యకౌముది వంటి అనిదంపూర్వ వ్యాఖ్యలు వెలువరించారు. శేషేంద్రుడు మాంచిగోష్ఠి ప్రియులు. సంభాషణ చతురులు. శ్రీ శ్రీ అన్నట్టు

(44వ పేజీ చూడండి)

శ్రీ బి. వి. మృతి



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి జూన్ 7 వ తేదీ రాత్రి ఎనిమిది గంటల పది నిమిషాలకు హైదరాబాద్‌లోని తమ అధికార నివాసంలో గుండెపోటు వచ్చి మృతి చెందారు. వారి వయసు 73 సం.లు. 1971లో వారు పి. వి. మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా నియమితులై అంతిమ శ్వాస వరకు అదే పదవిలో వున్నారు. మధ్యలో 1972 డిసెంబరులో తమ సహచరులు పదిమంది ఆంధ్ర మంత్రులతో వారు తమ పదవికి రాజీనామా చేశారు. తిరిగి 73 డిసెంబర్‌లో జలగం వారి మంత్రివర్గంలో తమ పూర్వ పదవినే చేకొన్నారు. వారి స్వగ్రామం కర్నూలు జిల్లాలోని కోయిలకుంట్ల. వారి మృతి రాష్ట్రానికి తీరని లోటు అని దేశ నాయకులు పలువురు తమ సంతాపం తెలియజేశారు.

మొహంమీద ఏదో పడినట్లయి ఉలిక్కిపడి కళ్లు తెరిచేడు రామ్మూర్తి.

అప్పుడే నిద్ర పట్టోందేమో, హఠాత్తుగా మెలకువొచ్చేసరికి ఒళ్లొక్కసారిగా జలదరించింది.

మొహంమీద చేత్తో తడిమేడు. తడిగా తగిలింది. వెంటనే ఏదో ఎగిరిపోయినట్లైంది. చివ్వున లేచి లైటు వేసి చూశేడు. చిరుకప్ప!

కప్పలు

పిశుపాటి ఉమా మహేశ్వరమ్



చినుకుల మధ్య చంటి కుర్రాడిలా ఉత్సాహంగా ఎగురుతూ గంతులేస్తోంది. మొహంమీద తడిగా అసహ్యంగా ఉంది.

గట్టిగా తుడుచుకున్నాడు. పట్టబోతూన్న నిద్రను పాడుచేసిన ఆ కప్ప పిల్లని చూసేసరికి ఒళ్లు మండిపోయింది రామ్మూర్తికి.

కాలనేసి నేలరాద్దామన్నంత కోపమొచ్చింది.

కానీ మానవత్వం అడ్డొచ్చేసరికి మర్యాదగా దాన్నవతలికి నెట్టే ఉద్దేశ్యంతో మెల్లగా 'హుష్ హుష్!' అంటూ తోలేడు.

అది అతనుద్దేశించిన తూములోకి పోకుండా పక్కనున్న పెట్టెల క్రిందికి దూరింది. ఇక మొదలైంది వేట.

వర్షాకాలం కాదు గానీ ఈ గొడవ మాత్రం రోజూ తప్పట్లేదు.

ఉన్న ఒక్క మంచం తాలూకు కోడూ విరిగిపోయింది.

కింద పడుకుంటే రాత్రి ఈ కప్పల బాధ.

ఏవరో పిల్చినట్లు అన్నీ లోపలికొచ్చేస్తూ ఉంటాయ్. నెత్తి ఎక్కి తొక్కుతూ ఉంటయ్. స్వైరవిహారం చేస్తూ ఉంటయ్.

ఒక్కదాన్ని తోలడానికి తలుపు తీస్తే పది లోపలికి దూరుతాయి. అందుకని వాటిని బుజ్జగించి, కాకాపట్టి, తూములోంచి సాగనంపి మళ్లీ రాకుండా బిరడా పెట్టెయ్యాలి. పైగా దబ్బున తోలెయ్యడం కోసం చీపురుపెట్టి తోసేస్తే పెద్దవైతే ఫర్లేదు. గానీ, చిన్నవైతే అక్కడికక్కడే చస్తాయి. కాబట్టి చేత్తో నేలమీద చిన్నగా చప్పుడు చేస్తూ వాటిని అవతలికి దాటించేయాలి.

ఈ విషయాలన్నీ మొదట అతనికి తెలీనే తెలీవు. రాధే చెప్పింది. రాధ గుర్తుకు రాగానే గురుడుగారి కప్పల వేట ఆగిపోయింది.

మొదటి క్షణంలో ఎలా ఉన్నవాడలాగే బొమ్మైపోయేడు.

మరుక్షణంలో తేరుకున్నాక ఇందాక కప్పమీద పడినప్పుడు (కప్పమీద అతను కాదు. కప్ప అతని మీద) ఒళ్లెంత జలదరించిందో అంతకి రెండు రెట్లు పులకరించింది. గుండెల్లోని రక్తం ఒక్కసారి పొంగింది.

వెంటనే మనసులోని కప్పరూపం చెరిగిపోయి

ఆమె రూపం ప్రత్యక్షమైంది. ఆ రూపాన్ని తలచుకోగానే మళ్లీ వో క్షణం మైకం కమ్మిందతనికి.

పెదవులతనికి తెలీకుండానే 'రా . . . ధ . . .' అన్న అక్షరాలుచ్చరించేయి మౌనంగా. అప్రయత్నంగానే చతికిలబడి గోడకు జారగిలేడు. గోడకానుకోగానే అతని దృష్టి ఎదురుగా గోడకి వేలాడదీసి ఉన్న పెళ్లి ఫోటోమీద పడింది.

ఆ ఫోటోలో తనతో సహా మిగిలిన జనాలందరూ అలుక్కుపోయి ఆమె బొమ్మ ఒక్కటే కనబడి క్రమక్రమంగా ఫోటోనంతా అలుముకుని తర్వాత గోడని కూడా ఆక్రమించేసింది.

నిద్దట్లో నడిచేవాడికి మల్లే నెమ్మదిగా లేచి ఆ ఫోటోని చేతిలోకి తీసుకుని ప్రేమగా నిమిరాడు.

ఫోటో మొత్తమ్మీద ఆమె ఒక్కర్తే కనిపిస్తోందతనికి. ఎంచేతో ఆమె అందం క్షణక్షణానికీ పెరిగిపోతున్నట్లనిపించింది అతనికి.

రామ్మూర్తి ఆ ఫోటోనోసారి ముద్దు పెట్టుకున్నాడు. తర్వాత గుండెలకు హత్తుకున్నాడు. ఆ తర్వాతెళ్లి రీడింగ్ టేబిల్ ముందు కుర్చీలో కూలబడ్డాడు.

టేబిల్మీద స్టీలు ఫ్రేంలో బిగించబడి ఉన్న మరో రాధ పగలబడి నవ్వుతోంది. పిచ్చిగా కవ్విస్తోంది అతన్నే చూస్తూ.

ఆ నవ్వు తన గుండెల్లో ప్రతిధ్వనిస్తున్నట్లనిపించి ఒక్క క్షణం గుండె దగ్గరి గుండీలు సవరించుకుంటూ ఫోటోలోని రాధ కేసి చూసేడు. సూటిగా, తమకంతో, విరహంతో చూసేడు. దరిమిలా అలాగే చూస్తూండిపోయేడు.

మళ్లీ కాలిమీంచి వో కప్ప పాకేకగానీ ఈ లోకంలోకి రాలేదు. 'ఈ క్షణంలో రాధ ఇక్కడ ఉండుంటే . . .' అనుకుంది అతని మనసు.

వెంటనే ఆ తర్వాత జరిగుండాల్సిన పనిని తల్చుకుని ఒకసారి తియ్యగా మూల్గేయి అతని నరాలన్నీను.

* * *

దాదాపు నెల రోజుల క్రిందట కాపరానికొచ్చిన కొత్తల్లో ఒకనాడు ఉన్నట్లుండి తనకు తానుగా వచ్చి రామ్మూర్తిని 'హగ్ . . ' అంటూ కావలించేస్కుంది రాధ.

ఏదో పన్జేసుకుంటూ ఏదో లోకంలో ఉన్న రామ్మూర్తి అర్జెంటుగా ఈ లోకంలో కొచ్చేసి 'ఏమిటీ హఠాత్ప్రణయం' అనుకుంటూ, అంటూ ఆశ్చర్యపడబోయేడు. కానీ రాధ అతగాణ్ణలా వడనివ్వకుండా మరింత గట్టిగా పెనవేసుకుపోయింది. 'ఏంటి సుబ్బులూ ఇలా ఒణికిపోతున్నావ్ ! ప్రేమ జొరవా ?' అన్నాడు ప్రేమగా, లాలనగా.

ఆమేం మాట్లాళ్లేదు. ఏటో సూటిగా చూస్తోంది. మనిషి కొద్దిగా ఒణుకుతోంది.

అప్పటికి పూర్తిగా ఈ లోకంలోకొచ్చిన రామ్మూర్తి ఆమె మొహంలోకి జూసేడు. విషయమేం తెలీలేదు. ఆమె చూపుల్తోపాటు తన చూపుల్ని కూడా అటువేపు తిప్పేడు. అక్కడి దృశ్యం అతణ్ణి చకితుణ్ణి చేసింది.

వెంటనే లారెల్ అండ్ హార్డీ పిక్చర్ చూస్తున్నట్లుగా పెద్ద పెట్టున నవ్వసాగాడు.

ఆ నవ్వుతో తన ఉనికిని తెలుసుకున్న రాధ కొద్దిగా పట్టువిడుస్తూ 'ఏంటండీ ఆ నవ్వు . . మరీనూ. . . వో పక్క నేను భయంతో చస్తూంటే' . . అన్నది.

తెరలు తెరలుగా వస్తూన్న నవ్వు నాపకుండానే అర్ధాంగివేపొకసారి జాలిగా జూసి ఆ తర్వాత హీరోయిన్ మీదికి దూకబోయే విలన్లా, క్రూరంగా జలిష్టంగా మాంచి వూపేమీదున్న 'కప్ప' వంక జూసేడు రామ్మూర్తి.

'వెరీ ఫైన్ . . సుపర్బ్ . . . మార్వెలస్ . . . కప్పల్లో ఈ సైజున్నూ ఇదే మొదలు. యిటువంటిది గనుక డిసెక్షన్కి దొరికిందా చూస్కో . . .'

'మీ మేస్టారు బుద్ధిపోనిచ్చుకున్నారుగాదు. ముందు దాన్ని తగిలెయ్యండీ. నావంకే మిర్రి మిర్రి చూస్తోందీ . . .'

'బహుశా మగ కప్పై ఉంటుంది రేణూ కప్పల్లోగూడా ఇంత టేస్టు గలవి ఉంటాయని ఇవేళ్లే తెల్సింది. మరి నీ అందం. . .'

'అబ్బబ్బ మీజోకులాపండి బాబూ . . . నా ప్రాణాలు పోతుంటేనూ . . . ముందు దాన్ని తగిలెయ్యండీ . . . ప్లీజ్ . . ! '

ఆమె నిజంగా జడుసుకున్నట్లు ఆమె గుండె చప్పుడే చెప్తోందతనికి. మొదటిసారిగా ఆమెలోని వీక్ సైడేదో అర్థమైందతనికి. దానికితోడు భయముతో ఆమె అంతకంతకీ హత్తుకుపోతూంటే మరింత ముచ్చటేసింది. అంచేత గురూగారు మరికాస్త ఉత్సాహం పుంజుకున్నాడు.

'ఎలా తోలను సుశీ ! నిన్ను నన్నింత దగ్గరకు జేర్చిందే ! ఉపకారికి నపకారము జేయుట పాడియా...'

రాధకి కళ్లల్లో నీళ్లు తిరిగేయి.

'నాకివతల ప్రాణాలెగిరిపోతూంటే మీకు నవ్వులాటగా ఉంది గదూ . . .' ముంచుకు రాబోయిన ఏడుపుతో ఆమె గొంతు పూడుకుపోయింది.

"రామారావుగారూ, మా బ్యాంక్ లో డబ్బు వెయ్యరాదూ ?" అని ఏజెంటు అడిగాడు ఒకరోజు.

"ఎందుకండీ బాంకు, మా ఇంట్లో ఒక పెట్లో వేసేసుకుంటూ ఉంటాకదా ?" అన్నాడు రా. రా.

"వడ్డీ సంగతి మరిచిపోయినట్లున్నారు," అన్నాడు బాం. ఏ.

"అదీ వేసుకుంటూ ఉంటాలెండి ఫరవా లేదు," అని సర్దేశాడు. రా. రా.

ఆమె కళ్లల్లో నీళ్లు చూసిన రామ్మూర్తి వెంటనే గుర్రం దిగేసేడు.

'చ ! చ ! నవ్వులాట్లకన్నాను సరూ ! ఈ మాత్రానికే కన్నీళ్లా ! అయినా చిన్న పిల్లలాగ కప్పలంటే భయమేమిటీ . . . ఉండు తోలేస్తాను' అంటూ ఆమెనుండి ఒదిలించుకుని కప్పవేపు వో కాలు విసిరేస్తూ 'చప్' అన్నాడు.

అది అదరలేదు. బెదరలేదు. అంగుళం గూడా కదల్లేదు.

రాధమ్మ రామ్మూర్తి వెనకాల నక్కింది.

అతను మళ్లీ ప్రయత్నించేడు.

అతనెంత అదిలించినా అటు ఇటూ తప్పించుకు తిరిగిందే తప్ప వో పట్టాన బైటికి పోలేదు.

ఆ విధంగా భార్యామణి భయంతో వేసే కేకల బ్యాక్గ్రౌండ్ మ్యూజిక్ సహాయంతో నాలుగైదు నిముషాలు దానితో వీరోచితంగా పోరాడి ఎట్టకేలకు దాన్ని ఒడుపుగా పట్టుకున్నాడు.

రాధ ప్రాణం గిలాగిల్లాడిపోయింది.

'అయ్యొయ్యో అవేం భ్రష్టుపన్లండీ . . . కప్పల్ని చేత్తో ముట్టుకోడవేమిటండీ బాబూ . . . ఒదిలెయ్యండీ దాన్ని . . . . మిమ్మల్నేనండీ . . .'

పొగరుబోతు కోడె తాచుని పిడికిట్లో బిగించినంత గర్వంగా జూసేడు, రామ్మూర్తి రాధ వంక.

ఆమె అగ్గగ్గలాడిపోతోంది వదిలెయ్యమని.

'కాదు వరం ! నే జెప్పేది విను . . . వో ఖాళీ డబ్బా ఉంటే చూడు . . . రేప్పొద్దున స్కూలికి తీస్కెడతాను . . .'

'ఇవేం మతిలేని పన్లురా దేముడా . . . మీరు కప్పల్ని పట్టే స్కూలికి తీస్కెళ్లే ఖర్మేమిటండీ బాబూ. ముందు దాన్ని బయట పారేసి రండి . . . నాకు డోకొచ్చేట్టుగా ఉందీ . . .'

'ఏం గిరాకీ ? వేవిళ్లా బేబీ ?"

'దేముడా రాముడా' అంటూ నెత్తికొట్టుకుంది రాధమ్మ.

కొంతసేపలా ఏడిపించాక అవతల పారేయడానికొప్పుకున్నాడు. పారేయబోయే ముందు మీదికి విసుర్తున్నట్లు నటించి జడిపిద్దామనిపించింది గాని ఆమె వాలకం జూస్తే జడుపు జ్వరం వచ్చేటట్లుగా అనిపించి ముచ్చటపడుతూన్న మనసు మీద ముసుగేసి బయటకు నడిచేడు.

పారేసి చేతులు కడుక్కొచ్చేక శత్రు సంహారమొనర్చివచ్చిన రాకుమారుడన్నంత ఆరాధనా భావంతో మనసారా, కృతజ్ఞతాపూర్వకంగా మరోసారి కౌగిలించుకుంది రాధ.

ఆ సమయంలో ఆమె చుబుకాన్ని పైకెత్తుతూ రామ్మూర్తి ఇలా అడిగేడు.

'కప్పలంటే నీకెందుకింత భయం కమలా ?'

'నాకు తెలీదు. కానీ దాని పేరంటేనే అసహ్యం. దాని కంఠం రూపం మరీ అసహ్యం. భయం. అంతకన్నా నాకంకేమీ తెలీదు. కప్పని చూపించి మాత్రం నన్ను జడిపించడానికి ప్రయత్నించకండి.

వినాకు వృణ్యముంటుంది. నేను భరించలేను' అన్నది రాధ అతని హృదయంలో తల దాచుకుంటూ.

'ఈ విశాల సృష్టిలోని ఏ జీవరాసినీ చిన్న చూపు చూడరాదు కాంతం ! అన్నిటినీ సమాన దృష్టితో చూడ్డం నేర్చుకో.

'కప్పలో ఏం లోపం కనపడింది నీకు. అంద మంటావా ? దాని అందం దానిదీ, కంఠం అంటావా ? కొందరి కంఠాలు ఒకేసారి సప్త స్వరాలా పలికిస్తూ కర్ణ కఠోరంగా ఉంటాయి గదా ! అటువంటప్పుడు దాని సంగతి ఒక ఆలోచించాల్సిన విషయమా ? కాదు. భాగ్యం కాదు. కాదెంత మాత్రంకాదు. కప్పని నువ్వు తప్పుగా అర్థం చేస్కుంటున్నావు. అర్థం జేసుకొనేవాడి కదెంత వేదాంతాన్నైనా బోధిస్తుంది తెల్సా. కప్ప గొప్పతనం చెప్పాలంటే బోలెడుంది.

సర్దుకుపోయే గుణం అసలు మనం దాం దగ్గరే నేర్చుకోవాలి. నేలమీదైనా, నీటిలోనైనా, ఆఖరికి వో నల్లరాతి బండలోనైనా అది ఒకే రకంగా జీవిస్తుంది. మనమో ! కరెంట్ లేక ఫాన్ ఆగి పోతే ఆ రాత్రికి నిద్రబోలేం.

మిత భాషణం గూడా మనం దాం దగ్గర్నుంచే నేర్చుకోవాలి. ఎంతో అవసరమైతేనేగానీ దాని నోట్లోంచి శబ్దంరాదు. మనం అవసరమున్నా లేకపోయినా నాలిక్కి నరం లేదు గదాని, నొప్పెట్టదుగదాని బడా బడా వాగేస్తుంటాం. అలా కాదు అనవసరంగా పోచికోలు కబుర్లతో కాల హరణం చైకండా, అవసరమైనప్పుడే, అదైనా మితంగా మాట్లాడమని మనకు చెప్తుంది.

గమనించేవో లేదో, దాని చూపెప్పుడూ పైకే ఉంటుంది. కిందికసలు చూడనే చూడదు. దాని సందేశమేమిటో తెల్సా. వో మానవుడా ! పామరుడా ! నేలబారు చూపుల్తో నీ భవిష్యత్తు పాడుజేస్కోకు. ఎప్పుడూ నాకు మల్లే పైకి చూస్తూ పైపైకి పోడానికి ప్రయత్నించు అవి. పైకి అంటే ఎక్కడికి. 'పరమపదానికి. నిజమంతేకదా ! మనిషన్న వాడెప్పుడూ పైకి పోడానికే ప్రయత్నించాలి. నేనీ మేస్టరు గిరీ నుంచి లెక్చరరూ, తర్వాత ప్రొఫెసరూ, వీలైతే ప్రిన్సిపాలూ అవుదామని చూస్తు న్నానా లేదా. అదన్నమాట! విషయం.

పైగా ఏపన్జేసినా హడావుడి చెయ్యొద్దంటుంది

కప్పలు

కప్ప. అది చూడు. ఏ జీవినైనా అమాంతం సజీవంగా మింగేసినా, అంత పనినీ కళ్ళు మూసుకుని కామ్‌గా చేసేస్తుంది. మనమో ! ఆర్భాటం, హంగామా చెయ్యకుండా ఏ పనిచెయ్యం. అసలు సరుకున్నవాళ్ళు ప్రతి పనినీ కామ్‌గా చేస్కుపోతారు.

నువ్వు పన్జెయ్యకుండా నీరసంగా కూర్చున్నావంటే కాలం నీకోసం ఆగదు. పైగా మృత్యువు నీ వెనకాల తరుముకొస్తోంది. కాబట్టి దోవలోని అడ్డంకుల్ని లెక్కజెయ్యకుండా నాకు మల్లే ముందుకు దూకుతూ పో అని కప్ప సలహా.

ఇవన్నీగాక వో లలనామణీ ! రమణీ ! రమామణీ ! అన్నిటికన్నా ముఖ్యమైన విషయం వో టుంది. అది వింటే కప్పంత నిస్వార్థ జీవి మరోట్లేదని నువ్వు ఒప్పుగోడం కాకుండా నంట మానేసి మరీ పనిగట్టుకుని లోకాని కెలుగెత్తి చాటుతావు. కాబట్టి జాగ్రత్తగా విను. జంతుశాస్త్ర విద్యార్థులు జంతు శరీర నిర్మాణం గురించి తెలుసుకోడం కోసం తన జీవితాన్నే తృణప్రాయంగా త్యాగం జేసేస్తుంది కప్ప. జువాలజీ లేదా మెడికోలు ముందు కప్పని కోయడంతో మొదలెట్టేగదా మనుషుల్ని కోయడంతో ఆపుజేస్తారు. చచ్చిపోయేక ఎవడేనా తన శవాన్ని కోసి ముక్కల్జేసి పెడ్తాడన్దెలిస్తే అందుకు చచ్చినా ఒప్పుగోడే మనిషి. కాని కప్పలలాకాదు. పరోపకారం కోసం ప్రాణాల్నిగూడా లెక్కజెయ్యవు.

ఇప్పుడు జెప్పు జలజా ! మానవ జీవితాల కింత మహోపకారం జేసే కప్పల్ని అసహ్యించు కుంటావా ! నీకిది న్యాయమేనా . . ధర్మమేనా . .

న్యాయం యిదియేనా ?

ధర్మం యిదియేనా ?

ఏలా యీ ద్వేషం ? . . . అంటూ మాండూక్యోపనిషత్‌లో కొంత భాగం వినిపించి చివరకో పాటగూడా పాడి బెటర్ హాఫ్ బుద్ధి మార్చడానికి ప్రయత్నించాడు రామ్మూర్తి.

పోన్లే పాపం ఎంతయినా మొగుడు గదా అని యిష్టం లేకపోయినా అతని మొహంలో తన కిష్టమైన కళ్ళవంక చూస్తూ అతన్జెప్పినదంతా శ్రద్ధగా విన్నట్లు నటిస్తూన్న రాధ అతను చెప్పడం ఆపేసి ఆయాసపడ్తూన్న తరుణంలో యిలా అన్నది.

'కప్పలంటే మీకంత సింపతీ ఉంటే 'ఫ్రాగ్ ఫిలాసఫీ' అనో హెడ్డింగ్ పెట్టి మీ కోపికున్నన్ని కాగితాలు ఖరాబు జేస్కుని ఏ యూనివర్శిటీ కన్నా పంపించి వో దణ్ణమెట్టుగోండి. అంతేగానీ నన్ను మార్చడానికి ప్రయత్నించకండి. ఈ విషయానికింతటితో ఫుల్‌స్టాప్ పెట్టేయండి !'

కానీ ఆ ప్రకరణం అంతటితో ముగిసిపోలేదు. రామ్మూర్తికీ ఆట బాగా నచ్చింది. అంచేత అడపాదడపా రాధకి తెలీకుండా ఇంట్లో కప్పల్ని తెచ్చి పెట్టి 'పాహిమాం ప్రభో' అంటూ ఆమెంతటామే తన దగ్గరికొచ్చేట్లు చేస్కోడం మొదలెట్టేడు. ఈ నాటకాన్ని కొన్నాళ్ళామెనమ్మింది గానీ గుట్టు రట్టైపోయేక గట్టిగా వార్నింగిచ్చేసింది.

కానీ రామ్మూర్తి జడిసిపోలేదు. కాళ్ళ బేరానికి రాలేదు. పైపెచ్చు విలాసంగా నవ్వేడు. అలానవ్వడం పూర్తయేక ఇలా అన్నాడు.

'నే కప్పల్నొదల్డం కల్ల కప్ప నా కప్ప' (నాకు అప్ప అని పాఠాంతరము) అంతేగాక మా అప్ప నిన్ను దెచ్చి నాకు పెళ్ళి జేసింది. కాని యీ కప్పలు నిన్నూ నన్నూ మాటిమాటికీ కల్పుతున్నాయి. వాటి రుణం వెయ్యి జన్మలెత్తైనా తీర్చుకోలేను' అన్నాడు కవ్వింపుగా.

విషయమేమిటంటే రామ్మూర్తికీ సంబంధం వాళ్ళక్కగారు దీస్కొచ్చింది.

రాధ కప్పలంటే భయపడుతున్నకొద్దీ దాన్ని చూసి ఆనందించడం అనే 'సింపిల్' ఇంట్రస్ట్ కాంపౌండ్ ఇంటరెస్ట్‌గా మారసాగింది రామ్మూర్తిలో.

కానీ దురదృష్టంకొద్దీ కప్పలెదురైనప్పుడల్లా అతనాశించిన సంఘటనలే ఎదురవలేదు.

వోసారి దొడ్లోంచి వో బకెట్ నీళ్ళు తోడు పడ్తూండగా కప్ప వొటి ఎదురు రాబోతోందన్న భయంతో బకెట్‌ని చటుక్కున వదిలేసింది రాధ.

అది మాటిగా రామ్మూర్తి కాళ్ళమీద పడి చిటికెన వేలు కాస్త చితికిపోయింది.

ఆ క్షణంలో రామ్మూర్తికి ఒళ్ళు తెలీలేదు. వూచి పుచ్చుగు నొక్కి లెంపకాయ కొట్టేడు. చిటికెన వేలి నుండి రక్తం కారినట్లు ఆమె కళ్ళ నుండి బొట బొటా కన్నీళ్ళు రాలేయి.

పచ్చని, పల్చని, నున్నని, మెత్తని లేత చెక్కిలి మీద అతని వేళ్ళ గుర్తులు మూడ్రోజులు వరకూ కనబడ్తూనే ఉన్నాయి.

మరోసారి ఇద్దరూ కలిసి రాత్రిపూట భోం చేస్తున్నారు.

వర్షాకాలం !

రాత్రైతే ఇంట్లోకి కప్పలొస్తాయన్న భయముతో చీకటిపడకముందే భోజనాలు ముగించేసి తలుపులు మూసుకునే పద్ధతి పెట్టింది రాధ.

కానీ ఆవేళ సినిమాకెళ్ళడం మూలాన అర్ధ రాత్రి భోజనాలకూర్చోవడం జరిగింది. భయ



G.E.C. తుఫాన్


సీలింగ్ ఫ్యాన్

6 సాంకేతికాంశములు గొప్ప మన్నికనూ, ఎక్కువ గాలినీ కలుగ జేయును

1 సమర్థంగా రూపొందించబడిన మోటారు మితవ్యయంతో కూడిన అధిక మన్నికను కలుగ జేయును.

2 శాస్త్రీయంగా కోణింపబడి సరిసమాన తూకం కల రెక్కలు విస్తారమైన గాలిని చాలా మేరవీచేలా చేసి, తూలు, అదురు లాంటి వాటిని పూర్తిగా తొలగించును. దృఢమైన నిర్మాణం వల్ల రెక్కలు సరియైన కోణాన్ని చాలా కాలం కలిగి ఉంటాయి.

3 కండెన్సర్ సరిగా మోటారుపైనే ఎక్కించబడుటవల్ల సులభ అమరికకు పోషణకు వీలగును.



4 ఒక బాల్, ఒక బుష్‌లకు బదులుగా రెండు బాల్ బేరింగ్‌ల ఏర్పాటువల్ల చాలా కాలం శబ్దం, చికాకు లేని పనితనాన్ని ఫలింపచేయును.

5 ఆ రూపొందించబడిన రిగ్యులేటరు ఉపరితల వైరింగ్‌కు, కనపడ కుండా ఉండెడి వైరింగ్‌కు తగినది—అదనంగా సరియైన తాకిడి మరియు సరిసమమైన వేగక్రమము.

6 ఆ ప్రఖ్యాతియైన మృదువైన శైలి ఆధునిక గృహములు మరియు కార్యాలయముల అలంకారములకు ఆదర్శవంతమైనది.

ఈరోజే వేయించండి—జీవిత పర్యంతం హాయిగాసుఖించండి!

ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

GEC ట్రేడ్ మార్కు అనుమతింపబడిన ఉపయోగదారు—ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

కప్పలు

పడుతున్నట్టుగానే భోజనాలు సగంలో ఉండగా వో కప్ప రానే వచ్చింది.

రాధ భయంతో రామ్మూర్తి దగ్గరగా జరుగుతూ 'కొట్టండీ . . . దాన్ని కొట్టెయ్యండీ' అంది ఒణికే స్వరంతో.

రామ్మూర్తి దాన్ని తరుముతూన్నట్లు నటిస్తూనే ఆమెమీదికి పంపే ప్రయత్నాలు చేయసాగేడు.

అది గమనించిన రాధ మరింత బిగుసుకుపోతూ అతని చెయ్యి గట్టిగా పట్టుకుని తనకి తెలీకండానే కండ వూడి వచ్చేట్టు గిల్లేసింది.

దాంతో నవ్వులాటల మూడ్‌నించి బయట పడ్డ రామ్మూర్తిలోని కోపం తారస్థాయినందుకుంది.

'ఏమిటా గిల్లడం? మనిషి ననుకున్నావా, మట్టి బొమ్మననుకున్నావా ? కప్పన్నాడగానే నిన్ను నువ్వు కంట్రోలు జేస్కోమని సవాలక్ష సార్లు చెప్పేను బుద్ధుందా . . .' అంటూ హంతెత్తున ఎగిరిపడ్డాడు.

రాధ నిజంగానే ఏడ్చేసింది.

'నేను మీకు ముందుగా చెప్పేను. కప్పంటే నాకు భయమని. అయినా నన్నెందుకేడిపిస్తున్నారు. మీరు చేసే పనులు మీకు బానే ఉంటాయి. మీకు గిల్లితేనే అంత బాధ కలిగిందే' అంటూ కంట నీరెట్టుకుని సగంలో లేచిపోయి చేయి కడుక్కుంది. మరోసారి స్కూల్‌నించి వస్తూ చెక్కతో చేసిన చిన్న మందిరం తీసొచ్చాడు రామ్మూర్తి.

అంతకుముందు వారం రోజుల్నించీ ఇంటో ప్రమోగుతూనే ఉన్నాడు. హెడ్మాస్టరింట్లో వో సరస్వతీ మందిరం చూసేననీ, చాలా బాగుందనీ, అటువంటిదే తను గూడా వోటి చేయిస్తాననీను.

ఆవేళ ప్రొద్దున్నే స్కూలికి వెళ్లేటప్పుడు చెప్పేడు సాయంత్రం సరస్వతీ మందిరం తెస్తానని. వస్తూనే ఆ మందిరాన్ని తీసుగెళ్లి పుస్తకాల అల్మైరాలో పెట్టేడు.

చూడ్డానికి చాలా బాగుందది. రాధగ్గూడా నచ్చింది.

'బాగుందండీ, విగ్రహం కూడా కొన్నారా' అంది చూడ్డానికి దగ్గరకెడూ.

'ఆ! లోపలుంది చూడు. ఏమనుకున్నావో మన సెలెక్షన్ చూసి డంగైపోతావ్' అన్నాడు రామ్మూర్తి షర్టు విప్పుకుంటూ.

తెరచి చూడగానే రాధ నిజంగానే డంగైపోయింది.

తలుపులు సగం తెరిచీ తెరవగానే ధన్‌మంటూ వో కప్ప ఎగిరొచ్చి మీద పడ్డం, కెవ్వుమంటూ అరిచి వెనకేఉన్న రామ్మూర్తిని భయంతో కరుచుకుపోవడం ఒకసారే జరిగాయి.

[ముగింపు పై వారం]

సాత్త్వికుని స్వరూపం



—ధర్మపథం—
బులుసు వేంకటరమణయ్య

అమాయకంగా ఉండి స్వాభావికంగా మెత్తదనమూ, నెమ్మదిగా మాటలాడడమూ, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం కలుగ జేసుకోవడమూ సాత్త్వికునిలో సాధారణంగా కనబడే లక్షణాలు! ఇవి బయటికి కనబడే లక్షణాలు.

ఆంతరంగికంగా కొన్ని లక్షణాలు అతనిలో ఉన్నాయి.

సాత్త్వికుని స్వరూపం భగవద్గీత చివరి అధ్యాయంలో ఈ విధంగా చెప్పబడింది—

'ముక్త సంగో ఽనహం వాదీ
ధృత్యుత్సాహ సమన్వితః,
సిద్ధ్య సిద్ధ్యోర్నిర్వికారః
కర్తా సాత్త్విక ఉచ్యతే.'

ముక్తసంగుడూ, 'నేను' అని అనుకోకుండా ఉన్నవాడూ, ధైర్యోత్సాహములు కలవాడూ, కార్యం సిద్ధించినా, సిద్ధించకపోయినా, ఒక్కరీతిగానే భావించేవాడు సాత్త్వికుడని ఈ శ్లోకం అభిప్రాయం.

సాత్త్వికుడైనవాడు నలుగురితోనూ తిరుగుతూవున్నా, గృహస్థాశ్రమంలో ఉన్నా దేనితోనూ తనకు సంబంధం లేనట్లు నడుచుకుంటాడు. తాను ఏ పని చేసినా 'దీనికి నేను కర్తను' అని అనుకోకుండా సర్వం భగవదధీనంఅనేభావిస్తూ ఉంటాడు. ధైర్యమూ, ఉత్సాహమూ అతనికి ఎక్కువగా ఉంటాయి.

సాధారణంగా జనం తాము అనుకున్న కార్యం సిద్ధిస్తే చాలా సంతోషించడమూ, అది జరగకపోతే ఎంతో బాధపడడమూ చూస్తున్నాం. కార్యం నెరవేరినా, నెరవేరకపోయినా కూడా సాత్త్వికునిలో ఎట్టి భావవికారమూ కానరాదు. ఎప్పుడూ ఒక మాదిరిగానే ఉంటాడు.

సాత్త్వికుని జీవితమే చాలా ఉత్తమమైనది. అతని గుణాలను అలవరచుకోవడం ఎంతో అవసరం. ●

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

శ్రీమతి ఎమ్. బి. ఆర్. —ఉండ్రాజవరం.

నా మొదటికాన్పు శిశువు 23 రోజుల తర్వాత మరణించాడు. రెండవశిశువు హైడ్రోకెఫాలస్ అవటంవల్ల ఆపరేషన్ చేసి మృతశిశువును తీశారు. గర్భముగా ఉన్నప్పుడు నాకు టైఫాయిడ్ రావటం వల్ల ఏదో కొన్ని మందులు వాడారు. మొదటి కాన్పు తర్వాత మా వారికి ఏక్సిడెంటు జరిగితే చాలాసార్లు ఎక్స్‌రే తీయాల్సివచ్చింది. రెండవ కాన్పు శిశువుకి హైడ్రోకెఫాలస్ రావటానికి పై రెండు కారణాలా?

తప్పకుండా పై రెండూ కారణాలయి ఉండవచ్చును. 'హైడ్రోకెఫాలస్' అంటే మెదడు పై పొరలలో నీరు మామూలుకన్నా ఎక్కువగా చేరటం, ఆ నీరు పోయే మార్గములలో అవరోధం ఏర్పడటం వల్ల ఈ నీటిపరిమాణం పెరగటం, తల దీనిపీడన శక్తివల్ల పెద్దదవుతూ రావటమే. ఇలా అవరోధం ఏర్పడటానికి తల్లిగర్భవతిగా ఉన్నప్పుడే జరిగేకొన్ని మార్పులే కారణాలు. అలా జరగటానికి మొదటి 3 నెలలో పైన మీరు చెప్పినవి కారణాలు అయివుండవచ్చును.

టి. జి. — పాలకొల్లు.

మా నాన్నగారు 2సం.లుగా 'పార్కిన్‌సోనిజం'తో బాధపడుతున్నారు. ఇది ఎన్నాళ్లలో తగ్గుతుంది? పూర్తిగా నయమవుతుందా?

'పార్కిన్‌సోనిజం' అనే మెదడుకి సంబంధించిన రోగం ఎక్కువగా వయసు మీరిన వారికి వస్తుంది. మందులలో తాత్కాలికంగా ఉపశమనం కలిగించవచ్చును. కొన్నిచోట్ల 'పాలిడేటమీ' అనే ఆపరేషన్ చేస్తారు. అప్పుడు చేతులు, కాళ్ల వణకటం, తూలటం తగ్గుతుంది.

వి. ఎస్. ఎస్. — హైదరాబాద్.

15 రోజుల జ్వరం, తర్వాత, గుండెదడ, నీరసం, నిద్రలేమితో బాధపడుతున్నాను.

జ్వరం వచ్చినప్పుడు పథ్యంపేరిట లంఘనాలు చెయ్యటం మనలో చాలా తీవ్రంగా ఉన్నది.

శాస్త్రీయంగా జ్వరం వచ్చినవారికి మామూలుకన్నా రెండింతలు, "కేలరీలు" శక్తి కావలసి ఉంటుంది. మనం ఆహారం ఇవ్వక పోవడం వల్ల, మామూలుగా రావలసిన 'కేలరీ'లు కూడా శరీరానికి రావు. జ్వరం తగ్గినతర్వాత విపరీతమైన నీరసం రావటానికి ఇదే ముఖ్యకారణం.

ఆహారాన్ని, రోగానికి తగినట్లుగా తీసుకోవచ్చును. ఎక్కువ 'కేలరీ'లు వచ్చేటట్లుగా.

ఎస్. ఎస్. — అత్తిలి.

నా తమ్ముడికి, 5 సం.ల క్రితం పోలియోవ్యాధి వచ్చి కాలుపడిపోయింది. ఎన్నో ప్రయత్నాలు చేశాము. రబ్బర్‌కాళ్లు పెడతారంటారు.

పోలియో వచ్చినవారికి, ఎక్సర్‌సైజు తప్ప ఎక్కువగా చేయగలిగిందిలేదు. కాళ్లు పెట్టడం దీనికి కాదు. నిపుణులైన ఫిజియోథెరపిస్టుల దగ్గర చూపించండి. వారు చెప్పిన ప్రకారం వ్యాయామం చేయించుకోవాలి.

సి. జి. ఆర్. — బాపట్ల.

నా కుమారుని వయస్సు 3 సం.లు ఇప్పటికే నడువలేడు. గుంటూరులోని వైద్యులకు చూపగా అది కన్‌జెనిటల్ హార్ట్ డిసీజు అని దానికి రాయవేలూరులో ఆపరేషన్ చెయ్యాలని అన్నారు. దీనివల్ల పూర్తిగా నయమవుతుందా. ప్రమాదము ఏమి జరుగుతుందో అని భయపడుతున్నాము. మీ సలహా తెల్పండి.

కన్‌జెనిటల్ హార్ట్‌డిసీజు అంటే పుట్టగానే హృదయము దానికి సంబంధించిన రక్తనాళములలో మార్పులు ఉండటమే! ఆపరేషన్‌వల్ల ప్రమాద మేదీ లేదనిపించినప్పుడే వైద్యులు శస్త్రచికిత్స చేస్తారు.

సాధారణంగా ఏర్పడే కన్‌జెనిటల్ హార్ట్ డిసీజుకి శస్త్రచికిత్స ద్వారా పెద్దగా ప్రమాదం ఉండదు. అయితే ఆపరేషన్ ఒక నిర్ణీత వయస్సులోనే చేస్తారు, ఒకసారి రాయవేలూరులో చూపిస్తే, వారు ఎప్పుడు చేసేదీ తెలియ జేస్తారు.

కె. బి. ఆర్. — రాయచూరు.

వి. డి. అంటే ఏమిటి? అది ఎందువల్ల వస్తుంది. దానిని నివారించటం ఎలా?

'విడి' అనేది వెనిరియల్ డిసెస్‌కి సంక్షిప్తం.అంటే వ్యావహారికంగా సుఖరోగం అని చెప్పవచ్చును.

ఇది రోగగ్రస్తులయిన స్త్రీ పురుష లైంగిక కలయికవల్ల వస్తుంది. వీటిలో చాలా రకాలున్నాయి గనోరియా, సిఫిలిస్, లింఫోగ్రాన్యులోమా వీటిలో ముఖ్యమైనవి. రోగనిర్ధారణ చేసి, వైద్యులు చికిత్సను నిర్ణయిస్తారు. స్ట్రెప్టోమైసిన్, సల్ఫా, పెన్సిలిన్ సాధారణంగా వాడబడే మందులు. ●

శుభోదయం

బొమ్మ హేమాదేవి

3

(గత సంచిక తరువాయి)

మనస్సు బాగా స్థిమితం తప్పింది. ఒకటి — ఆ రోజు తొమ్మిది గంటల తర్వాత ఇంటి నుంచి బయలుదేరడంవల్ల సుధని చూడలేక పోయింది. రెండవ కారణం — తిరిగి సాయం కాలం ఇంటికి వెళ్లినప్పుడు వంటవెధవ ఇంకేం చిక్కులు పెడతాడో అని. ఎంత మనస్సు స్థిమితం లేకపోయినా ఆఫీసులో పని తప్పదు. ఆ రోజు మేనేజర్‌తో ఒకటి—రెండు మాటలు కూడా పడ్డది. అతను రాయమన్న రిపోర్టులలో లోపాలు దొరికాయి ఎక్కువగా.

మధ్యాహ్నంపూట ఆఫీసుకి సెలవు పెట్టి ఇంటికి వెళ్లిపోదామా అనుకుంది. కానిఇంటికి వెళ్లగానే కనిపించే మనిషెవరో ఊహకురాగానే ఇహ జన్మలో ఆయింటికి వెళ్లకపోయినా ఫరవా లేదనిపించింది. కాని ఇంటికి వెళ్లక ఎక్కడికి వెళ్లగలుగుతుంది ?

ఐనా ఇదేమిటి—జీవితం మరీ ఇంతబోర్‌గా, అపశృతిగా, ఇంత అర్థరహితంగా చీకాగ్గా ఉంటుందేమిటి అనుకుంది. ఇవన్నీ ఎందుకుం టున్నాయి అప్రయత్నంగా అనుకుని నా సుధ నా జీవితంలో ఉండగా ఈరకం వేటికీ ఆస్కారమేలేదు. ఇవేలేవు నా జీవితంలో. ఏవో చిన్న చిన్న బాధలని తట్టుకోలేక అనుకోవటమేగాని— అన్నట్టు వంట మనిషి సంగతేమిటి—ఇలా అనుకుంది. ఇంకాస్సేపు తికమక ఐన మీదట— చిన్నతమ్ముడు శాంతూకు ఫోన్ చేసింది. రిసీవర్ చిత్ర తీసినట్టుంది.

“శాంతూ ఉన్నాడా?” వత్సల అడిగితే—

“ఆయనకేం పనిలేదా—ఇప్పుడు ఇంట్లో ఎందుకుంటారు?”అంది చిత్ర.

“రాగానే నేను రమ్మన్నానని చెప్పు చిత్రా. వాడికోసం నేను మా ఆఫీసులోనే కనిపెట్టుకుని కూర్చుంటాను”అంది వత్సల.

“బాగుంది. ఆయనకు భార్యా, ఇల్లు, సంసారం ఏంలేదా? ఈ రోజు మేము సినిమాకి వెళ్లాలి అనుకున్నాం ఇంకోసారి ఎప్పుడైనా నస్తారు” అంది చిత్ర. ఇంకేం మాటాడకుండా రిసీవర్‌హుక్‌మీద పెట్టింది వత్సల.

ఆఫీసు వదిలాక శాంతూ దగ్గరకుబయలు దేరింది. తాను వెళ్లేసరికి ఇంట్లో శాంతూలేక పోతే చిత్ర ఏరకం మాటలంటుందో వత్సలకి తెల్సు. ఐనా వెళ్లక తప్పలేదు. ఐతే దారిలోనే మోటారుబైక్ మీద శాంతుకనిపించి అక్కను ఇంటికి తీసుకు వెళ్లేడు. కాఫీ, ఫలహారం తప్పవు. అవి తీసుకున్న మీదటే ‘కాస్సేపు అలా ట్యాంక్ బండ్ వైపు వెళ్దాంరా” అని తమ్ముణ్ణి తీసుకుని బయలుదేరి దారి పొడవునే వంటమనిషి గురించి అంతా చెప్పింది—తమ్ముడితో వత్సల. 15–20 నిముషాలు. శాంతు ఏం మాటాడలేదు. వత్సలమీద ఉన్న కోపాన్ని శాంతు మింగుతున్న సంగతి వత్సల ఎన్నడూ గ్రహించలేదు. అప్పుడూ గ్రహించలేదు.

శశికి కోపం మింగుడు పడదు. అందుకే వత్సల దృష్టిలో కఠినుడయ్యాడు శశి. అంత కన్నా శశికి—శాంతూకి భేదం లేకపోయినా ఎంతో భేదాన్ని చూస్తుంది ఇద్దరి తమ్ముళ్ల మధ్యలో వత్సల. అందుకే పెద్దవాడు శశి ఉండగా శాంతూ దగ్గరకు వెళ్లింది.

జరిగిన కథ : వత్సల, చెల్లెలు కిరణ్ యింట్లో కొన్ని రోజులుగా ఉంటూ ఆమె కుమార్తె బిజ్జాకి దగ్గ రౌతుంది. రవి, ఆతని భార్య కిరణ్ వత్సల అవివాహితగా ఉండటాన్ని గురించి వాదులాడతారు. అది విన్న వత్సల, అక్కడినుండి బయలుదేరి, రైల్లో గతాన్ని తలపోస్తుంది. వత్సల సుధతో స్నేహం చెడుతుందనే ఉద్దేశ్యంతో వివాహం మానుతుంది. తల్లి దండ్రులు మరణించటంతో ఉద్యోగం చేస్తూ వేరేఉన్న వత్సలని ఇంట్లోని వంట కుర్రాడు ప్రేమిస్తాడు.

“ఏం చేయను శాంతూ!” అంది తమ్ముడి ముఖంలోకి ఆరాటంగా, ఆందోళనగా చూస్తూ. శాంతూకి హృదయం విప్పి అక్కతో ఎన్నో మాటాడాలనే ఉంది. కాని ఒక్కమాటయినా అనకుండానే కూర్చున్న చోటనుంచి లేచి కొంచెం ఆగి—

“పదక్కా...” అన్నాడు.

శాంతూ వత్సల ఇంటికి వెళ్ళాక వంట మనిషి ఇంట్లోనుంచి వెళ్లిపోవటం ఆలస్యం కాలేదు. రాత్రి భోజనానికి వత్సలకి క్యారియర్ శాంతే తెచ్చిఇచ్చాడు. ఇంటికి వెళ్లిపోతున్నప్పుడు వత్సలతో ఏదో చెప్పాలను కున్న వాడల్లా ‘వెళ్తున్నాను’ అనైనా చెప్పకుండా వెళ్లిపోయాడు.

వత్సలకైనా శాంతూ గురించి పెద్ద యోచనేంలేదు. ఆరోజు సుధని కలుసుకోలేక పోయాననే బాధ, ఓ రకం తపన తప్ప, వంట మనిషి గురించి—శాంతూ రాక గురించి అన్నీ మరచిపోయింది. స్నేహితురాలినిచూడలేని విరహంలోపడి ఆ రాత్రంతా కొట్టుకలాడింది.

వంటమనిషి వెళ్లిపోయాక హోటల్ నించి క్యారియర్ తెప్పించుకుని తినేది. ఎన్ని రోజులైనా రుచుల్లో మార్పు ఉండేదికాదు. సుధ దగ్గర అడపా తడపా తినటం జరిగేది. అప్పుడు జిహ్వకి ప్రాణం వచ్చినట్టుగా ఉండేది. హోటల్ భోజనం సుతారం సహించేది కాదు. కొన్నాళ్లు స్వయంపాకం గూడా చేసుకుంది. అదీ అంతంత మాత్రమె. వత్సలకు వంట గురించేం తెలుసు ? అసలు దేని గురించి గూడా వత్సలకు ఏంతెలియదు. వత్సలకు తెలిసిందల్లా సుధని ప్రేమించటం — సుధని ఆరాధించటం... ప్రపంచం అంతే.

ఓసారి ఆఫీసు అడ్రసుకి వత్సల పేరున ఓ రిజిస్టరీ ఉత్తరం వచ్చింది. వంటమనిషి రాయించిన ఉత్తరం అది.

“సుధని అంతగా ప్రేమించే మీకు — ప్రేమ మూర్తులకు నా ప్రేమగురించి తెలియక పోవటం — నా ప్రేమ మీకు అర్థం కాకపోవటం — అది నా దురదృష్టం అంతే. మిమ్మల్ని ఆరాధించటం తప్ప నిందించలేని నాకు ఇంతకన్నా ఏం తెలుస్తుంది!” ఈ రకం మాటలతో ఓ పది పేజీలు ఉత్తరం. మొదటి రెండు మూడు లైన్సు చదివి, చించి చెత్తబుట్టలో పారవేసిందా ఉత్తరాన్ని వత్సల. ఆ తర్వాత కూడా 1–2 ఉత్తరాలు వచ్చాయి— ‘నా ఉత్తరాలు మిమ్మల్ని బాధిస్తు

న్నాయి. ఐతే ఇంక రాయను. నీ బాధను సహించే శక్తి లేదు నాకు.' అని చివరి ఉత్తరం వ్రాశాడు. ఆ తర్వాత వంటమనిషి గురించి వత్సలకేం తెలియదు.

తర్వాత కొన్ని రోజులు మామూలుగానే గడిచిపోయాయి.

ఓ రోజు తనకి కడుపులో నొప్పిగా ఉంటే సుధ దగ్గరే చాలాసేపు కూర్చుంది. సుధ మాత్రలేవో ఇచ్చింది. ఏదో చిన్న రకం మాలిష్ కూడా చేసింది తన సుధ. ఐతే ఇంటికి తిరిగి రావటంలో కొంత ఆలస్యం ఐంది. దారిలో ఓ త్రాగుబోతు వెధవ తనని అటకాయించి అన్న మాటలని వత్సల ఎప్పుడూ మరిచిపోలేదు. అంత చండాలంగా అనిపించాయ్ వత్సల కా మాటలు. 'పెళ్లంటేనే అసహ్యమేమో... అలా ఉండదని చెప్పగలను. రావే పిల్లా — ఇంకా ఎన్నాళ్లు అలా ఉంటావ్!' ఆ రౌడీ మాటలు, ఏక్షన్స్ ఎంతో భయంకరంగానే ఉండినయ్. ఆ వీధిలో ఆ మాటలంటూ ఆ రౌడీ వత్సలని కొంతదూరం అనుసరించటం — రోడ్డు వెంట వత్సల పరుగెత్తటం... ఆ రాత్రి కొంచెం పెద్ద రభసే జరిగింది.

ఇంకోరోజు ఉదయంతోనే శశి వత్సల ఇంటికి వచ్చి —

"సుధ ఇంటికి దగ్గరలో ఓ యిల్లు అద్దెకు మాటాడాను. ఈ ఇల్లు ఖాళీచేసి నువ్వా ఇంటికి వెళ్లక్కా" అన్నాడు.

"ఎందుకూ ?" అడిగింది వత్సల.

"సుధ ఇంటికి చాలా దగ్గరలో ఉన్న ఇల్లు కాబట్టి" అన్నాడు. శశికి మొదటి నుంచి సూటిపోటి మాటలనటం తప్ప ఏం తెల్సు ? పోలీసుల్లో ఉద్యోగం — రాత్రి రభస గురించి ఏదో తెలిసి ఉంటుంది. దానికి ఇంత పెద్ద ఫోజు, - ఆర్భాటం... ముందుగా కోపం వచ్చినా ఇల్లు ఎక్కడుందో శశి చెప్పిన మాటలు గుర్తుకు రాగానే మారు మాటాడకుండా తన ఇంటిని ఖాళీచేసి అద్దె ఇంట్లోకి వెళ్లింది వత్సల.

"నీ ఇల్లు ఊరికే ఉండటం ఎందుకూ అని అద్దెకిస్తున్నాను. ఇదిగో— కిరాయినామా కాగితాలివి..." శశి తన చేతికి కిరాయినామా కాగితాలు అందిచ్చినప్పుడు —

"ఊఁ థేంక్స్..." అని అందుకుంది వాటిని. ఆ తర్వాత కొంతకాలం వత్సల జీవితం సాఫీగానే గడిచిపోయింది. ఈ లోగా ఓ విశేషం జరిగింది. సుధకి పాప పుట్టడం. సుధకి పాప పుట్టిందని తెలిసినప్పుడు విపరీత విధానంలో సంతోషపడింది వత్సల. తన తమ్ముళ్లు, చెల్లెళ్లు పిల్లల్ని కన్నారు. ఈ రకం అనుభూతి కలగలేదు అప్పుడు వత్సలకు.


సుధ మాటవేరు. సుధ తన లోకం — తన ప్రాణం—తన జీవితం. పాపను కన్నాక సుధ ఆరోగ్యం దెబ్బతిన్నదని తెలిసినప్పుడు ఆ పాపంటేనే కోపం రాసాగింది వత్సలకు. సుధ పిచ్చి మనిషి. పాప అంటే పిచ్చి మమకారం. ఏమైనా "పెళ్లి చేసుకుని సుధ మంచి పని చేయలేదు" అనుకుంది.

సుధ కడుపులో వ్రణమేదో ఉందన్నారు డాక్టర్లు. అప్పుడు లోకమంతా మునిగిపోయినట్లు— ప్రపంచంనిండా చీకటి దట్టంగా వ్యాపించి పోయినట్లు అనుభూతి కలిగింది వత్సలకు.

సుధని ఏదో ఆపరేషన్ నిమిత్తం ఫారిన్ తీసుకు వెళ్లక తప్పదని సుధ భర్త తన తో చెప్పినప్పుడు పసిపాపలకు తాను పసిపాపగా కనిపించేంత పసిగా తయారయింది వత్సల.

అన్నం, నిదురగూడా మాని సుధని అంటుకునే ఉండిపోయింది. కొన్నిసార్లు వత్సల ప్రవర్తన సుధకు గూడా విసుగ్గా ఉండేది. ముఖ్యంగా భర్తతో ఏమైనా మాటాడేందుకు సుధ తపించిపోయేది. వత్సల మూలాన ఏ క్షణం ఏకాంతం లభించేది కాదు.

ఉద్యోగం. భోజనం తన ముఖ్యమై...



అవసరాలను వదులుకుని తన దగ్గరే ఉండి పోయే వత్సలని చూస్తుంటే సుధకు జాలిగా ఉండేది. చిన్నప్పటి నిర్ణయాలు— బుద్ధిలేన ప్పుడు చేసుకున్న నిశ్చయాలను, వయసువచ్చినా ఇంకా వాటినే పట్టుకుని వత్సల ప్రాకులాడు తూంటం సుధకు మరీ అర్థంలేని పనిగా కనిపించేది. 1–2 సార్లు 'స్నేహం కోసం పెళ్లిమానటం ఏమిటి?' అని సుధ చెప్పితే- "నువ్వలా అనుకోవలసిన అవసరంలేదు. నీ కోసం-మన స్నేహం కోసం కాదు. పెళ్ళంటే నాకిష్టంలేకే మానుకున్నాను. నువ్వు నిశ్చింతగా ఉండు"అంది వత్సల. తానింకేమైనా అన్నా ప్రయోజనం లేదు-పైగా అపార్థం చేసుకుని బాధ పడుతుంది అని ఊరుకుంది సుధ.

తనలాగే కొంతకాలం పోయాక వత్సల పెళ్లి చేసుకుంటుందని, వయసొచ్చిన కొలది, కాలం గడిచిన కొలది కోరికలుపుట్టి, ఆశలు పెరిగి అందరిలా వత్సలగూడా జీవిస్తుందని ఆశపడ్డ-సుధ ఆశగూడా అడియాసే ఐనప్పుడు, వత్సలనిచూచి -సుధగూడా బెదిరి పోయింది. సుధ ప్రయాణమై -వెళ్లిపోయే రోజు దగ్గరపడుతున్న కొలది వత్సల మరీ పిచ్చిగా మారటం-సుధ గూడా సహించలేక "నువ్వు నన్ను అపార్థం చేసుకోనంటే నీతో ఓ విషయం చెప్పాలని ఉంది వత్సలా"అంది.

"నన్ను నేను అపార్థం చేసుకోవచ్చు నిన్నెలా అపార్థం చేసుకోనూ? చెప్పుఏమిటో" అంది వత్సల.

"నా మాట విని ఇప్పటికైనా నువ్వు పెళ్లిచేసుకో. మరీ చిన్నతనంలో, ఆలోచించ లేని వయస్సులో చేసుకున్న నిర్ణయాలను ఇప్పటికైనా మరిచిపో వత్సలా! సుఖంగా జీవించేందుకు ప్రయత్నం చేయి. నువ్వు

శుభోదయం

జీవిస్తోంది ఓ జీవితం-అదో బ్రతుకు కాదు. స్త్రీకి భర్తలేని లోటు, సంతానం లేని లోటు సామాన్యమైంది కాదు. నా అనుభవములోనికి వచ్చిన విషయాన్ని మనస్ఫూర్తిగా నీతో చెబుతున్నాను. మన స్నేహం సాక్షిగా నేను యధార్థం చెబుతున్నాను. నా మాటల్ని నువ్వు నమ్మ వత్సలా" అంది.

తదేకంగా సుధనే చూస్తున్న వత్సల నవ్వబోయి "నువ్వా ఆ మాటే అంటున్నావా? నీ కోసం నా మిగతా ప్రపంచాన్నంతా వదులుకున్నాను. నిన్ను వదలటం ఎలా సాధ్యం ఔతుందని—నన్ను పెళ్లి చేసుకోమంటున్నావ్? పోతే ఆ రకం కోరికలేవీ నాకులేవు. నా సుధా! నువ్వే నా సర్వస్వం. నా ప్రపంచానివి. నా ప్రాణానివి. నిన్ను వదిలితే నేను బ్రతగ్గలనా? నాన్నిచ్చిన ఆస్తి ఉంది. దాన్ని అమ్మి నీతోపాటు ఫారిన్‌కు వచ్చి నీ ముందు నిన్ను చూస్తూ నా జీవితం గడుపుతాను. నువ్వు నాతో ఇంకేం చెప్పక"అంది.

తనమీద మమకారం మితిమీరి ఓ రకం పిచ్చిగా పరిణమించటంవల్ల ఎన్నో ఇబ్బందులు ఏర్పడి వత్సలను వదిలించుకోవాలనే ఫారిన్ ప్రయాణం పెట్టుకుంది సుధ, భర్తతో ఏమైతేనేం...సుధ వెళ్లిపోతుంది. వత్సలను వదిలించుకుని వెళ్లిపోతుంది. రిలీఫ్ కోసం భర్తతో పోతుంది సుధ. ఆమాటే వత్సలతో చెప్పి వెళ్లాలని నాలుక చివరిదాకా వచ్చి ఆగి పోయింది సుధ.

ఆ మాట విని చేపలా వత్సల కొట్టుకలాడ్డం సుధ చూడలేదు. అందుకు జాగ్రత్త పడ్డది. కొంచెంఆగి సుధ అంది—

"మీ నాన్నగారు ఎప్పుడో అన్న మాటలు గుర్తుకు వస్తున్నాయి ఇప్పుడు. స్పష్టంగా అర్థం ఔతున్నాయిగూడా. ఏదైనా వ్యసనంగా పరిణమించనంతవరకే, పరిణామాలు చెడ్డగా ఉండవు. మన స్నేహం నీకు వ్యసనమై పోయింది. ఇంకా చెప్పాలంటే ఆ స్నేహాన్ని వ్యసనంగా మార్చి నువ్వుదాన్ని మలినపరిచావు. ఈ వ్యసనంతో నీ జీవితమే ఓ సమస్యగా చేసుకోవటం కాక ఎందరో జీవితాల్లో కొన్ని సమస్యలు తెచ్చి పెట్టావు. నీ ఆత్మీయులకి ఊపిరి సలపనియ్యటం లేదు. ఒక్కటేమిటి— ఇంకా ఎన్నో ఉన్నాయి చెప్పాలనుకుంటె. ఇందరికి ఇంత బాధా—ఇన్ని సమస్యలా.? ఇదే మన స్నేహానికున్న ఫలితం ఐతే—ఈ స్నేహం నేను ఆశించను. నాకొద్దు ఈస్నేహం"అంది.


వత్సల హద్దుమీరిన ప్రవర్తన వల్ల వత్సల నుంచి తాను వెళ్లిపోతోన్న విషయం చెప్పాలను కున్నది సుధ. కాని ఆ తర్వాత ఇంక మాటాడ లేకపోయింది. ఎన్నడూ వత్సల ముందు ఇంత తీవ్రంగా మాటాడి ఎరుగదు సుధ.


సుధ మాటల్ని ఎంతో పదిలంగా విందివత్సల. సుధ మాటాడ్డం ఐపోయాక ఓ సారి నవ్వుకుని ఊరుకుంది. వత్సలకి తెలుసు-సుధ తనని తప్పించుకోవటానికి ఈ ప్రయాణం పెట్టుకుందని. కాని ఏం చేస్తుంది తాను మాత్రం! సుధతో ఇంకోరకంగా ఉండే శక్తి తనకులేదు అనుకుంది వత్సల. సుధ అన్నఇన్ని మాటల తరువాతగూడా ఎప్పటిలా ఎప్పటంత ప్రేమగానే ఉంది సుధతో.

ఫారిన్ ప్రయాణంకోసం డబ్బుకి ఇబ్బంది ఐంది. తన ఇల్లు సమయానికి అమ్ముడుకాక, విదేశీ మారకం దొరక్క, పాస్‌పోర్ట్‌కి ఆలస్యం కావటంచేత సుధతో వత్సల ప్రయాణంకాలేక పోయింది. తనకు అనుకూలంగాలేని పరిస్థితులపై ఎనలేనికోపంగా అనిపించింది వత్సలకు. అంతేకాని సుధపై క్షణంలో సగం సేపైనా కోపం తెచ్చుకోలేకపోయింది. పరిస్థితులు అనుకూలంగా ఉంటే సుధ మాటల్ని లక్ష్యపెట్టక సుధతోనే ప్రయాణం అయ్యేది

సుధ—'వెళ్లిపోతున్నాను' అని చెప్పినప్పుడు చిన్నగా నవ్వుకుంది వత్సల. ఇంక బాధపడే శక్తిలేక కాబోలు...సుధ వెళ్లిపోయింది.

వత్సల శారీరకంగా—మానసికంగా దెబ్బ తినక తప్పలేదు. విపరీతమైన ఒంటరితనం అనుభవంలోకి వచ్చింది. ఐనా అద్దె ఇంట్లోనే ఉంది. ఇంకెక్కడికి వెళ్లాలనిపించలేదు వత్సలకు. ఎక్కడికి వెళ్తుంది? ఇంక ఎవరు





తెలిసిందా ఇప్పుడు?
ప్రతిరోజు వాడినా
నలుగుదలకు
బిన్నీ కాటన్స్ వంటి
నూలు దుస్తులు
ఎంత నలుగుదలకైనా
తట్టుకోగల జీవం,
శక్తిగల నూలు దుస్తులు.
బిన్నీ కాటన్స్
బిన్నీ

శుభోదయం

న్నారు ? ఏముంది ? సుధ తనని విడిచి పోయింది. 'హా...'అని విలపించేది గట్టిగానే. సుధలేని పరిసరాలను చూడలేక కళ్ళు మూసుకునేది. ఏం ముఖం పెట్టుకుని వా సుధ వా దగ్గరలేకుండా బ్రతకనూ? అని దోసిట్లో ముఖం దాచుకుని ఏక ధారగా గంటల పర్యంతం విలపించేది.

ఎంతో బతిమాలి—భంగపడి అక్కని తనింటికి తీసుకువెళ్ళి కొంత ట్రీట్‌మెంటుదీ ఇప్పించాడు శాంతు. కాని 15–20 రోజులకన్న శాంతు ఇంట్లో ఉండలేకపోయింది వత్సల.

చిత్ర మాటలు, ప్రవర్తన విపరీతమైన హింసగా ఉండేవి. ఐనా పెద్ద పట్టింపుగా ఉండాలనిపించకపోయేది వత్సలకు. ప్రాణం పోయింది. మిగిలి ఉంది జీవంలేని ఈకట్టె—దీనికేం అనుభూతులుంటాయ్ అనుకునేది. కాని ఓ రోజు చిత్ర శాంతూతో—

"మీ అక్కయ్య ఈ ఇంట్లో ఉంటే నేనుండను. చుట్టు ప్రక్కలవాళ్ళ ప్రశ్నలకి సమాధానం ఇచ్చే సమర్థతింక నాకు లేదు" అంది. శాంతు సమాధానం ఇవ్వలేదు.

"నేను ఇంట్లోంచి వెళ్ళిపోతాను" అంది మళ్ళీ ఒత్తిపలుకుతూ.

"నీ ఇష్టం" అన్నాడు శాంతు. కాని అక్కడే ఉన్న వత్సల అడ్డుపడింది.

"వద్దు శాంతూ! నా మూలంగా నీ జీవితంగూడా పాడు కావటం నేను సహించలేను. మనిషికి ఇల్లు, సంసారం, భార్య ముఖ్యం. నేను వెళ్ళిపోతాను"అంది. శాంతు విపరీతంగా ఆశ్చర్యపోయాడు "వత్సల—ఇల్లు, సంసారం అంటుందేమిటి?"అని. ఈ లోగా నర్మద దగ్గర్నించి ఉత్తరం వచ్చింది—"అక్కయ్య ఆరోగ్యం బాగా లేదని తెలిసింది. అక్కయ్యని చూడకగూడా చాలా కాలం ఐంది. అక్కయ్యని తీసుకునిరా శాంతూ! కొన్నాళ్ళు అక్కయ్య నా దగ్గర ఉంటుంది. అన్నట్టు సుధ వెళ్ళిపోయిందటగా!'అని. ఉత్తరం వత్సలకివ్వక నర్మద వ్రాసిన కొన్ని అవసరమైన మాటలు వత్సలతో చెప్పి వత్సలతోపాటు ప్రయాణం అయ్యాడు శాంతు. నర్మదదగ్గర 20 రోజులుంది వత్సల.

భోంచేయమంటే తినటం—పక్కవేసి "పడుకో అక్కయ్యా"అంటే నిదురపోవటం, అలా ఉంది వత్సల పరిస్థితి. అక్కలో మార్పు తీసుకురావటానికి తనకు చేతనైన విధాలుగా ప్రయత్నం చేసింది నర్మద. కాని ఇవేవి పట్టించుకునే స్థితిలో వత్సల లేని కారణాన నర్మద ప్రయత్నాలన్నీ ప్రయోజనం లేకుండానే పోయాయి.

ఓ రోజు పిల్లలు సర్కస్‌చూద్దాం అంటే పిల్లల్ని వెంబడించుకుని నర్మద సర్కస్‌కి వెళ్ళింది. వత్సల ఇల్లు కదిలి ఎటూ వెళ్ళదు. నర్మద భర్త క్యాంప్‌కి వెళ్ళాడు. ఇంకా రెండు మూడు రోజులకుగాని తిరిగిరాడు.

కాని నర్మద సర్కస్‌కి వెళ్ళిన రాత్రే నర్మదభర్త క్యాంప్‌నించితిరిగి రావటం—వత్సల ఇంట్లో ఒంటరిగా ఉండటం విధి వైపరీత్యమేమో!

"ఆకలిగా ఉంది. అన్నం పెట్టగలవా?" అని మరిది అడిగినప్పుడు పీటవాల్చి పళ్ళెం పెట్టి మరిదికి భోజనం వడ్డించింది వత్సల.

"వీలైతే ఆచేతుల్తోనే పక్కగూడావేస్తే బాగుండేది. మహాచెడ్డగా అలిసి పోయాను" అంటే పక్కగూడా అమర్చినది.

"పాలుండాలి. వేడిచేసుకు తెస్తే తాగి నిదురపోతాను"అంటె యాంత్రికంగా ఆ పని చేసిపెట్టింది.

"వేడివేడి పాలిచ్చాక నిదుర ఎగిరిపోయింది. మాటాడుత్తూ కూర్చుందాం" అంటే—మరిదికి ఎదురుగుండా కుర్చీలో కూర్చుంది శూన్యంలోకి చూస్తూ.

"నువ్వు పెళ్ళెందుకు చేసుకోవూ?" అడిగాడు.

"ఊఁ"అని క్షణమాగి మరిది ముఖంలోకి చూచి ఊరుకుంది.

"భార్యా భర్తల అనురాగం గురించి స్పష్టంగా తెలియకపోవటం వల్ల ఈవిముఖత అనుకుంటాను" మంచం కిర్రుమనేలా ఏదో అసహనంగా అటు ఇటు మసలుతూ అన్నాడు.

"కావచ్చు—"అంది అస్పష్టంగా వత్సల.

"నర్మదకి ప్రతి ఏడు పిల్లలు. పిల్లల గొడవతప్ప నన్ను పట్టించుకోదు. అన్నట్టు నర్మద నీ చెల్లెలు. నువ్వంటే విపరీతమైన ఆపేక్ష. అందుకు నువ్వు ఇక్కడే ఉండిపోతే నర్మదకి సహాయంగా. ఉంటమేగాక నీకు ఒంటరితనం తప్పుతుంది. మానవ జన్మ ఎత్తాక కొన్ని సుఖాలకు దూరం కాగూడదు. చాలా గొప్ప అనుభూతులవి..." అన్నాడు.

(41 వ పేజీ చూడండి)

ఛత్రపతి శివాజీ



శివాజీ జున్నార్ వద్ద శివనేర్ అనే దుర్గంలో జన్మించాడు. అతను పుట్టిన సంవత్సరం 1627 అని కొందరి నమ్మకం. 1630 అని మరి కొందరి నమ్మకం. శివాజీ తండ్రి సాహాజీ అహమ్మద్‌నగర్ సుల్తాన్ కింద జాగీరుదారుగా ఉండేవాడు. అహమ్మద్‌నగర్ షాజహాన్ అధినంలోకి వచ్చిన తరువాత సాహాజీ బీజపూర్ రాజ్య ఉద్యోగంలో చేరాడు. కొత్త పనిలోకి వెళ్ళిపోతూ తన మొదటి భార్య జిజియాబాయిని కుమారుడు శివాజీని ఖాండదేవ్ అనే బ్రాహ్మణుడికి ఒప్పచెప్పాడు. తల్లి, గురువుల శిక్షణ శివాజీ గుణగణాలని తీర్చిదిద్దటానికి ఎంతో తోడ్పడిందని చరిత్రకారులు అంటారు. జిజియాబాయితన కొడుకుకి చిన్నప్పుడు చెప్పిన కథలు అతని శవుర్య సాహసాలనీ, ధర్మం పట్ల విశ్వాసాన్ని పెంపొందించాయని చెప్పారు.

ఉపాయాలు

చిన్నప్పటినుంచే శివాజీ ఎన్నో దుర్గాలని సంపాదించుకొనటం మొదలుపెట్టాడు. శక్తి అధికారాన్ని పెంచుకొనటానికి అన్ని రకాల ఉపాయాలని అనుసరించేవాడు. చంద్రరావు మొరె అనే అతనిని చంపించాడని చరిత్ర పుస్తకాలు తెల్పుతాయి. బీజపూర్ సుల్తాన్ అతని మీదకి అఫ్జల్‌ఖాన్‌ని పంపించినప్పుడు శివాజీ ఖాన్‌ని ఇనుపగోళ్ళు కల చేతి తొడుగుతో చీల్చి చంపాడు. ఈ సంఘటనని గురించి వాగ్వివాదాలు ఎన్నో జరుగుతూనే వచ్చాయి. మొగలు ప్రతినిధి షయిస్తఖాన్ మీద శివాజీ ఒకసారి దాడిచేసినప్పుడు ఆడవారు కొందరు కూడా మరణించారుట. మరొకసారి శివాజీ ఔరంగజేబు ప్రతినిధులచేత వోడింపబడి మొగలు రాజధానికి వెళ్ళవలసి వచ్చింది. అక్కడ మొగలు పాదుషా తనని అవమానించాడని శివాజీ మూర్ఛపోయాడు. తెప్పరిల్లిన తరువాత పాదుషాతో పేచీపెట్టుకుని అతని బందీఅయ్యాడు. చివరికి మొగలు నిర్బంధంనుంచి పళ్ళు, పిండివంటల బుట్టలలో తప్పించుకున్నాడు.

సామ్రాజ్యం

మొగలు సామ్రాజ్యం బలహీనం అయినకొద్దీ శివాజీ సామ్రాజ్యం పెరుగుతూ వచ్చింది. 1674 సంవత్సరం, జూన్ 16 వ తేదీనాడు రాయ్‌ఘడ్‌లో శివాజీ "ఛత్రపతి" బిరుదాన్ని స్వీకరించాడు. ఆ తరువాత శివాజీ ఇంచుమించు ఆరు సంవత్సరాలు పాలించాడు. శివాజీపాలనలో "హైందవ" ధర్మోద్ధరణ ఎంతో జరిగింది. కాని, శివాజీ అన్ని మతాల వారిని సమానంగా ఆదరించేవాడు. తను పెద్ద మహారాజా అయినప్పటికి తరచు సాధువులని సందర్శించుకుంటూ సమ్యమనంతో జీవించటానికి ప్రయత్నిస్తూ వుండేవాడు.

కరుణ, ఔదార్యము

శివాజీ పరిపాలనలో అతని ప్రజలమీద దుర్భరమైన పన్నులుపడేవికావు. పిల్లలు, ఆడవారి పట్ల శివాజీ ప్రకటించిన కరుణ, ఔదార్యాలు చరిత్రలో ప్రసిద్ధికి ఎక్కాయి. ఛత్రపతి శివాజీ 1680 సంవత్సరం, 14 ఏప్రిల్ తేదీనాడు దివంగతుడయాడు.

(ఒక విలేఖరి.)

ఛత్రపతి భార్యలు

శివాజీకి మొత్తం ఏడుగురు భార్యలు. మొదటిభార్య శాయిబాయికి శంభాజీ పుట్టాడు. అతనెంత అల్లరివాడో అతని తల్లి అంత నిదానంగా ఉండే మనిషి. శాయిబాయి శంభాజీ చిన్నప్పుడే మరణించింది. ఆమెకి అంబికాబాయి అనే కూతురు కూడా పుట్టింది. అంబికాబాయి భర్త తరువాత జింజి అధిపతి అయ్యాడు.

శివాజీ రెండవ భార్య పుతలీబాయికి సంతానం కలుగలేదు. ఆమె సహగమనం చేసింది.

సోయార్‌బాయి షిర్కె వంశంలో జన్మించింది. ఈమె ఛత్రపతి మూడవ పత్ని. రాజారామ్ ఈమె పుత్రుడే. రాజారామ్ కాక దీపాబాయి అనే కుమార్తె కూడా కలిగింది. దీపాబాయి భర్త పేరు విశాజీరాయి.

సక్వార్‌బాయి శివాజీ నాలుగవ సతీమణి. ఈమెకి కమల్జాబాయి అనే పుత్రికమాత్రం కలిగింది. కమల్జాబాయి జానోజీ పాల్కర్‌ని పెళ్లిచేసుకుంది.

శివాజీ అయిదోభార్య లక్ష్మిబాయికి కూడా సంతానం కలుగలేదు.

సగుణాబాయి ద్వారా శివాజీకి ఒక కుమార్తె కలిగింది. శివాజీ తన కూతురిని గణోజీ రాజెషిర్కెమాలెకర్‌కి ఇచ్చి పెళ్లిచేశాడు.

సగుణాబాయి ఆరవ భార్య అయితే గుణవంతబాయి శివాజీ ఏడవ పత్ని. ఈమెకి కూడా పిల్లలు పుట్టలేదు.

(ఒ. వి.)

బంగారు కలలు

యద్దనపూడి సులోచనారాణి

49

(గత సంచిక తరువాయి)

ప్రసాద్ నర్సింగ్ హోమ్‌లో —

పురుషోత్తంగారు బెడ్‌మీద పడుకునివున్నారు. ఆయనకి హార్ట్ ఎటాక్ వచ్చి తగ్గింది. ఆరోజు సరోజని చూడగానే, రవి చేతుల్లో ఒరిగిపోయిన ఆయనకి అందరూ అవే ఆఖరి క్షణాలు అనుకున్నారు. కానీ గండం గడిచింది. ఆయన కోలుకున్నారు.

ఈ రెండురోజులనుంచీ సరోజ — ప్రసాద్ యిద్దరూ ఆయన్ని కంటికి రెప్పలా చూస్తున్నారు.

ఆరోజు — సరోజ నర్స్ డ్రెస్‌లో, ఆయన దగ్గర నిలబడి టెంపరేచరు చూస్తోంది. ఇంతలో ప్రసాద్ అక్కడకి వచ్చాడు.

'టెంపరేచరు వుందా ?' అని అడిగాడు ప్రసాద్.

'లేదు డాక్టర్.' అంది సరోజ.

'రాత్రి ఆ హిస్టీరియా పేషెంట్ ఏమైనా గొడవ చేసిందా ?'

'లేదు బాగానే నిద్రపోయింది.'

ఇంతలో అక్కడికి హాస్పిటల్ బాయ్ పరుగెత్తుకు వచ్చాడు.

'నర్స్ ! మూడోనంబరు గదిలో పేషెంట్ వాంతి చేసుకుంటున్నాడు.'

'ఇప్పుడే వస్తాను వన్‌మినిట్—' అంటూ సరోజ చేతిలో వున్న థర్మామీటర్ అక్కడపెట్టి పరుగెత్తింది.

ప్రసాద్ పురుషోత్తంగారికి ఇంజక్షన్ చేసాడు. నర్స్‌గా — డాక్టర్‌గా ఆ యిద్దరినీ తదేకంగా చూస్తున్న ఆయన నిట్టూర్చారు.

'హూ ! భగవంతుడి లిఖితం ఎంత విచిత్రం ! మనిషి కోరుకున్న కోరికలని కాకుండా చేయటం ఆయనకో ఆట ! మీ యిద్దరిమీద ఎలాటి ఆశలు పెట్టుకున్నాను ! చివరికి యిలా చూస్తున్నాను.' అన్నారు.

ప్రసాద్‌కి ఆయన మనసులో బాధ ఏమిటో బాగానే అర్థమైంది !

'దయచేసి మీరు అలాటి ఆలోచన్లు పెట్టుకోకండి ! మనసు బాగుంటేనే ఆరోగ్యం బాగుండేది ! మీరు విశ్రాంతి తీసుకోండి !' అని వెళ్ళిపోయాడు.

కొద్దిసేపు అయిన తర్వాత సరోజ అక్కడికి వచ్చింది ! ముఖంనిండా చెమటలు అలుముకుని వున్నాయి. జేబురుమాలుతీసి అద్దుకుంది.

'అయిందమ్మా పని !'

'ఆ !'

'ఇలా రామ్మా ! నాదగ్గర కాసేపు కూర్చో !' అన్నారాయన.

సరోజ దగ్గరకి వచ్చి, ఆయన మంచంమీద కూర్చుంది.

ప్రశాంతంగా, నిష్కల్మషంగా, వున్న ఆ సుందర వదనాన్ని ఆయన రెప్పవాల్చకుండా చూసారు.

'నిన్ను మళ్ళీ యిలా కళ్ళారా చూస్తానని అనుకోలేదమ్మా' అన్నారు.

సరోజ ముఖం దించుకుంది.

'మేం వుండికూడా నిన్ను ఆదుకోలేకపోయాం తల్లీ ! అదే నా మనసుని రంపపు కోత కోస్తోంది!'

'బాబుగారూ !' సరోజ మృదువుగా వారించింది.' మీరలా అనకండి ! మీలాటి ధర్మాత్ములని కాదని వెళ్ళిపోయిన దురదృష్టానికి నేనే కారణం ! ఆ సమయంలో నాకు మంచీ చెడూ తెలియలేదు ! మీరు నన్ను అంత ప్రేమగా చూసినా, నేనే ఆ విలువని దక్కించుకోలేక పోయాను. మిమ్మల్ని బాధ పెట్టి, తీరని అవమానంగా తయారయాను ! అయినా కూడా మీరు నన్ను అసహ్యించుకోకుండా, మళ్ళీ ఆదరించారు !' చివరి మాటలు అంటుంటే సరోజ కంఠం వణికింది. జరిగినదానికి సరోజ చాలా కుమిలిపోతోందని, తమకంటే ఎక్కువ బాధ పడుతోందని, అనుభవజ్ఞుడైన ఆయన మనసు యిట్టే పసిగట్టింది.

'నీకు యిక్కడ బాగా వుందామ్మా ?'

'చాలా బాగుంది ! ప్రసాద్‌గారు చాలా సహృదయులు ! ఆయన అండలో, యీ హాస్పిటల్లో, రోగులకి సేవ చేస్తూ, నా జీవితం యిక నిశ్చింతగా వెళ్ళిపోతుంది ! నా గురించి యిక నాకేబెంగా లేదు.'

ఇంతలో బైట వేణు మాట నినిపించింది.

'పురుషోత్తంగారున్నది ఏ గది సిస్టర్ ?'

'ఆ గదే వెళ్ళండి.'

'యిదేనా ?'

'అదే !'

సరోజ మంచం మీదనుంచి లేచివెళ్ళి, మందు సీసా తీసి గ్లాసులో, పురుషోత్తంగారికి పోయసాగింది.

వేణు లోపలికి వచ్చాడు.

మంచం మీద తండ్రిని చూడగానే ఆదుర్దాగా దగ్గరకు వస్తూ,

'నాన్నా ! ఎలా వుంది ?' అన్నాడు.

వేణుని చూడగానే పురుషోత్తంగారికి ఆవేశం పొంగులా వచ్చింది.

'బాగానే వుందిరా ! నువ్వు చేసే ఘనకార్యాలన్నీ చూడటానికి నా ప్రాణం మొండిగా బ్రతుకుతోంది.'

'నాన్నా !'

'నాన్న ! ఆ మాట అనటానికి సిగ్గు లేదురా ! నాన్న మీద గౌరవం వుంటే, నాన్న అనేవాడు బ్రతికేవున్నాడని గుర్తువుంటే, నాకు చెప్పకుండా అన్నయ్యమీద దావా వేస్తావురా ! ఏ ముఖం పెట్టుకుని యిక్కడికి వచ్చావురా ? అసలెందుకు వచ్చావు ? నాన్న ప్రాణాలలో కూడా సగం భాగం పంచుకుందామని వచ్చావా ?'

'మీరెప్పుడూ యింతే ! అన్నయ్య ఏంచేసినా వాడి పక్షమే ! నా మాటే వినిపించుకోరు.' ముఖం మాడ్చుకున్నాడు వేణు.

'ఏమిటిరా ? నీ మాట వినవది ? దావా వేసే ముందు నాకెందుకు చెప్పలేదసలు ?'

'మీకసలే ఒంట్లో బాగుండలేదు. మీవరకూ ఈ గొడవలు రావటం ఎందుకని—'

జరిగిన కథ: 16 రవి, వేణు పురుషోత్తంగారి కుమారులు. సరోజ,డాక్టర్ ప్రసాద్‌లు కూడా పురుషోత్తంగారివద్ద పెరిగారు. పురుషోత్తంగారి చిన్ననాటి స్నేహితుడు రాజారావుగారి సాయంతో ఫ్రూట్ కానింగ్ ఇండస్ట్రీ స్థాపిస్తాడు రవి. ప్రేమించిన శేషగిరిచే మోసగింపబడి ఆత్మహత్యకు పూనుకున్న సరోజ ఎలా క్లబ్‌డాన్సర్‌గా మారిందీ రవికి చెప్తుంది. జైలునుంచి విడుదలయిన శేషగిరి సరోజ సంపాదనంతా కాజేసాడని రవిని నిందిస్తాడు. సరోజ 'నర్స్' అవుతుంది. చిదంబరం ఎత్తుగడతో రాధ వేణుల వివాహం జరిపిస్తాడు రవి. శేషగిరి నాటిన విషబీజంతో రాజారావుగారు నిశ్చయించిన సంబంధాన్ని జ్యోతి రవిని వారికి పరిచయం చేసి చెడగొడుతుంది. రవి ఫ్యాక్టరీ బాధ్యత చిదంబరానికి అప్పగించి సింగపూర్ వెళతాడు. రవితో వివాహానికి రాజారావుగారు అంగీకరించకపోవటంతో క్షోభ చెందుతుంది జ్యోతి. శేషగిరి సరోజను వేధిస్తుంటాడు. రవి జీతాలిమ్మని డబ్బు ఇచ్చినా చిదంబరం జీతాలు ఇవ్వకపోవటంతో కార్మికులు సమ్మె ప్రారంభించారు. చిదంబరం వేణుల దుర్బుద్ధి తెలుసుకున్న రవి వారిని ఇంట్లోంచి వెళ్ళగొడతాడు. వేణు రవి మీద దావా వేశాడు. శేషగిరి రవికి వ్యతిరేకంగా సాక్ష్యం చెపుతాడు. సరోజ జ్యోతితో మాట్లాడాలని వస్తుంది. కానీ రాజారావుగారు సరోజని వెళ్ళగొడ్తారు. ఉమ కోర్టులో రవిని 'డాడీ' అని పిలవటం విన్న జ్యోతి క్రోధంతో రవి మాటలు వినకుండానే వెళ్తుంది. సరోజ తనగురించి పట్టించుకోక వెళ్ళిపొమ్మంటుంది రవిని. రవి తాగుడుకు అలవాటు పడ్తాడు. తనకారణంగా పతనమవటాన్ని బాధతో చెప్తుంది సరోజ రవికి.

'మవ్వే పరిష్కరించుకుందామనుకున్నావన్న మాట! అంత మొనగాడివి అయిపోయావా! ఒంట్లో బాగుండని, వయసు వుడిగిన నాన్న ఏం చేస్తాడులే అనేగా నీ ధైర్యం! ఆస్తికోసం దావా వేసాడుట! నీ మొహానికి సిగ్గు లేదుట్రా! ఎక్కడిదిరా నీకు ఆస్తి? వున్నదంతా వాడికంటే ఎక్కువగా, నీ జల్సాలకీ, చదువులకే సరిపోయింది కదురా! అన్నయ్య రాత్రనక, పగలనకా, నిద్రాహారాలు మాని, స్వయంకృషిమీద ఆ ఫాక్టరీని వృద్ధిలోకి తెస్తుంటే, అది నాది అంటూ నువ్వు తయారయావా? కోర్టుకి ఎక్కించి దావా వేస్తావా? నువ్వు మనిషివేనా అసలు?'

'నాన్నా! నేను దావా వేసింది కేవలం ఆస్తి కోసమేనని మీరూ అనుకుంటున్నారా?' ఆవేశంగా అడిగాడు.

'మరి దేనికిరా? దేనికోసం వాడిని కోర్టుకి లాగావు? దేనికోసం వాడిని నడిబజారులోకి యీడ్చావు?''

'అన్నయ్య ప్రవర్తన దారి తప్పింది.' వసిగాడు నెమ్మదిగా.

'నోర్మూయ్! అందుకని నువ్వు దారిలో పెడదామనుకున్నావా! దానికోసం దావా వేసావుట్రా! ఏమిట్రా వాడు చేసిన తప్పు? ఒక నిర్భాగ్యురాలైన ఆడపిల్లకి ఆశ్రయం యిచ్చాడు! అదేగా వాడు చేసిన నేరం! అంతేగా?'

'అంతేనని మీకు చెప్పివుంటాడు! మీరు అది నమ్మేసి నామీద ఎగురుతున్నారు!' వేణు రోషంగా చూసాడు.

'అంతకంటే చాలా వుందని ఎవరు చెప్పారురా నీకు? మీ మామయ్య నూరిపోసాడు అంతేనా?'

'అనవసరంగా మామయ్యని అనకండి! ఒక్క మామయ్యే కాదు! లోకం అంతా చెప్పుకుంటోంది!'

'చెప్పుడు మాటలు విని కొంపమీదకి ఏదో ఒకటి తేవటం నీకు చిన్నప్పటినుంచీ అలవాటేగా! వూళ్ళోవాళ్ళందరూ నీ ఆప్తులు అనుకుంటావు! లోకానికి కళ్ళు లేవురా గాడిదా! చూడరా! అన్నయ్య చేరదీసి, ఆస్తి అంతా తగలేస్తున్నాడని అంటున్నావే, ఆ అమ్మాయి ఇదుగో యిక్కడే వుంది! నీ కళ్ళతో నువ్వు చూసి మాట్లాడరా!' పురుషోత్తంగారు సరోజని చెయిపట్టి లాగి యిటు తిప్పారు.

'సరోజా!' వేణు దిమ్మెరపోయినట్టు చూసాడు.

'అవున్రా సరోజ! ఎవర్రా యీ సరోజ! నిన్ను కనగానే మీ అమ్మ పోతే, నిన్ను కన్నబిడ్డకంటే ఎక్కువగా సాకిన మన వంటమనిషి లక్ష్మి కూతుర్రా!'

వేణు తికమక పడిపోయాడు! యిదేమిటి? ఈ సరోజనా అన్నయ్య చేరదీసింది. సరోజ చచ్చిపోయిందని అందరూ అనుకున్నారుగా! సరోజ బ్రతికి ఎలా వచ్చింది? రోజీ సరోజ ఎలా అయింది?

'నాన్నా!' అతను ఖంగారు పడ్డాడు.

'ఈ దురదృష్టవంతురాలి జీవితం ఛిన్నాభిన్నం అయితే ఆదుకోవటమ్రా అన్నయ్య చేసిన తప్పు! దానికోసం లోకం కాకుల్లా పొడుస్తుంటే, నిజానిజాలు తెలుసుకోకుండా, వాళ్ళతోపాటు నువ్వు కూడా ఏకమైనావు! మాట్లాడవేంరా దౌర్భాగ్యుడా!'

ఇంతలో మందులు కొని రవి అక్కడకి వచ్చాడు. తల దించుకుని, మౌనంగా నిలబడిపోయిన వేణుని చూస్తూ, 'వాడేం మాట్లాడుతాడు నాన్నా! వాడి కిప్పుడు కళ్ళు, చెవులు, నోరు అన్నీ వాడి మామగారే! ఆయనెంత చెబితే అంత!'

వేణు అన్నగారి వైపు తిరిగాడు.

'అన్నయ్యా! నన్ను క్షమించు! అందరూ ఎవరో డాన్సర్ రోజీ రోజీ అంటుంటే, నిజమే కాబోలు అనుకున్నాను! ఆ రోజీ మన సరోజే నని అనుకోలేకపోయాను.'

'నేను చెప్పాలని ప్రయత్నించినా నువ్వు నా కంటికి కనిపిస్తేనా? నన్ను చూస్తేనే పెద్ద శత్రువులా తొలగిపోతున్నావయ్యే' అన్నాడు రవి.

'క్షమించన్నయ్యా! నీ క్షేమం కోరుతున్నాననే భ్రమలో అలా పిచ్చిగా చేసాను! అంతేగానీ, ఆస్తి మీద కన్ను వేసి కాదు!'

'ఆస్తి అంతా నీకు వస్తుందంటే నాకేం బాధ లేదురా! అది కాస్తా చేతికి రాగానే, వున్నదంతా మీ మామయ్య కాజేసి నిన్ను బికారి చేస్తాడేమోనని నా భయం!'

'అలా ఎన్నటికీ జరగదు. జరగనివ్వను నేను! నా కంఠంలో ప్రాణం వుండగా అలా జరగదు!'

'నీ మొహం!'

'లేదన్నయ్యా! యిప్పుడు యీ వేణూ వేరు. మవ్వే చూస్తావుగా! నావల్ల నీకు వచ్చిన యీ యిబ్బంది, నావల్లనే తొలగిపోవాలి!' వేణు రయ్యిన వెళ్ళిపోయాడు.

50

రాజారావుగారింట్లో—

లాన్‌లో జ్యోతి – వేణు కూర్చుని వున్నారు.

'ఏమిటి వేణూ! నువ్వు చెప్పేది నిజమా?' జ్యోతి పాలిపోయిన ముఖంతో అంది.

'భగవంతుడు సాక్షిగా చెబుతున్నాను జ్యోతీ! మా వంట మనిషి లక్ష్మి పోయిన తర్వాత – సరోజ చిన్నప్పటి నుంచీ మాతో కలిసిమెలిసి పెరిగింది! అన్నయ్య – నేను ఆ అమ్మాయిని స్వంత చెల్లెలిలా చూసేవాళ్ళం! ఆ అమ్మాయే యీ అమ్మాయి అని నేను కలలో కూడా అనుకోలేదు! అసలు దీని కంతటికీ కారణం మా మామయ్య. ఆ తాగుబోతు వెధవాను! ముందు వెళ్ళి వాళ్ళ పళ్ళు రాలగొట్టాలి!'

'తాగుబోతు ఎవరు వేణూ?'

'అతనే జ్యోతీ! ఆ శేషగిరి! సరోజకి మా నాన్న మంచి సంబంధం చూసి పెళ్ళి చేయాలని అనుకుంటుంటే, కల్లబొల్లి కబుర్లు చెప్పి సరోజని మా యింట్లోంచి లేవదీసుకుపోయాడు! తర్వాత ఏమైందో ఏమో! సరోజ ఆత్మహత్య చేసుకుంటున్నానని వుత్తరం వ్రాసింది! మేం ఎంత వెతికినా



కనిపించలేదు! మేం చచ్చిపోయిందనే అనుకున్నాం! కానీ సరోజ బ్రతికే వుంది! మా అన్నయ్యకి ఎప్పుడు కనిపించిందో తెలియదు. అన్నయ్య పాపం సరోజ మీద సానుభూతితో, ఆ బేబిని చేరదీసి, సరోజని గురించిన మంచి చెడులు తన మీద వేసుకున్నాడు! నేను బి. యస్. గిరి అంటే యింకెవరో అనుకున్నాను! డాక్టర్ రోజీ అతని భార్య కాబోలు, మా అన్నయ్యని వలలో వేసుకుందేమోనని భయపడ్డాను! ఈ బి. యస్. గిరి శేషగిరి అని నేను తెలుసుకోలేక పోవటంతో వచ్చింది యీ చిక్కంతా! నేను శేషగిరి పేరు విన్నానే కానీ అతన్ని చూడలేదు.'

'ఇదంతా మీ అన్నయ్య కోర్టులో చెప్పేస్తే పోయేదిగా వేణూ?'

'ఎలా చెబుతాడు జ్యోతీ! కోర్టుకి ఎక్కితే సరోజ యింట్లోంచి వెళ్లిపోయిన వైనం అంతా బైటకి వస్తుంది! ఆమె జీవితం రచ్చ కెక్కుతుంది. అది అన్నయ్య కిష్టం లేదు!'

'యిప్పుడేం చేస్తావు మరి?'

'ఏం చేస్తాను! సరాసరి లాయరుగారి దగ్గరకు వెళ్లి కేసు వుపసంహరించు కుంటున్నా నని చెబుతాను!' వేణు లేచాడు. వెళ్లబోతూ ఆగి, తటపటాయింపుగా అన్నాడు.

'జ్యోతీ! నువ్వు ఒక్కసారి అన్నయ్యకి ఫోన్ చేసి మాట్లాడకూడదూ?'

'నేనా! ఏం మొహం పెట్టుకుని మాట్లాడను? నేను కూడా మీలో ఒకదాన్ని అయి ఆయన్ని వేధించాను! మీ అందరి కంటే నేనే ఎక్కువ బాధ పెట్టానేమో! ఆయనకి అండగా వుండాల్సిన సమయంలో, దూరం అయాను! ఈర్ష్యతో మతి పోయి, పిచ్చెక్కిన దానిలా చేసాను! ఆయన యిప్పుడు నా ముఖం చూస్తారా?'

'నువ్వు ఫోన్ చేసి చూడు జ్యోతీ! అన్నయ్య సంతోషిస్తాడనే నా నమ్మకం!' అన్నాడు. జ్యోతి వేణు వెళ్లిపోయిన తర్వాత చాలాసేపు అక్కడే ఆలోచనగా కూర్చుండిపోయింది.

51

'ఏమిటీ! రమ్మనమని పిలిచారుట!' శేషగిరి చిదంబరం ఎదుటకి వచ్చి నమస్కరిస్తూ అన్నాడు.

ఈమధ్య, చిదంబరం పుణ్యమా అని అతని తాగుడికి, తిండికి, జూదానికి లోటు లేకుండా కులాసాగా గడుస్తోంది.

'ఏమైనా డబ్బుంటే పడెయ్యండి.' అన్నాడు సిగరెట్ వెలిగిస్తూ.

'కూర్చో. నీతో మాట్లాడాలి.'

శేషగిరి బుద్ధిమంతుడిలా కూర్చున్నాడు.

'ఉండు. ఇప్పుడే వస్తాను.' చిదంబరం లేచి లోపలకు వెళ్లాడు. కొయ్యపెట్టెలో భద్రంగా, దాచిన సీసా, గ్లాసు తెచ్చి శేషగిరి ముందు పెట్టాడు.

అది చూడగానే అతని ముఖం వికసించింది. గ్లాసులో పోసుకుంటూ 'చెప్పండి' అన్నాడు.

'ఏం చెప్పమంటావు? మన నోట్లో రాయి పడింది! మనిద్దరం జైలుకెళ్లే ప్రమాదం వచ్చింది!' చిదంబరం ఏడుపుముఖం పెట్టాడు.

'చాలించండి మీ వేళాకోళాలు! జైలుకి వెళ్లినా నేను వెళతానుగానీ, మీరెక్కడ వస్తారు.'

'వేళాకోళంకాదయ్యా బాబూ! నిజంగా చెబుతున్నాను! మా వేణుగాడు కోర్టులో కేసు వుపసంహరించుకుంటాట్ట!'

'ఎందుకని?'

'ఏమో! ఆ సరోజ — రవి యిద్దరూ ఏం నూరిపోసారో ఏమో! నిన్న వచ్చి నామీద ఎగిరాడు. ఆ సరోజ చాలా మంచిదిట! వాళ్ల అన్నయ్య అంతకంటే మంచివాడుట!'

'అయితే మనమేనా చెడ్డవాళ్లం!'

'అట్లాగే అంటున్నాడు. అంతేకాదుట! నువ్వు కోర్టులో చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలుట! నేను ఫాక్టరీలో డబ్బంతా కాజేసానుట! మనిద్దరి మీదా కేసుపెట్టి, ఋజువులు చూపించి, జైలుకి పంపిస్తాడుట!'

'ఏడిసాడు!'

'నువ్వంత తేలికగా తీసిపారెయ్యకుమరి!'

'నన్ను జైలులో తోయించటానికి నేను వాళ్లకి దొరికితేకదా! సరే! ముందే యీ వార్త చెప్పి పుణ్యం కట్టుకున్నారు మీ కడుపుచల్లగా! యింకాస్త డబ్బు పడెయ్యండి! ఇక ఈ చుట్టుపక్కల వుండను!'

'అంటే — నీ దోవ నువ్వు చూసుకుంటున్నావన్న మాట! అంతేగా!'

'మీ దోవ మీరు చూసుకోండి! యిలాటి చిక్కులు ఎదురైనప్పుడు పలాయనమంత్రం ఒకటే మార్గం!'

'అయితే వెళ్లు.' చిదంబరం కోపంగా చూసాడు.

'కోర్టులో సాక్ష్యం చెప్పినందుకు మీరు యిస్తానన్న మిగతా డబ్బు పడెయ్యండి నాకు.'

'కేసు మనం గెలిచి ఏడుస్తేకద!''

'అదంతా నాకవసరం! సాక్ష్యం కావాలన్నారు. చెప్పాను. మీ వేణు కేసు వుపసంహరించుకుంటే నేనేంచెయ్యను? అది నా తప్పా! నా డబ్బు నాకు పారెయ్యండి!''

'యిప్పుడు నా దగ్గరలేదు! ఏంచెయ్యమంటావు?' చిదంబరం మొండిగా అన్నాడు. శేషగిరికి తాగిన మైకం తలకి ఎక్కింది. ఎరుపెక్కిన కళ్లతో క్రోధంగా చూసాడు.

'ఏం నాతో నవ్వులాటగా వుందా! డబ్బు కక్కించగలను నీచేత!' అంటూ లేచాడు. చిదంబరం భయపడ్డాడు! ఈ తాగుబోతు వెధవతో తగాదాపడి ప్రయోజనం లేదనుకున్నాడు. చెయిపట్టి లాగి కూర్చోపెడుతూ, కాస్త గుర్రాన్ని కట్టేయవయ్యా! యిబ్బంది వచ్చినప్పుడు ఒకరిని ఒకరు సంప్రదించుకుని సర్దుబాటు చేసుకోవాలా? వద్దా! నీకు ఎంతసేపూ డబ్బో డబ్బో అని ఒకటేగోల! పాతికా, పరకాతో జీవితం గడుస్తుందోయ్! ఒకేసారి—లక్షో—అరలక్షో సంపాయించాలిగాని!' అన్నాడు.

''వచ్చేమార్గం మీరు చెప్పండి!' శేషగిరి చేతులు జోడించాడు.

''బుద్ధి నాది! కష్టం నీది! వచ్చినదాంట్లో యిద్దరికీ చెరిసగం! సరేనా?''

'మీరు చెప్పింది నేనెప్పుడు కాదన్నాను?'

'వేణుగాడు కోర్టులో కేసు వుపసంహరించుకుంటే మనకేం? ఈ ఫ్యాక్టరీ మనకి రావాలంటే కీలకం ఒకటి వుంది.'

'చెప్పండి. ఏమిటది?'

'శ్రద్ధగావిను! అసలు యీ ఫాక్టరీ ఎవరిది? ఎక్కడ నుంచి వచ్చింది? నీ భార్య సరోజది, ఆమె తన డబ్బు అంతా దీనికి పెట్టింది. మనంఎలాగైనా సరే సరోజని మనవైపు లాక్కుని, రవి మీద దావా వేయాలి? నాభార్య సంపాదన యిది నాకు చెందాలి. అంటూ నువ్వు కోర్టు కెక్కాలి! అతనిమీద ఎదురు దెబ్బ తీయాలి! యిదంతా జరిగేది ఎప్పుడంటే — సరోజని—నువ్వు—'

'వాళ్లదగ్గర నుంచి లాక్కువచ్చినప్పుడు అంటారు! అంతేగా?''

'కరెక్ట్! నీ బుర్ర అమోఘం గిరీ! రేపు సాయంత్రం లోపల నువ్వెలాగైనాసరే సరోజని మన దగ్గరకు తీసుకురా! తర్వాత నాటకం అంతా నేను నడిపిస్తాను? సరోజని నువ్వు తీసుకువచ్చావంటే యింక ఆ ఫాక్టరీ మనది! నువ్వు దాని ప్రొప్రయిటర్వి! నేను నీ మేనేజర్ని!'

'పని చెప్పేసారుగా! యిక మీరు నిశ్చింతగా వుండండి!''

'సరోజ రావటానికి యిష్టపడుతుందంటావా?'

'ఏడిసింది! నేను తలుచుకున్న తర్వాత దాని యిష్టా యిష్టాలు ఎవడికి కావాలి?'

'రవి అడ్డువస్తే?'

'బుద్ధిచెబుతాను!'

'సరోజ రానంటే?'

'సఫా జేస్తాను! అది రానంటే—దాన్ని చంపి శవాన్నయినా తెస్తానుగానీ వూరికే మాత్రం రాను! శేషగిరి మాటంటే మాటే!'

'భేష్! మగాడిలా మాట్లాడావు! అట్లా వుండాలి!' చిదంబరం లేచి లోపలకివెళ్లి, వుత్తరీయం చాటున 500 రూ. తెచ్చి అతని చేతిలో పెట్టాడు.

'ధర్మాత్ములు! మీరు పరిచయం అవటం నా అదృష్టం!' శేషగిరి నమస్కరించి వెళ్లిపోయాడు.

చిదంబరం పెదవులమీద చిరునవ్వు కదిలింది.

52

నర్సింగ్‌హోమ్‌లో —

పురుషోత్తంగారు బెడ్ మీద కూర్చుని పుస్తకం తిరగేస్తున్నారు.

సరోజ ఆయన గదిలోకి వచ్చింది! సరోజ ముఖంనిండా చిరుచెమటలు అలుముకుని వున్నాయి! గదిలోకి రాగానే వుస్సురంటూ, అలసటగా, ముఖాన పట్టిన చెమటలు తుడుచుకుంది.

'ఏమ్మా! ఈ రోజు ఆ కొత్త పేషెంట్‌తో మీకు క్షణం తీరుబడి లేనట్టు అయింది కదూ?' అన్నారాయన.

'అవును బాబుగారూ! ఆ భాగ్యరాలు! భర్తతో — అత్తగారితో బాధలు పడలేక కిరస

నాయిలు పోసుకుని ఆత్మహత్య చేసుకోటానికి ప్రయత్నించింది! ఒళ్లు బాగా కాలిపోయింది! కోమాలో వుంది! బ్రతుకుతుందనే ఆశ లేదు! పాపం! యిద్దరు పిల్లలు! ముక్కుపచ్చలారని చిన్నవాళ్లు!' సరోజ కంఠం కంపించింది.

పురుషోత్తంగారు నిట్టూర్చారు. 'యీ ప్రపంచంలో, యీ మనుష్యులకి ఎన్ని రకాల కష్టాలమ్మా! ఒక్కొక్కరికీ ఒక్కొక్క బాధ!'

'బాబుగారూ! ఆడపిల్ల తెలిసో, తెలియకో, ఏ భ్రమలోనో పడి, ఏ కారణం చేతనో, ఒకసారి పెళ్లి అయిన తర్వాత, ఆ వ్యక్తితో కలిసి బ్రతకలేకపోతే ఆ అమ్మాయి జీవితానికి యింక విముక్తి అనేదే లేదా? ఆ వ్యక్తికి దూరంగా వచ్చి బ్రతికే మార్గమే లేదా?'

'వుందమ్మా! ఎందుకు లేదు? కానీ – అలాటి జీవితం ఎదురైన ఆడపిల్లకి మనస్థైర్యం కావాలి!'

'అవును బాబుగారూ! ఎంత మనో నిబ్బరం వున్నా, నా అనే ఆత్మీయుల అండకూడా కావాలి! అది వుంటే, ఎన్ని బాధ లున్నా, కాస్త వూరటగా వుంటుంది! ధైర్యం చిక్కుతుంది! వస్తాను. పేషెంట్స్ టెంపరేచర్ నోట్ చేయాలి! యిప్పుడు మీకేం అవసరం లేదుగా?'

'ఏం వద్దు తల్లీ! నువ్వు మధ్యాహ్నం భోజనం చేసినట్టు లేదు. అక్కడ యాపిల్స్ వున్నాయి. తిని వెళ్లు.'

'యిప్పుడేం వద్దు! యిప్పుడే టీ తాగాను.' సరోజ గదిలో నుంచి బైటకి వచ్చింది.

అప్పటికే అక్కడకి వచ్చి, గుమ్మం పక్కన పొంచి నిలబడి సరోజ రాకకోసం ఎదురు చూస్తున్న శేషగిరి, సరోజ గుమ్మం బైటకి అడుగు పెట్టగానే చటుక్కున చెయి గట్టిగా పట్టుకున్నాడు.

అతన్ని చూడగానే సరోజ కెవ్వుమంది!

సరోజ కేక వినగానే, పురుషోత్తంగారు మంచం మీదనుంచి లేచారు.

శేషగిరి సరోజని అరవనీయకుండా, నోరు మూయాలని చూసాడు. కానీ సాధ్యం గాలేదు!

సరోజ గిలగిల లాడుతూ, అతని చేతిలోనుంచి తప్పించుకోటానికి విశ్వ ప్రయత్నం చేస్తోంది.

'యింకెన్నాళ్లంటావే యీ వేషం లో? చాలించి నాతో రా! నడు!' అంటూ కళ్లెర్ర చేసాడు.

'ఛీ–ఛీ! వదలు. వదులు.' సరోజ పెనుగులాడి అతని చేతులు వదిలించుకుని, 'బాబుగారూ!' అంటూ వెనక్కు తిరిగి గదిలోకి పారిపోయి వచ్చింది.

శేషగిరి సరోజ వెనకే గదిలోపలకి పరిగెత్తుకు వచ్చాడు.

'నిన్ను వదలనే యింక! యిన్నాళ్లూ నీతో వుపయోగం లేదని వదిలేసాను! నీతో చాలా వుపయోగం వుందని యివాళే తెలుసుకున్నాను.' శేషగిరి సరోజని పట్టుకోబోయాడు.

పులిని చూసిన మేకలా అయిన సరోజ పురుషోత్తంగారి వెనక్కు వెళ్లి దాక్కుంది. గడ్డం మాసి, పొట్ట పెరిగిన శేషగిరిని ఆయన వెంటనే గుర్తు పట్టలేకపోయారు.

బంగారు కలలు

'ఎవ్వడ్రా నువ్వు?' అంటూ కోపంగా గద్దించారు.

'ఎవడినా? దాని మొగుణ్ణి!'

'నోర్ముయ్! సరోజ మీద చెయి వేసావా చంపేస్తాను! మర్యాదగా బైటకి వెళ్తావా లేదా? పో!' ఆయన గద్దించారు.

'ఏడిసావు! ముసలిపీనుగా! ఒంటిమీద చెయ్యి వేసావంటే అవులిస్తావు! మంచినీళ్లు కూడా అడగవు మళ్లీ! రా! రావే!' సరోజ చెయ్యిపట్టి గుంజాడు.

'బాబుగారూ!' సరోజ పురుషోత్తంగారి చెయి గట్టిగా పట్టుకుని వదలలేదు.

'బాబూ లేదు. అమ్మా లేదు. నడు!'

పురుషోత్తంగారు యిక సహించలేనట్టు, శేషగిరి చేతిమీద గట్టిగా కొట్టారు.

శేషగిరి కోపంగా, ఆయన భుజాలు పట్టి విసరుగా తోసాడు.

ఆయన ఆ తోపుకి వెళ్లి మంచం మీద పడ్డారు.

సరోజని బలంగా పట్టుకుని, వెడుతూ, గుమ్మం వైపు తిరిగిన గిరికి, గదిలో అడుగుపెడుతూ రవి కనిపించాడు.

గదిలో శేషగిరిని, అతని చేతిలో సరోజని చూడగానే అతను చకితుడయాడు.

'గిరీ! ఆగు! ఏమిటది?' అన్నాడు ఎదురుగా వస్తూ.

'మర్యాదగా అడ్డంలే! నా పెళ్లాన్ని నేను తీసుకువెళుతున్నాను!' శేషగిరి క్రోధంగా చూసాడు.


'ఎక్కడికి? ఏమిటా దౌర్జన్యం?'

'ఎక్కడికా? తాకట్టు పెట్టుకోటానికి! లేకపోతే నడిబజారున పెట్టి అమ్ముకోటానికి! అదీ కుదరకపోతే నరికి పాతర వేయటానికి!'

'సరోజని వదులు నువ్వు!'

'వదలను! యిన్నాళ్లూ నీ ఆటలు సాగాయి! యిక సాగవు! యిది నా పెళ్లాం! నాతో వుండాల్సిందే! తీసుకువెళ్లకుండా నువ్వు నన్ను ఆపలేవు! అడ్డంలే!!'

విజయవాడలో ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్సు వారు ఏర్పాటు చేసిన శ్రీ వేలూరి రాధాకృష్ణ చిత్రించిన చిత్రాల ప్రదర్శన సినీ దర్శకుడు శ్రీ బాబూరావు అధ్యక్షతన జరిగింది. నిర్మాత శ్రీ ప్రభాకర్ ప్రదర్శనకి ప్రారంభోత్సవంచేశారు.



రవి ఒక అడుగు ముందుకువేసి, గిరిని, చాచి కొట్టాడు!

శేషగిరికి కళ్లు గిర్రున తిరిగినంత పనైంది! తూలి పడబోయి నిగ్రహించుకున్నాడు.

ఈ అదటులో, సరోజ అతని చేతినుంచి విడిపించుకుపోయి 'బాబుగారూ!' అంటూ, అక్కడికి వస్తున్న పురుషోత్తాన్ని కరుచుకుపోయింది.

ఇంతలో ఈ గలాభా విని, హాస్పిటల్ బాయిస్ పరుగెత్తుకు వచ్చారు. రవి శేషగిరిని వాళ్లకి అప్పగిస్తూ, 'యితన్ని బైటకి నెట్టండి! ఈ హాస్పిటల్లోకి మళ్లీ అడుగు పెట్టనివ్వకండి!' అన్నాడు.

బాయిస్ ఇద్దరూ, శేషగిరి చేతులు కదలకుండా బంధించి అతన్ని బలంగా, బైటకి ఈడ్చుకుపోయారు.

వెళ్లిపోతున్న శేషగిరి, హాస్పిటల్ కప్పు ఎగిరిపోయేలా రంకెలు వేయసాగాడు.

'ఒరేయ్ రవీ! నా పెళ్లాన్ని నాకు కాకుండా చేసింది చాలక నన్ను కొడ్తావ్రా! వురేయ్! వురేయ్! నీ అంతు తేలుస్తాను! నీ రక్తం కళ్ల చూస్తానా! నేను మళ్లీ వస్తాను! నా కంఠంలో ప్రాణం వుండగా దాన్ని వదలను! దాని మొగుడిని నేనురా! అది నాతో వుండాల్సిందే!' అతని అరుపులకి హాస్పిటల్ అంతా ప్రతిధ్వనించిపోయింది.

పురుషోత్తంగారి చేతుల్లో గువ్వలా ఒదిగిపోయిన సరోజ చిగురుటాకులా కంపిస్తోంది!

'బాబుగారూ! అతను నన్ను బ్రతకనివ్వడు! మళ్లీ వస్తాడు! నన్ను వదలడు! నాకు తెలుసు. నా కెలాగో అతని చేతుల్లో చావు వ్రాసివుంది!' అంటూ ఏడవసాగింది.

'ఏడవకమ్మా! ఏడవకు! ఈ రాక్షసుడి గురించి యిన్నాళ్లూ విన్నానేగానీ, యిప్పుడు కళ్లారా చూసాను!'

'బాబుగారూ!'

పురుషోత్తంగారు సరోజ వెన్నుమీద చెయి వేసి నిమిరారు.

'నీ జీవితం ఎందుకిలా చితికిపోయిందో, నువ్వు మూగగా, ఎందుకిలా కుమిలిపోతున్నావో, యిప్పుడర్థం అయిందమ్మా! వూరుకో! ఏడవకు! మా తల్లివిగా! నువ్విప్పుడు వంటరిదానవు గాదు! నీకు రవి అనే తోబుట్టువు వున్నాడు! తండ్రిలాటినే నున్నాను! ప్రసాద్ వున్నాడు. మేం అందరం వుండగా, శేషగిరి విన్నేం చేస్తాడమ్మా! ఏం చేయలేడు!' అన్నారాయన ఆవేశంగా.

'శేషగిరిని ఎదుర్కోవటం నేర్చుకోవాలిగాని, ఇలా పిరికిదానిలా భయపడతావేం సరోజా! నీ భయం అతనికి మరింత అలుసు అవుతుంది!' అన్నాడు రవి.

53

రాజారావుగారు పురుషోత్తానికి చాలా సుస్తీ చేసిందని, హాస్పిటల్లో వున్నాడని తెలిసి, కూతురుతో చూడటానికి వచ్చారు.

కొద్దిసేపటిక్రితం, శేషగిరి గొడవతో ఉక్కిరిబిక్కిరి అయిన ఆయనకి ప్రసాద్ ఇంజక్షన్ యిచ్చి, బాగా విశ్రాంతి తీసుకోమని, మంచంమీదనుంచి లేవటానికి వీల్లేదని హెచ్చరించాడు.

రాజారావుగారు – జ్యోతి కారు దిగి లోపలకు

వస్తుంటే, ప్రసాద్ విజిట్స్‌కి వెళుతూ వాకిట్లోనే ఎదురయాడు.

రాజారావుగారు, ప్రసాద్‌ని, పురుషోత్తంగారి ఆరోగ్యం గురించి అరాతీసాడు. ఆయన ఏమాత్రం వుద్రేకానికి లోనయినా, ప్రమాదం అని చెప్పాడు.

రాజారావుగారు పురుషోత్తంగారున్న గదిలోకి వచ్చాడు.

పురుషోత్తంగారు ఆయన్ని చూడగానే, చిన్న పిల్లాడిలా, 'రాజా! వచ్చావురా!' అంటూ కౌగ లించుకున్నారు.

'చూడరా! ఆ వేణుకి బుద్ధి లేకపోవటంవల్ల ఈ సంసారం అంతా ఎలా బైటపడిందో! మామ గారు చెప్పిన మాటలు విని, మమ్మల్ని నడివీధిలో నిలబెట్టాడు దౌర్భాగ్యుడు!' అన్నారు ఆవేశంగా.

'అదంతా యిప్పుడు ఎందుకులేరా? నువ్వు బాగా విశ్రాంతి తీసుకో!' రాజారావుగారు అను నయించారు.

'ఒకటే విశ్రాంతి! నేను చచ్చిపోయిన తర్వాతనే విశ్రాంతి!'

'ఛ–ఛ! అవేం మాటలురా!'

'నీకు తెలియదు రాజా! నేను లోలోపల ఎంత దావాలనం మింగుతున్నానో!'

ఇంతలో రవి అక్కడికి వచ్చాడు.

రాజారావుగారిని చూడగానే నమస్కరించాడు.

జ్యోతి — అతను ముఖాలు చూసుకున్నారేగాని మాట్లాడలేదు.

రవి, ఏదో పని వున్నట్టు అక్కడనుంచి వెళ్లి పోయాడు.

రాజారావుగారు — పురుషోత్తంగారు ఇద్దరూ మాట్లాడుకుంటున్నారు.

జ్యోతికూడా అక్కడనుంచి లేచివచ్చింది.

రవి ప్రసాద్ రూమ్‌లో నిలబడివున్నాడు. జ్యోతి వెనకగా ఎప్పుడు వచ్చిందో అతను చూడనే లేదు.

పేపరు చూస్తూ నిలబడిన రవి దగ్గరకి వెళ్ల టానికి ఒక అడుగు ముందుకు వేసింది! అంత లోనే తటపటాయింపుగా ఆగిపోయింది.

'రవీ!' పిలవలేక పిలిచింది.

రవి చటుక్కున పేపరు తీసి చూసాడు!

'జ్యోతీ! నువ్వా! అక్కడే నిలబడ్డావేం? లోపలకి రా!' ఎంతో మామూలుగా మాట్లాడ టానికి ప్రయత్నిస్తూ అన్నాడు.

జ్యోతి లోపలకి వచ్చింది.

క్షణంసేపు అతని ముఖంలోకి తదేకంగా చూసింది!

అతని గుండెల్లో బాధలాటేది మెలిక తిరుగు తోంది.

ఇద్దరూ మౌనంగా నిలబడిపోయారు.

'రవీ! నన్ను — నన్ను క్షమించు!' తల దించుకుని అడగలేక అడిగింది.

'జ్యోతీ!' అతను ఆశ్చర్యంగా చూసాడు.

'వేణు నా కంతా చెప్పాడు. నేను తొందరపడి నిన్ను బాధ పెట్టినందుకు క్షమించు!'

'ఆ మాట మనస్ఫూర్తిగా అంటున్నావా?'

'తప్పు చేసానని తెలుసుకున్న తర్వాత, క్షమా ర్పణ కోరుకోటానికి సిగ్గుపడే మనిషిని కాదు నేను!'



''సత్యానికి సంకెళ్లు''లో రాజబాబు, కృష్ణ

'జ్యోతీ!' రవి చెయి జ్యోతి భుజం మీద ఆనింది. ఆ ఒక్క పిలుపుతో, అతని స్పర్శతో, జ్యోతి బాధ అంతా తీరిపోయి నట్టయింది! చప్పున అతని గుండెల్లో తల దాచుకుంది.

జ్యోతి ఏడుపు రాకుండా బిగబట్టుకుంటోం దని అతనికి అర్థమైంది. తలమీద చెయి వేసి నిమిరాడు.

'జ్యోతీ!' అనునయంగా పిలిచాడు. 'నా తల మీదనుంచి మోయలేని భారం ఏదో యీ క్షణంలో దిగిపోయినట్టుగా వుంది! నువ్వు కోపం వచ్చి నా జేబురుమాలు పంపేసావు కానీ, నీ జేబురుమాలు నేను పంపలేకపోయాను! మనస్ఫూర్తిగా చెబు తున్నాను! నువ్వు తప్ప ఏ ఆడపిల్లా నా మనసుకి చేరువ అవలేదు! నీ పరిచయం నా కెంత అపు రూపమో, నేను చెప్పినా నీకు అర్థం గాదు! భగ వంతుడి సాక్షిగా యిది నిజం జ్యోతీ!'

'మిమ్మల్ని అంత బాధ పెట్టిన నామీద మీకు కోపంగా లేదా?'

'ఉహుఁ!'

జ్యోతి నిట్టూర్పు అతని గుండెల్లోకి వెచ్చగా పాకింది.

'యింత తేలికగా క్షమిస్తారని అనుకోలేదు.'

'నిన్ను బాధ పెట్టింది నేనే! నువ్వే నన్ను క్షమించాలి!' జ్యోతి తలని గుండెలకి అదుము కుంటూ అన్నాడు.

54

రాత్రి చాలా పొద్దుపోయింది!

సరోజ పేషెంట్స్ అందరినీ చూసి, క్వార్ట ర్స్‌కి వెళ్లబోతూ, పురుషోత్తంగారి గదిలోకి వచ్చింది.

ఆయన మేల్కొనే వున్నారు.

'యింకా నిద్ర పోలేదా బాబుగారూ!' అంది.

'లేదమ్మా! నిద్ర రావటంలేదు! ఏ క్షణంలో యీ బొందిలో నుంచి ప్రాణం ఎగిరిపోతుందో తెలియనట్టుగా వుంది! మేలుకుని వుండటమే ఆనందంగా వుంది.'

'బాబుగారూ! ఏమిటా మాటలు!' సరోజ విస్ఫారంగా అంది.

మందు గ్లాసులో పోసి తెచ్చియిస్తూ, 'తాగండి' అంది.

'నిజం తల్లీ! రవికి పెళ్లి అవటం, నీ జీవితం ఆ శేషగిరి బాధ నుంచి విముక్తి చెంది నిశ్చింతగా గడపటం, యీ రెండూ జరిగితే యిక నేను చూడాల్సిందేమీ లేదు!'

'మీరు ఏ ఆలోచనా లేకుండా విశ్రాంతి తీసు కోవాలని డాక్టరుగారు మరీ మరీ చెప్పారు.' ఆయనకి రగ్గు కప్పి వెళ్లబోతూ, ఆగి, 'రవి యింకా రాన ట్టున్నాడు. మీకు ఏ కాస్త అవసరం అయినా నన్ను పిలవటం మానకండి. సరేనా?' అంది.

ఆయన తల వూపారు.

సరోజ వార్డ్‌బాయిస్‌కి చెప్పి, పక్కనే వున్న తన క్వార్టర్స్‌కి వచ్చింది! ఈ రోజు పనితో వుదయం నుంచీ వూపిరాడలేదు. ఒకటే తిరగ టంతో, కాళ్లు పీక్కుపోతున్నాయి! చెప్పలేనంత అలసటగా వుంది! మంగమ్మ వూరు వెళ్లింది! నిన్ననే వస్తానంది. రాలేదు! సరోజ తాళం తీసి లోపలకు వచ్చింది.

సరోజ ముఖం కడుక్కుని, బట్టలు మార్చు కుని, పడక గదిలోకి అడుగు పెట్టేసరికి అక్కడ శేషగిరి వున్నాడు.

అతన్ని చూడగానే సరోజ కొయ్యబారిపోయింది.

'నువ్వా ఎందుకు వచ్చావు మళ్లీ?' అంది ధైర్యం తెచ్చుకుంటూ.

'పెళ్లాం దగ్గరకి మొగుడు ఎందుకు వస్తాడో తెలియదా? నీమీద మళ్లీ మోజు పుట్టింది!'

'ఛీ! వెళ్లవతలకి!' సరోజ గిరుక్కున వెనక్కు తిరిగి పారిపోబోయింది.

శేషగిరి ఒక్క అంగలో వచ్చి చెయ్యి దొరక పుచ్చుకున్నాడు.

'నువ్వు లేకుండా నేను ఎక్కడికి వెళ్తాను? వెళ్లను! ఈ క్షణంమంచీ నేను ఎక్కడుంటే, నువ్వు అక్కడే వుండాలి. పద! నడు!'

'ఛీ! వదులు! వదులు!' సరోజ పెనుగు లాడింది.

'ఆ రవిగాడిచేత నన్ను తన్నిస్తావా? వాడిని చూసుకునేగా నీకీ పొగరు? యిప్పుడెవరు అడ్డం వస్తారో చూస్తాను! ఆ దేవుడు వచ్చినా నిన్ను నానుంచి తప్పించలేడు. నడు! మర్యాదగా నడు స్తావా? లేదా?'

సరోజ చప్పున చుట్టూ చూసింది. దగ్గర్లో టేబిల్‌మీద లావాటి బైండ్ పుస్తకం కనిపించింది. అది తీసి అతన్ని కొట్టింది.

'ఏమిటే! యింతకికూడా తెగించావన్నమాట!'

'వదులు!'

'నిన్ను చచ్చినా వదలను!' గారపట్టిన పళ్ళు వికృతంగా కనిపించేలా నవ్వాడు.

'నేను చచ్చినా రాను!'

'రావూ?'

'రాను! రాను!'

'నువ్వు రాకపోతే నిన్ను చంపి నీ శవాన్నయినా

(30వ పేజీ చూడండి)

సన్‌ఫ్లవర్.

సన్‌ఫ్లవర్ సినిమా నడుస్తోంది ఏర్ కండిషన్డ్ సినిమా థియేటర్‌లో, తెరమీద. చక్కటి ప్రేమ కథ కళ్ళముందు మనసుకు హత్తుకునేలా సాగిపోతోంది.

ఇంటర్వెల్‌లో లైట్లు వెలిగాయి.

చీకట్లో తనెవరి ప్రక్కన కూర్చున్నానా అని చూసింది పారిజాతం. తనవంకే చూస్తున్నాడు అతను.

చిరునవ్వు నవ్వాడు నందనరావు.

"నువ్వా? ఎక్కడ నుంచి వూడిపడ్డావ్?" అడిగింది పారిజాతం. నందనరావుకి అనేక భావాలు గోచరించాయి ఆ ప్రశ్నలో.

"పెళ్ళయిందిటగా. ఎక్కడుంటున్నావ్? ఎలా వున్నావ్?" అడిగాడు నందనరావు ఆప్యాయంగా.

"ఎక్కడైనా సరే. కులాసాగా, హాయిగా వుంటున్నాను."

"నా కంతకంటె ఇంకేం కావాలి పారిజాతం" అన్నాడు నందనరావు గద్గద స్వరంతో.

"హు. మొగాళ్ళంతా ఇంతే."

"ఏం? పెళ్లి చేసుకోకుండా మోసం చేసానా?"

"ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించిన ఏ మగాడు తన మాట మీద నిలబడ్డాడు?"

"అందరి సంగతీ నాకు తెలియదు కాని, నాకు కొన్ని కారణా లున్నాయి. నేను పెళ్లి చేసుకోకపోవటం వల్ల నీకు మంచే జరిగింది."

"పట్టుపడ్డ మగాడు చెప్పే మొట్ట మొదటి మాటే ఇది. నన్ను నమ్మించడానికి ప్రయత్నించక."


దిగులుగా నవ్వి అన్నాడు నందనరావు. "నేను ప్రయత్నించడం లేదు."

"ఆ రోజు రైలు స్టేషన్‌లో ఆఖరిసారి వెళ్తూ కూడా ముహూర్తం వేళకి తిరిగి వస్తానని చెప్పి నమ్మించి వెళ్లావు. రిజిస్ట్రార్ ఆఫీస్ నుంచి, నీ కోసం ఎదురు చూసి చూసి, విసిగి, వేసారి తిరిగి వచ్చాను ఇంటికి. నేను వ్రాసిన వుత్తరం ఇంట్లో అప్పటికి ఇంకా ఎవరూ చూడకపోవటం మంచి దయింది."

నందనరావు పెదవి విప్పలేదు.

"నువ్వంటేనే నాకసహ్యం. ఐ హేట్ యు."

లైట్లు ఆరిపోయాయి. మళ్లీ కథ తెర



'వంచన'

మల్లాది వెంకటకృష్ణమూర్తి

మీద ప్రాణం పోసుకోవటం ఆరంభించింది పంచ రంగుల్లో.

హీరోయిన్ తన ప్రియుడి కోసం వెదికి వెదికి వేసారి, ఓ చోట రైల్లో కంపార్ట్‌మెంట్‌లో ఏడుపుని ఆపుకోలేక పోతుంది, అప్పటికే తన ప్రియుడికి పెళ్లయిపోయిందన్న సంగతి తెలిసి.

"చెప్పాగా. మొగాళ్ళంతా ఇంతే ప్రపంచంలో ఏ చోట వున్నా" అన్నది పారిజాతం.

నందనరావు మాట్లాడలేదు.

సినిమా అయిపోయింది. జనం అంతా వెళ్లిపోయి, థియేటర్ ఖాళీ అయిపోయింది. నిశ్శబ్దంగా వున్న ఆ థియేటర్లో ఇద్దరూ అలానే కూర్చున్నారు కొన్ని క్షణాలు.

"కదులు" అన్నది పారిజాతం.

"దేనికి నీ కళ్లలో నీళ్ళు?" అడిగాడు నందనరావు

"నా గుండెలో యింకా ఓ సాఫ్ట్ కార్నర్ వుంది గనుక."

ఇద్దరు థియేటర్ పనివాళ్ళు చేతిలో క్రచ్ (కుంటివాళ్ళు వుపయోగించే కర్ర)తో వచ్చి సహాయపడ్డారు నందనరావుకి. వాళ్ళ సహాయంతో లేచి నిలబడ్డ నందనరావుకి కుడికాలు తొడనుంచి లేదు.

"ఆరోజు రైలు దిగుతుండగా జరిగిందిది. నీ కారణం ఇక చెప్పక్కర్లేదు. నన్ను తప్పు అంచనా వేసుకుని, అందరి మొగాళ్ళలో కలిపేశావ్ నన్ను."

ఆ యిద్దరి సహాయంతో కుంటి నందనరావు నిశ్శబ్దంగా, మళ్ళీ వెనక్కి తిరిగి చూడకుండా, బయటకి నడిచాడు. నివ్వెరపోయి చూస్తూండిపోయింది పారిజాతం.

బయటకి వచ్చేసరికే, నందనరావు రిక్షాలో కూర్చుని, కుడిచేత్తో పెడల్ త్రిప్పుతూ అప్పటికే గేటు దాటుతున్నాడు.

కారు హారన్ విని వెళ్ళి తలుపు తెరచుకుని కూర్చుంది పారిజాతం, పార్కింగ్ లాట్‌లో ఆగివున్న కారులో.

"ఆలస్యమయిందేం మమ్మీ ? మేం వచ్చి చాలా సేపయింది." అడిగాడు పారిజాతాన్ని అయిదేళ్ళ కొడుకు.

"ఎలావుంది సినిమా ?" అడిగాడు పారిజాతం భర్త.

"డాక్టర్ ఏమన్నాడు ?" ఆత్రుతగా అడిగింది.

చిన్నగా నిట్టూర్చి అన్నాడు పారిజాతం భర్త.

"పక్షవాతంతో కాళ్ళు పడిపోయిన మనిషిని పెళ్ళి చేసుకున్న పిచ్చిదాన్ని నిన్నొక్కతనే చూసాను పారిజాతం. నీ ఆరాటంతప్ప భగవంతుడి ఆశీర్వచనం లేదు నాకీ జన్మలో. ఇక రావని."

డ్రయివర్ కారుని బయటకు పోనించి, దగ్గిరలోనే వున్న ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఆపాడు కారుని. పారిజాతం కారుకి కొంచెం ముందు ఆగివున్న నందనరావు హేండ్ పెడల్ రిక్షాని, నందనరావుని చూసి అనుకుంది మనసులో.

"దేముడు సిగ్నల్ ఇవ్వటానికి ఇష్టపడలేదు మా విషయంలో. నేనుకాదు తప్పు అంచనా వేసుకుంది."

* సినిమా విశేషాలు *

తీర్పు

విశ్వశాంతి విశ్వేశ్వరరావు వ్రాసిన కథ యిది. దీనిని కథ అనడంకన్నా జరుగుతున్న సంఘటనల హారం అనడం వుచితం. ఈ చిత్రానికి ఆయనే దర్శకుడు. మైసూరు ప్రీమియర్ స్టుడియోలో "తీర్పు" పూర్తయింది. సమాజ వికాసాన్ని కాంక్షించే యితివృత్తం వుండడంవల్ల దీనిని ప్రయోజనాత్మకం అనడం న్యాయం.

కొత్తవాళ్ళ ప్రతాపం

"తీర్పు" చిత్రంలో ముఖ్య పాత్రలను పోషించిన వాళ్ళందరూ కొత్తవాళ్ళే. వాళ్ళ పేర్లు : సురేష్‌కుమార్, మనోరంజన్, కృష్ణాజీ, సంగీతా, సుజాతాభాగత్, బాలానందం విశ్వేశ్వరరావు.

కొత్త వాళ్ళందరికీ విశ్వేశ్వరరావు యిచ్చిన శిక్షణ వృధా గాకుండా మేలు చేసిందని చిత్రం చూచినవాళ్ళు చెప్పారు. ఎవరికి ఎవరూ తీసిపోకుండా తమ కిచ్చిన పాత్రలలో ప్రతాపం చూపించినట్లు చెప్పారు. సహాయ భూమికలను సావిత్రి, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, ముక్కామల, రంగారావు, ఎం. పి. ప్రసాద్, శ్యామల ధరించారు.

తెలుగు చిత్రాలకు బంగారు పతకం రావడంలేదు... రాదా అన్న సందేహాన్ని వెలిబుచ్చే వాళ్లకు "తీర్పు" చిత్రం వుపశమనం కలిగించవచ్చు.

కీర్తి - కాంత - కనకం

"తీర్పు" చిత్రాన్ని నేర్పుగా చిత్రీకరించినందుకు నా అభినందనలు అందుకోండి అంటూ విశ్వేశ్వరరావు గదిలో అడుగు పెట్టాను. కాస్సేపు అందులో నటించిన కొత్తవాళ్లను గూర్చి చర్చించాము.

మీ తరువాతి పథకం ఏమిటి అని అడిగాను. "తీర్పు" చిత్రంలో పనిచేసిన వాళ్ళతోటి "కీర్తి — కాంత — కనకం" చిత్రాన్ని రంగులలో నిర్మించడానికి నిశ్చయించినట్లు చెప్పారు. తనే దర్శకత్వాన్ని చేపట్టారు.

ఈ కథను పద్మినీ రాజన్ వ్రాశారు. మాటలను, సినిమా అనువాదాన్ని శ్రీ శ్రీ, విశ్వేశ్వరరావు సమకూరుస్తారు. ఈ మూడింటికీ లొంగని మనిషి ఎవరయినా వున్నారా ? కీర్తికోసం, డబ్బుకోసం, కాంతకోసం వులలాట పడనివాళ్ళు వుండగలరా ? దీనిమీద విశ్వేశ్వరరావు స్వారస్యమయిన కథను తయారు చేశారు.

విజయనిర్మల, గుమ్మడి : చిత్రం "ధనవంతులు—గుణవంతులు"





''రాధమ్మ పెళ్లి''లో కృష్ణ, శారద



''అమ్మ మనసు''లో చలం, భారతి

సినిమా

కలర్ సినిమా స్కోప్

''కంచు కాగడా'' చిత్రాన్ని సినిమా స్కోప్ ఈస్ట్మన్ కలర్‌లో భారీ ఎత్తున నిర్మించడానికి విశ్వేశ్వరరావు నిర్ణయించారు. సినిమా స్కోపు లెన్సును కొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు చెప్పారు. ఈ చిత్రంలో ''నటరత్న'' నాయక పాత్రను పోషిస్తారు. సి. ఎస్. రావ్ దర్శకుడు.

ఎప్పుడో నిర్మించబడాల్సిన ''కంచు కాగడా'' యింతవరకు ఆగడానికి కారణం, దీనికి సినిమా స్కోప్ యోగ్యత వుండబట్టే అనిపిస్తుంది.

అక్కినేనికి యాక్సిడెంట్

పరోపకారం చెయ్యడంలో ప్రథముడిగా వుండడం అక్కినేనికి అలవాటు. అందుకే మంజులను రక్షించి, తను యాక్సిడెంటుకు గురి అయ్యాడు. ఆస్పత్రిలో చేరాడు. తనకోసం గాయపడిన నాగేశ్వరరావును ప్రతి రోజూ వెళ్ళి చూడడం, ఆయనకు పరిచర్యలు చెయ్యడం విధిగా పెట్టుకుంది. హాస్పత్రిలో యిద్దరికీ చనువు ఎక్కువైంది. పరిచయం ప్రణయానికి దారి తీసింది. ఒక రోజు ఆమె అతడి కళ్ళలోకి చూసింది. అతగాడి చూపులకు ఆగలేకపోయింది.

''అమ్మమ్మో వీడెంత పోకిరి పిల్లోడు
గుచ్చి గుచ్చి కళ్ళతోటి చంపుతాడు
దొంగ కళ్ళవాడు'' అంటూ ఏదేదో అనింది.

నీ దొంగ చూపులు, నీ టక్కరి మాటలు నాకు తెలియదనుకున్నావా అంటూ

''అన్నన్న యీ కుఱది టక్కులాడి
బులిపించి చంపుతాది మాటలాడి
మాయ మాటలాడి'' అని ఆమెను తనలో యిముడ్చుకున్నాడు. ''కట్'' అన్నారు దర్శకుడు తాతినేని రామారావు. హుషారైన యీ దృశ్యం ఫణిమాధవీ కంబైన్స్‌వారి ''దొరబాబు''లో కనిపించి, ప్రేక్షకుల్ని గిలిగింతలు పెడుతుంది. ఈ పాటను గోపీ వ్రాశాడు. సుశీల, రామకృష్ణ పాడారు. రాఘవులు సంగీత సారథి. ఈస్ట్మన్ కలర్‌లో నిర్మితమయ్యే ''దొరబాబు''ను సుబ్బారావు, ప్రసాద్ తయారు చేస్తున్నారు. మీ రాశించే రొమాంటిక్ హీరో యిందులో కనిపిస్తాడు.

మంచులో హత్తుకుపోయిన ప్రేమికులు

అంబరపు టంచులలో తేలిపోయే హిమాలయాలు దట్టమైన మంచుతో కప్పబడి యుంది. ప్రకృతంతా చలిచలిగా వున్నది. అంత శీతలంలో కూడా ఒక గుఱ్రపు రౌతు మంచుకొండ అంచులలో దిగుతూ వస్తున్నాడు. అతడికి ఎదురుదిశ నుండి ఒక అందాల అతివ అదే పని చేస్తున్నది. ఆమె మోమును చూచాడు. అయిస్‌లో పయనించే అతడు ఆమెను చూచి అయిస్ అయిపోయాడు. ఆమెను హత్తుకోవాలని అనిపించింది. మాటా మాటా పెరిగింది. ఆమెను తాకబోయాడు. ఆమె వేగంగా పరుగుతీసింది. జఱ్రున మంచుగడ్డలో జారిపోయింది. అదే అదను అనుకున్నాడు. అతడు కూడా ఆమెపైన పడ్డాడు. చలి ఆ యిద్దరినీ గిలిగింతలు పెట్టింది. ప్రణయాగ్ని జ్వాల బుసలు కొట్టింది. ఇద్దరూ పెనవేసుకున్నారు. ప్రేమ భాష్యం చెప్పుకున్నారు.

''శ్రీమద్రమారమణ గోవిందోహరి
హరిలోరంగ హరి'' అంటూ మంచుకొండలలో విహరించారు. ఈ తతంగం జగపతి పిక్చర్స్ వారి ''మంచి మనుషులు'' వర్ణ చిత్రంలో కనిపిస్తుంది. ఈ ప్రణయ ఘట్టం కాశ్మీరులో చిత్రీకరించబడింది. ప్రేయసీ ప్రియులుగా మంజుల, శోభన్ నటించారు. ఈ చిత్రానికి వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకుడు. ఛాయాగ్రహణాన్ని వెంకటరత్నం చేపట్టు, ఆ శాఖ ఎంత ప్రకాశిస్తుందో వేరే చెప్పాలా? కాశ్మీరు, సిమ్లా అవుట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణకు మాత్రం రెండున్నర లక్షలు దాటినట్టు నిర్మాత రాజేంద్రప్రసాద్ చెప్పారు.

''ఓ సీత కథ''లో రోజారమణి



మంచి రోజు

స్త్రీకి మంచిరోజు ఏదయ్యా అంటే ''పెళ్లి రోజు'' ఒక్కటే అంటారు. ''పెళ్లిరోజు'' చిత్రాన్ని అందించిన ఎస్. ఎస్. శ్రీరామ్ ఈసారి ''మంచిరోజు'' సినిమాను నిర్మిస్తున్నారు. కథను పి. బి. ఎస్. వ్రాయడం జరిగింది. ఈ చిత్రానికి శ్రీరామ్ దర్శకత్వాన్ని చేపట్టాడు. సంగీత శాస్త్రంలో అపార పాండిత్యం వున్న యితడే సంగీత దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నాడు.

ఇటీవల జెమినీ రికార్డింగ్ థియేటర్లో మూడు పాటలను రికార్డ్ చేశారు. ఒక పాటను పి. బి. శ్రీనివాస్. రెండింటిని జానకి పాడారు.

చాలాకాలంగా పి. బి. ఎస్. తెలుగు పాటను పాడలేదు. ఆయనే వ్రాసి పాడిన పాటను విన్నాను. వాయిస్‌లో ఏదో కొత్తదనం వున్న తియ్యదనం ధ్వనించింది. బుజ్జి బుజ్జి పాపాయి తరువాత పి. బి. ఎస్. పాడిన మధురమైన పాటగా నాకు అనిపించింది.

''చెప్పాలనివుంది
చెప్పేదెలా'' అన్నదే ఆయన పాడిన పాట.

''మంచిరోజు'' చిత్రానికి అప్పలాచార్య మాటలను, పాటలను వ్రాశారు. ఈ చిత్రానికి బి. హరి

నారాయణ కూర్పును, పాట, ఛాయను నిర్వహిస్తున్నారు. ముఖ్య పాత్రలను కృష్ణంరాజా, జమున, పద్మనాభం, గీతాంజలి, బాలకృష్ణ పోషిస్తున్నారు. శ్రీరామ్ నిర్మాత అయితే, బి. రామకోటేశ్వరరావు, కె. వెంకటరత్నం సహ నిర్మాతలు.

గాయత్రి వృత్తం

ప్రముఖ నేపథ్య గాయకుడు పి. బి. శ్రీనివాస్ సృష్టించిన విచిత్ర వృత్తం యిది. ఆరక్షరాల కళాగణాలతో ఏ పేరుతోనయినా ఒక వృత్తాన్ని వ్రాయొచ్చు అనేడి కొత్త విధానాన్ని కనిపెట్టాడు పి. బి. ఎస్.

సముద్రం గూర్చి వ్రాయవలసివస్తే సముద్ర వృత్తం అని, సూర్యుడిపై వ్రాయాలంటే సూర్య వృత్తం అని వ్రాయడానికి అనువుగా, సులువుగా వుండే పద్ధతిని యితగాడు పరిశోధించి నెగ్గాడు. ఛందశ్శాస్త్రంలో వృత్త వేదాంతాన్ని సరిక్రొత్త ప్రయోగం అని పేర్కొనవచ్చు. ఇలాంటివన్నీ యితని బుర్రలో వున్నాయనుకున్నారేమో, అందుకనే "పుంభావ సరస్వతి" బిరుదును యితనికి ప్రదానం చేశారు.


రోజా ధరించే గుడ్డి పాత్ర

బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్ తలపెట్టిన "ఎవరికివారే యమునాతీరే" చిత్రంలో గుడ్డిపిల్ల పాత్రను చంద్రకళ పోషిస్తున్నట్టు, దర్శకుడు నారాయణరావు చెప్పగ వ్రాశాను. ఇప్పుడా వేషాన్ని రోజారమణి వేస్తున్నట్టు తెలుసుకున్నాను. ఈ చిత్రంలో రాజబాబు ముఖ్య నటుడు. కథకూడా అతనిదే. మాటలను దాసరి, సంగీతాన్ని చక్రవర్తి సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి దిడ్డి కుమార్ నిర్మాత. జూన్ ఒకటినుండి షూటింగు. మాయా ప్రపంచంలో ఎవరిని నమ్మాలో, ఎవరిని కూడదో అనేడి అంశంపై అల్లబడిన కథ యిది.

రాధ - శారద - రాధ

"రాధమ్మ పెళ్లి" చిత్రంలో అమ్మమ్మ, అమ్మగా, అమ్మాయిగా శారద నటించింది. ఒక స్త్రీ జీవితంలో కోరుకునే వరాలు రెండు. ఒకటి పచ్చని సంసారం. రెండు చక్కటి సంతానం. తన పసుపుకుంకుమ బాగుండాలని, తన భర్త దీర్ఘాయుస్సుతో వుండాలని కోరుకుంటుంది. అలాగే తన కడుపు పండి మంచి సంతానం కలగాలని, ఆ సంతానం, తన్ను, తన భర్తను వుద్ధరించాలని ఆశిస్తుంది.

తనకు గాకపోయినా, తన కుమార్తెకయినా సుఖము, సంతోషం మిగులుతాయి అని రాధ అనుకుంది. తను బాధపడినా, తన కూతురు సంతోషపడాలని శారద కోరుకుంది. కోరుకున్న విధంగా రాధమ్మ పెళ్లి మంచివాడితో జరిగింది. తన పాప ఆనందంగా వుందనుకుని శారద మురిసిపోయింది. ఒకరోజు తన కుమార్తె రాధమ్మను చూడడానికి అల్లుడింటికి వచ్చింది. తన కళ్లను తనే నమ్మలేకపోయింది రాధమ్మ పడుతున్న ఆవేదనను, ఆందోళనను చూచి దేవుడిమీద తిరగబడింది. ఇదేమి న్యాయమయ్యా అని విరుచుకుపడింది. ఇలాంటి సంఘర్షణలకు లోనైన మూడు పాత్రలను శారద


"కృష్ణవేణి"లో

ఎంత చక్కగా చేసినదో "రాధమ్మ పెళ్లి" చూడబోయే మీకు అర్థమవుతుంది. ఆమె నట జీవితంలో కొత్త రికార్డును ఈ చిత్రం సృష్టించవచ్చు. దాసరి నారాయణరావు సృష్టించిన యీ చిత్రాన్ని మావుళ్లయ్య, రామతారకం నిర్మించారు.

కృష్ణవేణి ఎంతపని చేసింది?

గోపీకృష్ణా మూవీస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన "కృష్ణవేణి" చిత్రాన్ని చూచిన తరువాత నాకు అనిపించింది ఒక్కటే. వాణిశ్రీని యిప్పట్లో ఎవరూ అధిగమించలేరు అన్న నిజం అర్థమైంది. కృష్ణవేణికోసం వాణిశ్రీ పుట్టినదా లేక వాణిశ్రీని దృష్టిలో పెట్టుకుని కృష్ణవేణి సృష్టించబడినదా అనిపించింది.

నిర్మాత గోపీ ఒక వింత విషయాన్ని వెల్లడించారు. అదేమిటన.

పిచ్చిపట్టిన కృష్ణవేణి పాత్ర ప్రభావం వాణిశ్రీని ఎంతదూరం తీసికెళ్లిందంటే, అయిదారు రోజులు యింట్లోకూడా అదేవిధంగా ప్రవర్తించి, అందరినీ ఆందోళనపరిచి కలవరపెట్టిందట. సెట్లో కూడా షూటింగు లేని సమయంలో అదే ప్రభావం ఆమెపై పనిచేసిందట. నిర్మాత, దర్శకుడు, యితర సాంకేతిక వర్గీయులు భయభ్రాంతిచెందారట.

"కృష్ణవేణి" పాత్రలో వాణిశ్రీ లీనమైన

నిజం సినిమా చూచే ప్రేక్షకులుకూడా ఒప్పుకుంటారు.

"కృష్ణవేణి" భర్తగా కృష్ణంరాజు అందంగా అగుపించి, ఎంతో హుందాగా నటించారు. హాస్యానికి రాజబాబు, రమాప్రభ సొగసు తెచ్చారు. గుమ్మడి, అంజలీదేవి, పండరీబాయి, నిర్మల ముఖ్య పాత్రలను పోషించారు. చెలసాని గోపీకి ధనలక్ష్మిని, మధుసూదనరావుకు కీర్తిలక్ష్మిని తెచ్చే చిత్రమే "కృష్ణవేణి."

చలం వెంటబడిన భారతి

చలం మూతి ముడుచుకుని కూర్చున్నాడు. ఏకాంతంగా కూమని దీర్ఘంగా ఆలోచిస్తున్న అతనిని

"పల్లెపడుచు"లో




"మంచి మనుషులు"లో ఒక దృశ్యం

భారతి సమీపించింది. ఆడది సమీపిస్తే వూరు కుంటుందా ? పైగా ప్రియుడాయె. అతనిని తన అల్లరి చేష్టలతో వుడికించింది. కానీ అతడు కదల డాయె. పలుకడాయె.

"ఏమిటమ్మా అంత కోపం
ఎవరిమీద ? ఎందుకోసం" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

ఆమె పెట్టే యిబ్బందిని తట్టుకోలేక పోయాడు. అమ్మా, నిన్నే, నన్ను ఎందుకు వేధి స్తున్నావు.

"నా వెంట పడ్డావు, ఇది యేం ధర్మం
నన్నొదిలి పెడితే నీకో దణ్ణం" అంటూ దవ్వుడుతీశాడు. "కట్" అన్నారు దర్శకుడు కె. విశ్వనాథ్. ఈ గమ్మత్తయిన ఘట్టం జి. వి. ఎస్. రాజు నిర్మించిన "అమ్మ మనసు"లో కనిపిస్తుంది. ఈ పాటను డాక్టర్ నారాయణరెడ్డి వ్రాయ, మహాదేవన్ సారధ్యంలో సుశీల, బాలు పాడారు.

"అమ్మ మనసు" కథను దర్శకుడే వ్రాశారు. మాటలను డి. వి. నరసరాజు రచించారు. ప్రధాన పాత్రలను జయంతి, శుభ, కె. విజయ, సత్య నారాయణ పోషించారు.

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

"తాత-మనవడు" తీసిన తరువాత నిర్మాత రాఘవ వేల్యూ పెరిగింది. "సంసారం-సాగరం" వచ్చిన తరువాత బ్యానర్‌కి విలువ హెచ్చింది. ఇప్పుడు రాఘవ బాధ్యత ఎక్కువైంది.

గత వారం రాఘవను కలిశాను. అప్పుడు ఆయనతో రాజశ్రీ, రమేష్‌నాయుడు కూర్చుని, కథపై చర్చ జరుపుతున్నారు. నేనుకూడా వాళ్లలో ఒకణ్నయ్యాను. కథను విన్నాను.

చదువుకు, సంస్కారానికి సంబంధం వున్నదా? చదివిన వాళ్లందరూ సంస్కారవంతు లవుతున్నారా? సంస్కారిగా వుండే వాళ్లందరూ చదివినవాళ్లేనా ?

సినిమా

ఈ సమస్యపై రాజశ్రీ అల్లిన కథను తన మూడవ చిత్రంగా, ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్నారు, ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత. ఈ చిత్రానికి అయిదు బాధ్యతలను రాజశ్రీ స్వీకరించాడు. [కథ, మాటలు, పాటలు, సినిమా అనువాదం + దర్శకత్వం.]

హీరోగా రంగనాథ్

"చందన" హీరో రంగనాథ్‌కి బలే ఛాన్సు తగిలింది. రాజశ్రీ కథలో యితడి పాత్ర విశిష్ట మైనదిగా వున్నది. బాగా చేశాడో... పెద్ద లిస్టులో చేరుతాడు. ముఖ్య పాత్రలను గుమ్మడి, సత్య నారాయణ, రావు గోపాలరావు, గిరిబాబు, శుభ పోషిస్తున్నారు. కథానాయికగా కొత్తమ్మాయి నటి స్తున్నది. పేరు వచ్చే వారం చెపుతాను. పాఠకులకు పరిచయం చేస్తాను.

తానీషాను మెప్పించిన జానకి

గోలుకొండ ప్రభువు తానీషా తన కళా మండ పంలో కొలువుదీరి యున్నాడు. అతణ్ణి జానకి తన గానసుధామృతముతో మంత్రముగ్ధుణ్ణి చేసింది. అతడు వహ్వా అన్నాడు. సభాభవనం సరస్వతీ నిలయమై, సంగీత సముద్రమై పొంగిపొర్లింది.

తానీషా నవాబును అంతగా ఆకట్టుకున్న పాటను కొంతయినా పాఠకలోకం తెలుసుకోకపోతే ఎలా ?

"ఏలేది గోలుకొండ
ఎగిరేది తెలుగు జెండా
లేదు లేదు నీకు సాటి నవాబు
లేనే లేదు నీ మాటకు జవాబు" అనేది ఈ కవాలీని మాలకొండయ్య, ఐ. ఎ. ఎస్. వ్రాయ, మాస్టర్ వేణు మధుర మధుర మనిపించే సంగీతాన్ని సమకూర్చారు.

ఈ పాటను, తోట రామమోహనరావు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "భద్రాచల రామచంద్ర వైభవము" చిత్రంలో చూడొచ్చు. దీనికి దర్శకుడు కూడా ఆయనే.

1950 లో వెండితెరను ప్రవేశించిన రామమోహనరావును, 1974 లో భద్రాద్రి రాముడు కరుణించుగాక !



"అనగా అనగా ఒక తండ్రి"లో ఒక సన్నివేశం


రాకుమార్తెకు తగిన ఫేస్ క్రీమ్
అఫ్ గాన్ స్నో
ఒక మహారాణిలా ఈ స్నో మీకు ఒప్పారును. ఇందులోని అమూల్యమైన పదార్థములు మిమ్ములను ఆకర్షణీయముగా మార్చి, ఒక మహారాణిలా అనిపించేటట్లు చేయగలదు.

సినిమా

జులై ఆరున రాధమ్మ పెళ్లి

శ్రీ లక్ష్మీ నరసింహా ప్రొడక్షన్స్ నిర్మించిన "రాధమ్మ పెళ్లి" చిత్రం జులై ఆరున విడుదలవుతుంది అని నిర్మాత మావుళ్లయ్య చెప్పారు. ఇందులో శారద త్రిపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రానికి దాసరి నారాయణరావు కథకుడు + దర్శకుడు.

ఆవుతో ఇంటర్వ్యూ

గత వారం నేను వీనస్ స్టుడియోకి వెళ్లాను. ఆరోజు మమతా కంబైన్స్ వారి "పల్లెపడుచు" షూటింగు జరుగుతూవుంది. చూద్దామని సెట్లోకి వెళ్లాను. ఒక దృశ్యం నన్ను ఆశ్చర్యచకితుడ్ని చేసింది. అదేమిటంటే.

ఆవు గుడిని ప్రదక్షిణంచేసి, కొబ్బరికాయ కొట్టడమే. ఆవును సమీపించాను. నేను కొన్ని ప్రశ్నలు వేస్తాను. సమాధానం యిస్తావా అని అడిగాను. ఆమె తల వూపింది.

ప్ర : నీ పేరు ?

జ : లక్ష్మి.

ప్ర : నీకు నేస్తం ఎవరైనా వున్నారా ?

జ : ఇప్పుడు నన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నది శారద మాత్రమే. గత ఏడు జయభాదురి, ప్రమీల నాకు ఆప్తమిత్రులుగా వుండేవారు.

ప్రకాశ పరిచయం

ప్ర : సినిమారంగంలోకి ఎలా వచ్చావు ?

జ : నిర్మాత చిన్నప్పదేవర్ ద్వారా పరిచయం అయ్యాను. ఆయన నన్ను హిందీ, తమిళ ప్రేక్షకులకు చూపించారు. ఇప్పుడు తెలుగువాళ్లతో స్నేహం చేసే అవకాశాన్ని నిర్మాత వాశిరాజు ప్రకాశం కలిగించారు.

ప్ర : నువ్వు చేసిన వింతను పాఠకులకు తెలుపగలవా ?

జ : నేను పరమభక్తురాలిని. ప్రతిరోజూ కోవెలను ప్రదక్షిణం చేస్తాను. కర్పూరం వెలిగించి, టెంకాయ కొడతాను. నా స్నేహితురాలు శారదను కనిపెట్టుకుని యుంటాను.

ఒకరోజు ఏం జరిగిందో తెలుసా. నా శారదను ఎవరో దుర్మార్గులు ఎత్తుకువెళ్లారు. వాళ్లను వెంటాడి, అక్కడవున్న కుక్కను చంపి, మనుషులను కొరికి వాళ్ల బారినుండి శారదను రక్షించాను.

మరొకరోజు రైలు ఆపి ప్రాణాలు కాపాడాను. పాముతో పోట్లాడి ఒక పసి బాలుడ్ని వాళ్ల తల్లిదండ్రులకు అప్పగించాను.

లక్షల విలువ !

ప్ర : నీ వెల ఎంత ?

జ ; హిందీలో యాభై లక్షలు. తమిళంలో యిరవై లక్షలు. తెలుగులో నా ఖరీదు ఎంతో సినిమా చూచే ప్రేక్షకులమీద ఆధారపడి వుంది.

ఆవు మాట్లాడుతుందా అనెడి సంశయం పాఠకులకు వుండొచ్చు. ఆమెకు భాష రాకపోవచ్చుగాని అడిగినవాటికి అవునంటే తలూపడం, కాదంటే అరవడం చేసి సందేహాలను నివృత్తి చేసింది.

—శ్రీనివాస్

బంగారు కలలు

(23వ పేజీ తరువాయి)

తీసుకువెళ్తానుగానీ, వూరికేమాత్రం వెళ్లను ! మర్యాదగా నడుస్తావా లేదా ?' శేషగిరి జేబులో నుంచి తళతళా మెరిసే చాకు తీసాడు.

సరోజ దాన్ని చూడగానే కెవ్వుమని అరిచింది.

'దెబ్బకు దెయ్యం దిగుతుంది అంటారు ! చూస్తావా ఈ శేషగిరి తడాఖా !'

సరోజ ఏడుస్తూ చేతులు జోడించింది.

'నన్నెందుకిలా వెంటాడ్తావు ? నీకు పుణ్యం వుంటుంది ! నా బ్రతుకు బ్రతకనీయ్ ! నన్ను వదిలేసేయ్ !'

'అదుగో ! అమాటే వద్దన్నాను ! నిన్ను వదలను. వదలను ! నువ్వు నా బంగారుబాతువి ! నీమూలంగా నాకు బోలెడు డబ్బు వస్తుంది ! నడు. ఊ !'

'నేను రాను !' సరోజ పెనుగులాడి అతని చేతిలోనుంచి తప్పించుకుని పారిపోయింది.

శేషగిరి వెంటపడ్డాడు. చివరకి సరోజని పట్టుకుని, చాకు పీకల దగ్గరగా తెచ్చాడు.

సరోజ పెద్దగా ఆర్తనాదంచేస్తూ, కళ్లు మూసుకుంది !

ఆ క్షణంలో తన ప్రాణం పోయిందనే అనుకుంది.

కానీ మరుక్షణంలో శేషగిరి ఆర్తనాదం చేసాడు.

సరోజ తేరుకుని కళ్లు తెరిచింది.

శేషగిరి చేతుల పట్టు సడలింది ! సరోజ వెర్రిగా చూస్తోది అతన్నే !

అతను నేలమీద ఒరిగి, సరోజ చూస్తుండగానే బాధతో విలవిలలాడి సరోజ కాళ్ల దగ్గర చుట్టలా పడిపోయాడు.

సరోజ మతిపోయినదానిలా నిలబడింది ! మెల్లిగా స్పృహవచ్చిన దానిలా, కోలుకున్న సరోజ పక్కకు తిరిగేసరికి, ఎదురుగా, దూరంగా రవి నిలబడివున్నాడు ! అతని చేతిలో పిస్టలు వుంది !

సరోజ కళ్లు వెడల్పు అయినాయి ! అతని చేతిలో పిస్టలుని, క్రిందపడిన శేషగిరినీ అయోమయంగా, మార్చి మార్చి చూసింది. తర్వాత, భయంతో కంపిస్తున్నదానిలా, 'రవీ ! ఎంత పని చేసావు !' అంది.

'ఇంతకంటే మార్గం లేకపోయింది సరోజా !' అన్నాడతను.

సరోజ శిలాప్రతిమలా నిలబడిపోయింది.

55

'నేను నమ్మను డాడీ ! రవి యీ హత్య చేసి వుండడు ! నో ! నో ! నో !' జ్యోతి యీ వార్త వినగానే పిచ్చిదానిలా అయింది.

'హత్య చేసానని అతనే స్వయంగా ఒప్పుకున్నాడుటమ్మా !'

'అబద్ధం ! ఇందులో ఏదో వుంది ! శేషగిరిని హత్య చేయాల్సిన అవసరం రవి కేమాత్రం లేదు !'

'అయ్యో పిచ్చిపిల్లా ! ఆడవాళ్ల తగాదాలలో, మహా మహా సామ్రాజ్యాలే సర్వ నాశనం అయిన సంఘటనలు వున్నాయి ! యీ హత్య ఒక లెఖ్ఖా ! రవికి – శేషగిరికీ మధ్య సరోజ వున్నదన్న సంగతి మర్చిపోకు ! యీర్ష్యా ద్వేషాలు కావచ్చు !'

'నువ్వు కలిపించుకుంటే అంతా బైట పడుతుంది డాడీ ! ప్లీజ్ !'

'నా వల్ల కాదమ్మా ! రేపు అతను నిర్దోషి కాదని ఋజువు అయితే అది నీ భవిష్యత్తుకి దెబ్బ ! మనం దూరంగా వుండటమే మంచిది !' ఆయన క్లబ్‌కి వెళ్లిపోయారు.

ఆమెకి పిచ్చెక్కినట్టుగా వుంది ! గబగబా వెళ్లి ప్రసాద్‌కి ఫోన్ చేసింది.

'హలో ప్రసాద్‌గారేనా ?'

'అవును జ్యోతీ !'

'ఏమిటండీ యీ ఘోరం ?'

'అదే నాకూ అర్థం గావటంలేదు జ్యోతీ !'

'రవి యిప్పుడు ఎక్కడ వున్నాడు ?'

'అరెస్ట్ అయాడు. జైలులో వున్నాడు.'

'మీరు – మీరు – రవి చేసాడనే నమ్ముతున్నారా ?'

'నేను నమ్మటంలేదు జ్యోతీ ! నేనే కాదు ! రవిని తెలిసిన ఎవరూ నమ్మలేరు !'

జ్యోతీ నిట్టూరుస్తూ ఫోన్ పెట్టేసరికి, వేణు వచ్చాడు.

'జ్యోతి ! నాకేం పాలుపోవటం లేదు ! నేను కేసు వుపసంహరించుకుంటే, అన్ని బాధలూ తొలుగుతాయని అనుకుంటుంటే, యీ బెడద వచ్చింది ! నా కంతా అయోమయంగా వుంది !'

'వేణూ ! ఒక్కసారి మీ అన్నయ్య దగ్గరకి వెళదామా ?'

'ఉహూ ! ప్రయోజనం లేదు ! నేను యిప్పుడు అక్కడి నుంచే వస్తున్నాను ! వాడు మరీ రాయిలా అయాడు ! అసలు దీని కంతటకీ కారణం నేనే జ్యోతీ ! నేనే !'

'బాధపడకు వేణూ ! మన చేతుల్లో ఏముంది కనక !' జ్యోతి అతన్ని ఓదార్చింది.

[ఇంకా ఉంది]

మా బాల్కనీలో ఆరెయ్యటానికి తగిలించిన బుష్ కోటు గాలికి ఎగిరి కింద నడిచి వెడుతున్న ఒకాయన తలమీదవాలింది. దానిని చేతుల్లోకి తీసుకుని, పరీక్షించి తలెత్తి మావంక చూస్తూ ఆయన అడిగాడు : "మరి పాంట్ ఏదీ ?"

(గత సంచిక తరువాయి)

5

ఈసారి కొడుకు ప్రవర్తనతో, ఏమంటాడో అని — లోపల కొంచెం బెరుగ్గానే ఉన్న శేషమ్మగారు కూడ, అత్తగారిమాటలతో కొండంత ధైర్యం తెచ్చుకుని, "అవును మరి. అయిన సంబంధం. మామయ్యకి కూడ బోలెడు డబ్బుంది. ఏలోటూ చెయ్యకుండా, అన్నీ సవ్యంగా జరుపుతాడు" అంది.

మధు నవ్వాడు.

"డబ్బు ఒక్కటుంటేచాలా ? మరింకేం అక్కర్లేదా ?" అన్నాడు.

శేషమ్మగారు భర్తముఖంవైపు చూసింది.

"నువ్వేం తొందరపడకు అన్నాట్టుగా, ఆయన భార్యను, కళ్లతోటే వారించి, "అలా అని ఎవరన్నారు?— పిల్ల బి. ఏ. చదివిందిగా" అన్నారు కొడుకుతో.

"బి. ఏ. !!!" అదోలా నవ్వాడు మధు.

"మనవైపు బి. ఏ. అంటే, అందులోనూ యిలాంటి చిన్నఊళ్లలో చదివిందీ అంటే, యింక చెప్పినట్టే. ఛళాయించి, పట్టుమని పది యింగ్లీషుముక్కలు మాట్లాడలేరు.

నేనుండేది పెద్దసిటీలో. అక్కడ అనేక భాషలు మాట్లాడేవారుంటారు. అందులోనూ నేనుచేసేది పెద్దఉద్యోగం కూడ. ఎంతసేపూ పెద్ద పెద్దవాళ్లతో తిరుగుతూంటాను. నాభార్య, నలుగురితోటీ, చకచకా యింగ్లీషు మాట్లాడేదిగా ఉండాలిగాని, ఏదో మారుమూల ఊళ్లో బి.ఏ. అయిందనిపించిన పిల్లతో ఎలా ?"

"నాలుగురోజులు అలవాటైతే సరి. అదే మహచక్కగా వస్తుంది. ఏం?—మీ మామయ్యగారి సీతకేమొచ్చింది? నిన్నా మొన్నటి దాకా, నువ్వు దానివెనుక పడినవాడివికాదూ ?" తక్షణ సమాధానం చెప్పింది ముసలావిడ.

"అప్పటిసంగతి వేరు. వృక్షాల్లేని చోట, ఆముదంచెట్టే మహావృక్షమట. కూపస్థ మండూకంలా ఇదే ప్రపంచం అనుకున్నాం"

"అంటే ? ?"

"—సీత అందం తక్కువా ?" ఈసారి కోపంగా అడిగింది, శేషమ్మగారు.

"అందం ?" అదోలా చూశాడు మధు.

"ఒకసారి ఢిల్లీవచ్చి, అక్కడి అమ్మాయిలను చూడు — తెల్లగా పాలల్లా ఉంటారు.

సీరియల్



రెండు పువ్వులు

— రాధారామవ్ —

అప్పుడింక, నీ అన్నగారి అమ్మాయి అందం గురించి పొగడ్డం మానేస్తావింక."

ఆవిడ కోపంతో సహనం కోల్పోయింది. "ఇదన్నమాట సంగతి. వచ్చినప్పట్నుంచీ నీ తీరు చూస్తూనే ఉన్నా. పైపై మెరుగులు చూసి మోసపోకు. నిజం చెప్పాలీ అంటే, సీత కాలిగోటికూ్కాడ పోలవు."

"నువ్వూరుకో" అంటూ దశరథరామయ్యగారు, భార్యను మందలించి, "అవేంమాటలు మధూ. చిన్నప్పట్నుంచీ అనుకుంటున్న సంబంధం. ఇప్పుడు కాదంటే మామయ్య బాధపడడూ ?" అన్నాడు నచ్చచెప్పే ధోరణిలో.

"బాధెందుకూ? చదువుకుంది. డబ్బుంది. అందకుంది. నాకు మించిన వాళ్లే వస్తారులే" అన్నాడు పెంకెగా.

"అర్థంలేని మాటలు మాట్లాడకు. ఎవరి సంస్కృతి సంప్రదాయాలు వాళ్లవి. ఎక్కడి శీతోష్ణస్థితులనుబట్టి, అక్కడి మనుష్యులుంటారు. నువ్విప్పుడు ఎవర్నయితే తెల్లగా ఉంటారని పొగుడుతున్నావో, వాళ్లనీ, నల్లవాళ్లనే అన్నారు, ఆనాడు ఇంగ్లీషువాళ్లు. దానికేమంటావు ?" — మధు మౌనంగానే ఉండిపోయాడు.

తండ్రి ఎన్నివిధాల చెప్పినా "ఇన్నాళ్లూ మీరు చెప్పినట్టల్లా విన్నాను. ఇది నా జీవిత సమస్య. ఇందులో మరొకరి ప్రమేయం ఉండటానికి వీల్లేదు. మీరు పదేళ్లు బతికే. పదిహేనేళ్లు బతికె. మీ కోసం, ముందున్న నా నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకోలేను. ఈ విషయంలో నన్నింక ఒత్తిడి చేయొద్దు" అంటూ తెగేసి చెప్పేశాడు, ఆఖరికి.

హఠాత్తుగా, ఉన్నట్టేఉండి, వెళ్లిపోతోన్నట్టుగా చెప్పాడు యింట్లో.

"అదేమిటి ? నెల్లాళ్లు శలవు పెట్టి వచ్చానన్నావుగా ?" అన్నాడు తండ్రి.

"నాకిక్కడేం తోచడంలేదు." అంటూ పెట్టె సర్దుకోడం మొదలు పెట్టాడు — ఏడాదిపైగా, మరో రకం జీవితానికి, అలవాటు పడ్డాడేమో, యిక్కడ ఉండడాన్కి యిబ్బందిగా ఫీలవుతున్నాడు మధు.

దానికితోడు, వాళ్ల మనసులకి కష్టం కల్గించే మాట — తన మనస్సులో ఉన్నదాన్ని నిష్కర్షగా వారికి చెప్పేసిం తర్వాత యింక అక్కడ ఉండడం అంటే ముళ్లమీద ఉన్నట్టే ఉంది మధుకి. ముభావంగా ఉంటోన్న అందరితోటీ, ఎంతకని తప్పించుకు తిరగలడు ?

"అద్దాలనాడు బిడ్డలుగాని, గెడ్డాలొచ్చాక కాదు." అంటూ గొణుక్కుంటూనే, ముసలమ్మగారు పచ్చళ్లన్నీ సీసాల్లోకి సర్దుతోంది — మనవడికోసం.

తల్లిఅన్న గౌరవమైనా లేకుండా, తన మాట లెక్కపెట్టకుండా తీసి పడేశాడన్న కోపంతో, శేషమ్మగారు మౌనంగానే ఉండిపోయింది.

కొడుకొచ్చి చెప్పినప్పుడు కూడ, "నీ యిష్టం. మధ్య నాదేముంది ?" అంటూ అక్కడ్నించి వెళ్లిపోయింది.

అనుకున్నా, ఆడుకున్నా పేగు బంధం

పేగుబంధమే. ఆ సంబంధం ఎక్కడికి పోతుంది ? కొడుకు కొడుకు కాకపోదుగదా?

ఎంత బెట్టుగా ఉందామనుకున్నా, శేషమ్మగార్కి మాటి మాటికి కన్నీళ్లు సంతతాపాతంగా కారిపోతూనే ఉన్నాయి.

కొడుకు సామాన్లు సర్దుకుంటున్నంత సేపూ, స్థిమితం లేకుండానే కొట్టుకుపోయింది.

''చూశారా ? అది వాడి స్వవిషయమట. అందులో మన ప్రమేయం లేదట — నవ మాసాలూ మోసి, కనడం వరకేనా మన ప్రమేయం ?

వాడి మంచిచెడ్డలు చూడాల్సిన హక్కు తల్లిదండ్రులుగా మనకు లేదూ ? వాడిమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాను. కళ్లలో ఒత్తులేసుకు పెంచి పెద్దచేశామే. మనల్ని ఒక్కమాటతో ఎంత తేలిగ్గా కొట్టిపారేశాడు.

మనం పదేళ్లు బ్రతుకుతామట; పది హేనేళ్లు బ్రతుకుతామట. అందుకోసమని తన నూరేళ్ల జీవితాన్ని పాడుజేసుకుంటానా ?'' అనడిగాడు.

అంతమాట అనేయడానికి ఎలా నోరొచ్చిందండీ. జన్మ యిచ్చిన తల్లిదండ్రులమే. ఎంతయిదిగా తీసిపారేశాడు.మీదపడ్డ పురుగుని విదిలించి పారేసినట్టు విదిలించి పారేశాడు'' అంటూ ఆవేదన పడిపోయింది.

ఎందుకో, ఆవిడకి పదే పదే, మళ్లీ యీసారి విడిచిపెడితే, కొడుకు తనకు దక్కడన్న భయం నిమిష నిమిషానికీ ఎక్కువై పోతోంది.

తనమాట కొడుకు ఎలాగా వినడు. ఏ అజ్ఞాతశక్తో వచ్చి, ఈ ప్రయాణం ఆపు చెయించేసి కొడుకు శాశ్వతంగా తమ దగ్గరుండిపోయేలా చేస్తే బాగుండును అనుకుంటూ ఆ కనబడని దేవుళ్లకి ఎన్నిసార్లో మ్రొక్కుకుందావిడ.

తండ్రి ముభావం, తల్లి కన్నీరు, ముసలావిడ సాధింపులు, అతను వెళ్లిపోడాన్ని మరింత దోహదం చేశాయేగాని, అతని నిర్ణయాన్ని సడలింప జెయ్యలేదు. దానికి సాకుం, ఎందుకోగాని, సుషమ పదే పదే కంటిముందు మెదులుతోంది.

ఆవేళ మధు వచ్చేసేముందు, సుషమ కూడ ఎయిర్‌పోర్టు కొచ్చింది. చిలకాకుపచ్చ చీర కట్టి, డార్కు గ్రీన్ జాకెట్టు వేసింది. వీపుమీద, జాకెట్టు మధ్యగా ఉన్న కలువ రేకులాంటి ఓపెనింగులోనుంచి, సుషమ శరీరం తెల్లగా అందంగా, పాలరాతిలా మెరుస్తోంది. మెడలో ఉన్న పచ్చపూసల హారం తాలూకు పట్టుకుచ్చు, అంది మీది కొచ్చి, ఆ అమ్మాయి కదిలినప్పుడల్లా అందంగా ఊగుతోంది. బన్ పెట్టి నడినెత్తి మీదకంటే పెద్దముడి వేసింది. ఒక చేతికి పచ్చ స్టోనున్న వాచీపెట్టి, మరో చేతికి డైమండు షేపు చిన్న చిన్న అద్దాలు పూసలు పొదిగిఉన్న ఆకుపచ్చటి వెడల్పు గాజు వేసింది. వేలికొక్కడ అలాంటిదే అద్దాలున్న పెద్ద డైమండ్‌షేపు పచ్చ ఉంగరం జయపూరుది పెట్టుకుంది. పచ్చ పూసలతో చేసిన లోలక్కులు భుజాలదాకా వ్రేళ్లాడుతున్నాయి. పచ్చటి నుదుటిమీద, ఆకుపచ్చటి బొట్టు కూడ వింత అందాన్నే ఇస్తోంది.

ఆ అమ్మాయి అజంతా శిల్పంలా, నాట్య మయూరిలా హంస నడకలు నడుస్తూ, తన ప్రక్క ప్రక్కే తిరుగుతూంటే—ఆ అందాన్ని, అంతటి సౌదర్యానికి వారసురాలైన దంతపు బొమ్మలాంటి సుషమనీ, శాశ్వతంగా తన కంటిముందు అలాగే ఉంచేసుకోవాలనే కోరిక, మధులో ఉవ్వెత్తుగా లేవసాగింది.

ఇద్దరూ ఎయిర్‌పోర్టంతా ఒకసారి చుట్టొచ్చారు. పాలమ్ ఎయిర్‌పోర్ట్ పూర్వం కంటే చాలా మార్చేశారు. ఆ మార్పుచేశాక, సుషమ చూడ్డం యిదే మొదటిసారి.

''చాలా గొప్పగా తయారుచేశారు గదూ? ...నేనెప్పుడూ ప్లేన్ ఎక్కలేదు. నన్నుకూడా మీ వెంట తీసుకెళ్లిపోదురూ సౌత్ చూడాలనుంది'' అంది సుషమ.

ఆ అమ్మాయి సౌందర్యాన్ని ఆస్వాదించడంలో పూర్తిగా మునిగిపోయున్న మధుకి ఆమె మాటలేవీ తల కెక్కడంలేదు.

సుషమ ఏవో కబుర్లు చెప్తూంటే, తను ''ఊ'' కొడుతున్నాడు. అంతే. అంతకుమించి మరేమీ తెలియడంలేదు.

అంత అందాలరాశి. సౌందర్యానికి ప్రతీక అయిన అమ్మాయి ప్రక్క తను. అది కలో?; వాస్తవమో ? అతనికే అర్థం గావడంలేదు.

''మాట్లాడరేమిటీ ? — ఏమంటారు ? నన్నూ వచ్చేయమంటారా ?'' అంటూ గట్టిగా రెట్టించింది సుషమ.

పరధ్యాన్నంలో ఉన్న మధు, ''ఆ.ఏమిటీ'' అన్నాడు తడబడుతూ.

అతని నిర్లక్ష్యాన్ని మరోలా అర్థం చేసుకున్న సుషమకి ఎక్కడలేని కోపం వచ్చింది.

''మీ మనస్సిక్కడలేదు. మీ రెక్కడో విహరిస్తున్నారు'' అంటూ, ధుమ ధుమలాడింది.

మధు గాభరాగా సర్దుకుంటూ ''అబ్బే అదేంకాదు'' అన్నాడు తొట్రుపాటుగా. —తన మనస్సు, ఆ అమ్మాయి హృదయ కుహరంలోనే పరిభ్రమిస్తోందని, ఎలా చెప్పగలడు ?

''ఏది కాదు ? — అసలు నేను రావడం మీకు యిష్టం లేనట్టుంది. అందుకే తిన్నగా మాట్లాడ్డంలేదు — అలాంటప్పుడు రమ్మని ఎందుకు పిలిచారూ'' అంది ముఖాన్ని ఎర్రగా చేసుకుని.

మధుని ఆవరించిన మత్తు— ఆ సౌందర్య మైకం, ఒక్కసారిగా, పూర్తిగా దిగిపోయింది.

''మైగాడ్! ఏమయుందీవేళా ? వెళ్లే ముందు నాతో తగువేసుకుంటున్నావు. బాప్‌రే బాప్. మేరాసిర్ మే ఠండ్ పడ్‌గయా'' అన్నాడు మధు భయపడ్తోన్నట్టుగా ఏక్షను చేస్తూ.

సుషమ కిసుక్కున నవ్వింది.

— ''లేకపోతే, మరేమిటి ?— ఇందాకట్నుంచి చూస్తున్నాను ఎంతసేపూ నేను మాట్లాడ్డమేగాని, ''ఆఁ, ఊఁ'' అనడం తప్పించి, మీరేమైనా మాట్లాడుతున్నారా ? అసలు ప్రక్కన ఒకమనిషి ఉందన్న ధ్యాసైనా మీకుందా ? అప్పుడే మీ మనస్సు వెళ్లి సౌత్‌లో తిరుగుతోన్నట్టుంది. ఇప్పుడే యిలాఉంటే,

జరిగినకథ : మధు ఢిల్లీలో ఒక పెద్ద ఉద్యోగి. దక్షిణాది వారన్నా వారి పిండివంటలన్నా ఇష్టమున్న సుషమ అతనితో చనువుగా ఉంటుంది. మధుకి ప్రక్కింటి మిసెస్. సింగ్ కుటుంబంతో పరిచయం వృద్ధి చెందుతుంది. తండ్రి దశరథ రామయ్యా నుంచి ఉత్తరం రావటంతో ఇంటికి వెళుతున్న మధును కంచీవరం చీర, ఆవకాయ తెమ్మంటుంది సుషమ. కృత్రిమ నాగరికతకు అలవాటుపడ్డ మధుకి స్వగ్రామంలోని ప్రశాంత వాతావరణం నచ్చదు. ఎవరిని వివాహమాడుదామా అని సుషమ — సీతలను బేరీజు వేసుకుంటున్నాడు మధు.

రెండు పువ్వులు

యింక అక్కడ కెళ్ళాక మేము జ్ఞాపకం ఉంటామా ?''

''అన్యాయంగా అభాండాలు వేస్తున్నావ మ్మాయ్. ఆ తర్వాత నేను వెళ్ళిపోయాక, మళ్ళీ బాధపడగలవు – ఉత్తరప్రత్యుత్తరాలకి, అంత మంచి అబ్బాయిమీద విరుచుకుపడ్డానే అని.''

''ఎంత తెలివైనవారు. ఆఖరికి నాకే చుట్టబెట్టారన్నమాట. ఎలాగా గట్టివారు లెండి మీరు.''

''ఎందుకొచ్చిన గొడవ. చూడు–కోపంతో ఎంత గరమ్ అయిపోయావో ? మరీఅంత వేడెక్కిపోకు మరి. ఇప్పటికే నీ ముఖంలో ప్రతిబింబిస్తోన్న కోపాగ్ని జ్వాలలకు భస్మమై పోతున్నా. ఈ దీనుణ్ణి అనుగ్రహించి, కొంచెం శాంతించు దేవీ! చుట్టుప్రక్కల అందరూ మనవైపే చూస్తున్నారు. మరి కొంచెం సేపుంటే, ఏదో పిక్చర్ తాలుకు షూటింగను కుని, చుట్టు ముట్టేయగలరు. అంబవో! జగదంబవో!-అలనాటి ఆదిశక్తివో ? గాని, ఐస్‌క్రీమ్ ఇప్పించుకుంటాను ఈ భిక్షుణ్ణి కరుణించు'' నాటకఫక్కీగా మధు అంటూంటే, సుషమ ముఖం డాంబికంగా పెట్టి.

''అబ్బా! ఎంతాశ! అయిస్‌క్రీమ్ ఒక్క దానితోటే వదిలించేసుకుందామనుకుంటున్నా రేమో? అయితే యీ దేవి కరుణించదు.'' అంది.

''హతోస్మి. కోరినవి సమర్పించుకుం టానుగా – కమాన్ – మైడియర్ కలహ ప్రియా!'' అంటూ కాఫీ బార్‌లోకి దారి తీశాడు.

వెయిటర్ రెండు కప్పులతో కాఫీ తెచ్చి అక్కడ పెట్టాడు.

'' అక్కడికెళ్ళాక నన్ను మర్చిపోరుగా '' అంది సుషమ కాఫీ త్రాగుతూ.

''అంత తేలిగ్గా మర్చిపోతానా ? అందు లోనూ వెళ్ళేముందు చురక తగిలించేవాయె. నిన్ను మర్చిపోవడం సాధ్యమవుతుందా యింక ?''

సుషమ నవ్వేసింది. ''చూస్తాగా?''అంది.

''వెళ్ళిన వెంటనే ఉత్తరం వ్రాయడం మర్చిపోకండేం ?''

''అమ్మబాబోయ్. వాటికీ మనకూ అసలే ఆమడదూరం. ఉత్తరాలు వ్రాయడం అంటేనే తగని బద్ధకం నాకు ఆ విషయంలో మటుకు నన్ను విడిచిపెట్టేయి ''

''పాసెంజర్స్ ప్రొసీడ్ ఫర్ సెక్యూరిటీ చెక్'' లౌడ్ స్పీకర్‌లో ఎనౌన్స్‌మెంట్ వినిపించింది గట్టిగా.

ఇద్దరూ ఉలిక్కిపడి, గబగబా కాఫీ త్రాగడం పూర్తిచేసి, యివతలకొచ్చారు.

''ఇంక నే వస్తా సుషమా ! బై'' అంటూ గులాబీలా మెత్తగాఉన్న సుషమ చేతిని, తన చేతిలోకి తీసుకొని, మృదువుగా నొక్కి వదిలాడు మధు.

''వీలైనంత త్వరలో రావడానికి ప్రయత్నం చేయండి'' అంది సుషమ.

''అలాగే. ట్రై చేస్తా'' అనేసి, చెయ్యూపి, లోపలి కెళ్ళిపోయాడు.

అతను కనుమరుగయేదాక చూసి, వెనక్కు మరిలింది సుషమ.

ఆనాటి ఆమెరూపం, అందాలు వెదజల్లు తోన్న ఆ ముఖం, ''త్వరగా వచ్చేస్తారు గదూ ?'' అంటూ ఆప్యాయంగా అడిగిన తీరు, కంటిముందు కదిలేసరికి; ఎప్పుడొచ్చి ఢిల్లీలో వాలదామా అనిపించింది మధుకి.

ఆ ఉత్సాహం ముందు, అయినవాళ్ళందర్నీ బాధ పెడుతున్నానే అనే విచారం, ఏమాత్రం కనిపించలేదు. హుషారుగా అన్నీ సర్దుకోవడం మొదలు పెట్టాడు.

కొడుకన్న మాటలు తలుచుకు తలుచుకు బాధపడుతూ, కోపంతో తనకేం పట్టనట్టు కూర్చున్నా, తల్లిప్రాణం ఒక ప్రక్క పీకు తూనే ఉంది శేషమ్మగార్కి.

ఎంత నిర్వికారంగా ఉందామన్నా ఉండలేక పోతోంది.

''రెక్కలొచ్చిన పక్షులు, ఎగిరిపోక, గూటి నంటిపెట్టుకునుంటాయను కోవడం, నాదే పొరపాటు. ఎందుకొచ్చింది ? – ఇంక వాడి విషయంలో చస్తే నేను జోక్యం చేసు కోను'' అని అప్పటికి లక్షసార్లనుకుంది.

రాకరాక, ఎన్నో రోజులతర్వాత గుమ్మంలో అడుగుపెట్టిన వాడిని, పట్టుమని పది రోజులైనా నిలవ నియ్యకుండా, లేనిపోని గొడవలు తెచ్చి పెట్టానేమో ? సెలవు పెట్టి వచ్చినవాడు, నాలుగు రోజులకే వెళ్ళి పోతున్నాడు'' అనే శంక మనస్సులో ఒక మూల పీకుతూనే ఉంది ఆవిడకి.

అయినా, యీ రోజుల్లో కుర్రాళ్ళే అలా తయారయారు. ఇంక వీడినని మాత్రం ఏం లాభం ? – ఈ మాయదారి సినిమాలు, పుస్తకాలూ వచ్చాక పిల్లలు చెడి పోతున్నారు'' అనుకుంది మరి కొంచెం సేపు.

''ఏంచేస్తాం. కని పెంచడం దాకానే మన బాధ్యత. ఆ తర్వాత వాళ్ళిష్టాలు. వాడన్నట్టు, పదేళ్ళు బతికే; పదిహేనేళ్ళు బతికే. అందుకోసం, ముసలాళ్ళయాక కూడ, వయస్సులో ఉన్నాళ్ళతోపాటు సమంగా పంతం పట్టుకుకూర్చుంటే ఎలా ?'' అను కుంది మరోసారి.

''పోనీలెండి. వాడు వదులుకున్నాడని మనం వదులుకోలేముగదా ? దూరాన్ని పడున్నాడు. అందులోనూ ఢిల్లీ నగరం. డబ్బుకి ఏం యిబ్బందులు పడతాడో ఏమో? కావల్సింది యిచ్చి పంపండి'' అంది భర్తతో.

''దార్లో తింటానికి, మీ మనవడికి ఏం చేస్తున్నారేమిటి ? మాయదారి రైలు ప్రయాణాలు. బండిలో మూడు రోజులు పడుండాలి గాబోలు. తింటానికి, సరైన తిండైనా దొరుకుతుందో ? లేదో ?'' అంది అత్తగారితో – అక్కడికి ఆవిడకి మనవ డైనట్టు, తనకి కొడుకు కానట్టూను.

అలా, ఆవిడప్రాణం రెపరెపా కొట్టుకు లాడిపోతూ – ఊగులాడుతూండగానే, మధు ఊరికెళ్ళే ఘడియ వచ్చేసింది.

(ఇంకా వుంది)





అందాలు విరబూసిన క్షణాలలో అందాలు విరజిమ్మే బట్టలు అరవింద్ బట్టలు

చిల్లర దుకాణాలు: మెస్సర్స్ వెంకటేశ్, 248/244 ఎన్.ఎస్.సి. బోస్ రోడ్, మద్రాసు-1 * మెస్సర్స్ ఆనంద్ టెక్స్‌టైల్స్, బిగ్ బజార్, [టిచీ-8 * మెస్సర్స్ ఈశ్వరీస్, 26/బి, వెస్ట టవర్ స్ట్రీట్, మదురై * మెస్సర్స్ ఇందిరా టెక్స్‌టైల్స్, 'డి' బ్లాక్, సి.బి.ఏ.బి. కాంప్లెక్స్, డిస్ట్రిక్ట్ ఆఫీస రోడ్, బెంగుళూర్-9 అమ్మకపు ఏజెంట్లు: మెస్సర్స్ ఇందిరా టెక్స్‌టైల్స్, 'డి' బ్లాక్, సి.బి.ఏ.బి. కాంప్లెక్స్, డిస్ట్రిక్ట్ ఆఫీస రోడ్, బెంగుళూర్-9 * మెస్సర్స్ మధుభాయ్ అండ్ కొ., 37, మహాత్మా గాంధి రోడ్, సికింద్రాబాద్ * మెస్సర్స్ ఎ.జె.ఎస్. పటేల్ అండ్ కొ., గుడివాడ వారి స్ట్రీట్, విజయవాడ * మెస్సర్స్ షా గణేషమల్ ప్రతాప్‌మల్ అండ్ కొ., జెయిన్ క్లాత్ మార్కెట్, బళ్ళారి.

“వెళ్లొస్తానండి . . .” నారాయణ ఆ మాట అనటం ఆరోమాటు

“వెళ్లొచ్చు కూర్చోండి. ఏ మంతతొందర?” సమాధానం అన్నిమాట్లూచెప్పి కూర్చోబెట్టాడు చంద్రమౌళి.



రచన: కాటూరు
రవీంద్ర-త్రివిక్రమ్

మొహమాటం కొంత, ఆదుర్దా కొంత నారాయణను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అతను చెవుల్ని మౌళి వాక్య విన్యాసానికి అంకితంచేసి మనసుని, బయట వదలి వచ్చిన చెప్పుల కాపలాకి పంపాడు.

అదక్కడే ప్రదక్షిణలు కొడుతోంది.

అసహనం పేరుకుపోతోంది.

తెగింపు దశ వచ్చేసింది.

ఖచ్చితమైన, నిర్మొగమాటమిగల నిర్ణయానికొచ్చేసాడు.

“ఇహ నే వెళ్తాను. నన్నాపకండి” ఈమాట అంటూనే దూకుడుగా వాకిట్లోకి పరుగు లాంటి నడకతో చేరాడు.

లేవు!

చెప్పులు పెట్టిన జాగా శూన్యంగా, వెక్కిరింతగా చూస్తు కనిపించింది.

కళ్లు నులుముకుని చూడాలనిపించింది.

అవసరం లేదు.

కళ్లకింకా శక్తి లోపించలేదు.

అవి సునిశితంగా చూడగలవు...

అపనమ్మకం— తనిక్కడే పెట్టాడు కదు? ఇంటి దగ్గర్నుండీ తెచ్చాడు కదు?...మరెన్నో యిలాంటి సందేహాలు.

అనిశ్చితంగా, అస్థిమితంగా అటు,యిటూ కంగారుగా వెతుక్కున్నాడు. చాలా చెప్పుల జతలున్నాయి.

లేనివి తనవే!

మౌళి గారింటికి;చాలా మందివస్తుంటారు అందరూ హోదాగల వాళ్లు.

పనివాళ్లూ ఉంటారు... కాని నిజాయితీ ఉన్నవాళ్లని పేరు...

ఆ యిల్లు మరీ రోడ్డుమీద ఉంటుంది.

సంబంధం లేనివాళ్లు, కేవలం చెప్పులమీద బ్రతికేవాళ్లు వచ్చినా ఆశ్చర్యం లేదు.

అలా రోడ్డువీదకు తొంగి చూసాడు.

లోపలినుంచీ ఆవేశం పెల్లుబికింది.

ఇప్పుడే చెప్పులు కాళ్ళకి వేసుకు వెళ్తూ కన్పించకూడదూ — కన్పిస్తే?! తను ‘జేమ్స్‌బాండ్’ అయిపోతాడు. వాడిని చితగ్గొట్టేస్తాడు. అల్లంత దూరంలోఉన్నా ఫర్వాలేదు. ‘టార్జాన్’లా పెద్ద గొంతు గొంతి వాడి కాలర్ పట్టుకోగలడు.

దగుల్బాజీ వెధవ...

దొంగ రాస్కెల్...

నారికె బద్దలుకూడా దొంగతనం చేసే రకాలు బయల్దేరాయి. వెధవ సొసైటీ... వెధవ బుద్ధులు... డర్టీ ఫెలోస్...

ఇహ ఇండియా పైకిరాదు...

హే భగవాన్!

వీళ్లనింకెక్కడ ‘రిపేరు’ చెయ్యడం?

వెంటనే — ఓ హైడ్రోజన్ బాంబు పేల్చెయ్యి...వెధవల్ని కాల్చెయ్యి...ఆగ్రహంతో గుండెల్లో మంటలు రేగుతున్నాయి.

చెప్పులు — వెధవది చెప్పులక్కూడా ‘సెక్యూరిటీ’ లేకుండా పోయింది. అవికూడా ‘ఇన్స్యూర్’ చేసే రోజు లొచ్చేట్లున్నాయి. దొంగలు... ఎవర్ని చూద్దామన్నా ఘరానా దొంగలు...

“ఏవిటి నారాయణగారూ! అర్జంటుగా వెళ్లిపోవాలన్నారు. అలా దిగాలుగా నిలబడ్డారేమిటి?” ఎందుకో బయటకు వచ్చిన చంద్రమౌళి అడిగేడు.

తెల్లమొహం వేసాడు.

“చెప్పులు పోయాయండి” నవ్వాలనుకుని ఓడిపోయేడు.

“నిజమే! యిక్కడే?! కొత్త చెప్పులా? ఖరీదైనవా? ఏ రంగులో ఉంటాయి? ఆశ్చర్యంగా ఉందే! ఎవరో దొంగవెధవలు. సామాన్యంగా యిక్కడలా జరగదే... ఇక్కడే ఉంచారా?”

ఇహ వినలేక పోయాడు.

బాధపెంచే సానుభూతులు కొన్ని!

“వస్తానండీ! తొందరగా వెళ్లాలి” ఈసారి తొందరపడ్డాడు. ముందర అక్కణ్ణుంచీ నిష్క్రమించకపోతే ప్రశ్నల జడివాన తట్టుకోలేడు.

ఎనిమిది గంటల రాత్రయినా యింకా నేల చుర్రుమంటూనే ఉంది. ఇది బెజవాడ! అనుకున్నాడు.

రోజూ ఎన్నివేల మంది, లక్షల మంది, కోట్లమంది యీ దేశంలో చెప్పులు లేకుండా నగ్నచరణాలతో నడుస్తున్నారో!

ఎందరి కాళ్లు వసుంధరాధరాల వేడిమికి మందారాలైపోతున్నాయో...

ఆగిపొయ్యాడు...

పాదంలో ఏదో సూదిరాయి గ్రుచ్చుకుంది' దులుపుకున్నాడు.

నడుస్తున్నాడు.

తను చిన్నతనంనుండీ చెప్పులు లేకుండా లేడు. నాన్నగారు ఆ విషయంలో మరీ పట్టుదలమనిషి.

పాత చెప్పు తెగి కొత్తది కొనేలోగా తన పాదంలో మేకు గుచ్చుకుంది. కొత్త చెప్పులు మర్నాడే కొన్నారు. కానీ, ఆర్నెల్ల తర్వాత ధనుర్వాతం వచ్చి క్రొత్త జన్మెత్తాడు తను!

ఈ మాట జ్ఞాపకం రాగానే వళ్లు జలదరించింది.

భయంభయంగా పడుతున్నాయి అడుగులు.

ప్రచ్ఛన్నంగా ప్రాణాలు దాచుకున్న ఒక రాకుమారుణ్ణి—పాదరక్షలులేకుండా నడిపించి, అతని సుకుమారత్వాన్ని తక్షణం పసికట్టి పట్టుకున్నార్ట శత్రువులు!

చెప్పుల్లో అంతకీలకం ఉంది మరి...


తన పిచ్చిగానీ—అందరూ యిలాగే భయపడుతున్నారా? శక్తిలేని వాళ్లేం చేస్తున్నారు? తనయితే రెండు రోజులు ఒంటిపూట తిని అయినా చెప్పులు కొనాలనుకుంటాడు.


జీవితంలో చెప్పులు కన్న అత్యవసరాలు ఉన్నవాళ్లు చాలా మంది ఉన్నారు.

“ఒరేయ్! ఏమిట్రోయ్... నన్ను చూసి కూడా ఎరగనట్లు వెళ్లిపోతున్నావ్? నేను సీకేమీ అప్పిచ్చినట్లు జ్ఞాపకం లేదే?” నిలదీసాడు చలపతి.

“ఇప్పుడో పదిరూపాయలివ్వు అర్జంటుగా... నా చెప్పులెవడో కొట్టేసాడు...”

“ అయితే — యిది తిరిగొచ్చేదికాదు!





వాస్తామరి ...” మాయమయ్యాడు మెరుపులా ...

నిజమేనేమొ! వాడికి తిరిగి యివ్వటం జరగకపోవచ్చు.

తల బద్దలు కొట్టుకు పోతోంది...

మందుల కొట్లోకి నడిచాడు.

బాగా రద్దీగా ఉంది.

'ఆస్ప్రో' తీసుకున్నాడు. కాసిని మంచినీళ్లు అడిగి, మాత్ర అక్కడే మింగాడు. గుమ్మం దగ్గర, ప్రక్కగా రెండు జతలు చెప్పులు పడి ఉన్నాయి.

ఒకటి కాళ్లకి వేసుకుంటేనో ...

ఛ...అలవాటు లేనిపని.

పట్టుబడితే దరువు పడుతుంది—పరువు పోతుంది!

జోళ్లు

చెప్పులొక లెక్కా ?

బ్యాంకులే దోపిడీ అయిపోతున్నాయి.

అంతా బాగానే ఉంది.


చెప్పులక్కూడా వేదాంతం కావాల్సి వాస్తోంది.

ఇంత తెలివున్నవాణ్ని తననే మోసం చెయ్యటం బాధగా ఉంది.

మోసపోవటం ఎంత బాధ!

అదంత త్వరగా మనసులోంచి చెరిగి పోదు...

“ఏమండోయ్ ... ఏమిటి ... మనిల్లే జ్ఞాపకం లేదా ?”



ఇవాళ ప్రొద్దున్నేలేచి ఎవరి మొహం చూసాడో ...

జరిగినదేదో జరిగింది...

పైన యిదికూడ దేనికి ?!

ఊళ్లో ఎవరి చెప్పులు పోయినా తనే అనుకుంటారు. పోలీసు స్టేషన్‌లో ఫొటో తగిలించి, 'డెజిగ్నేషన్' క్రింద 'చెప్పుల దొంగ' అని రాస్తారు. “నీ గ్యాంగులో మెంబర్లెవరో చెప్పు”మని ప్రాణం తీస్తారు.

పోతేపోయింది.

ప్రాప్తంలేదు.

వాణ్నన్నా తన పేరుచెప్పుకుని తొడుక్కోనియ్...

దానం చేసాననుకుంటే సరి.

ప్రాణాలే పోతున్నాయి.

కాళ్లకి బ్రేకు.

వెనక్కొచ్చాడు.

“ఇవేళ చెప్పులు పారేసానే... మనసు బాగాలేక...”

“ఏమిటి! నిజమే? నేను యింట్లో ట్రాన్సిష్టర్ పోయిందని మీతో ఎలా చెప్పటమా అని సతమత మవుతుంటే — మీరొక వార్త తెచ్చారూ? వెధవ చెప్పులకే యింత బాధేమిటండీ... నేను పాట వింటూనే ఉన్నా... ఎందుకో అలా వంటింట్లోకెళ్లొచ్చేలోగా... వీధి తలుపులు వేద్దామనుకున్నా కానీ, ఆ...యింతలో ఏమవుతుందనుకునీ... అదేమిటండీ... అలా కూలబడిపోయారేమిటి ?”

వారఫలం

మహేష్

28-6-1974 శుక్రవారం మొదలు 4-7-1974 గురువారం వరకు

మేషం :— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం :— మీ కార్యక్రమాలకు మార్పులొస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం ఆఖరులో మీరు శ్రమ పడినా, ప్రయోజనం దక్కకపోవచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

మిధునం :— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం:—ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. సాటివారిలో గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు ఫాయిదా పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు —పుణ్యకార్యాలు చేస్తారు. విలాస వస్తువులు కొంటారు.

సింహం :— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయంచేస్తారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కన్య :— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలోసాటివారి పోటీ తగ్గుతుంది. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది.


ఆమె సున్నితమైంది...ఆమె అర్థంకానిది...
ఆమె మృదువైంది, దృఢమైంది, సౌందర్యం
సంతరించుకున్నది...అందుకే ఆమె పరిపూర్ణ స్త్రీ...
పట్టువంటి టాల్క్...అనురాగ పూరితమైనది.
మిమ్మల్ని అలరించేది. సరికొత్త సువాసనతో
మిమ్మల్ని రంజింపచేసేది. అదే మీ వీయిల్
ఆఫ్ లౌ. హేలో వారు మాత్రమే సమర్పించ
గలేది. గాలిలో తేలియాడే సుఖానుభూతిని
మీకు కల్గించేది. హేలో కోసమే ప్రత్యేకించిన
సువాసనల శృంగారానుభూతిని అనుభవించండి.
ప్రతి క్షణం మరుపలేని మధురానుభూతిని
కల్గించేందుకుకే. వీయిల్ ఆఫ్ లౌతో
అలంకరించుకోండి. హేలో
మాత్రమే వెదజల్లు సువాసన
గల పన్నీటిజల్లు.
హేలో వీయిల్ ఆఫ్ లౌ టాల్క్
హేలో మాత్రమే వెదజల్లు
సువాసనలు...అనురాగ
వల్లరులు
ఆమెకోసమే
హేలో
వీయిల్ ఆఫ్ లౌ
టాల్క్
NEW
Halo
VEIL OF LOVE
TALC

వారఫలం

స్త్రీలకు —కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల :— మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో అనుకూలమైన వార్తలను వింటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

వృశ్చికం:— అనవసరమైన శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగు తుంది. వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ముమ్ముందు ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగు తుంది.

ధనుస్సు — రావలసినడబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను తిరిగి అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు —ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మకరం :— స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలించగలవు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో వ్యతిరేకమైన వార్తలను వింటారు. ప్రయాణాల్లో శ్రమ కలుగు తుంది. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగు తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

కుంభం :— వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. భవిష్యత్తులో లాభింగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం :— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు —అనవసరమైన వ్యయం చేస్తారు. బంధుమిత్రులను కల్సుకొంటారు. ●

వత్సల మాటాడలేదు. తనని తాను అదు పులో పెట్టుకుంటుంది.

"ఏమంటావూ ?"తదేకంగా వత్సలనే చూస్తూ చిన్నగా వణుకుతున్న స్వరంతో ఎంతో మెల్లిగా అడిగాడు.

"నువ్వనుకున్నంత అమాయకురాల్ని నేను కాక పోవటం నాకూ విచారంగానే ఉంది బాబూ! అన్నట్టు రేపు హైదరాబాద్‌కి వెళ్లా లంటే మొదటి బస్ ఎన్ని గంటలకిఉంది ?" అడిగింది ఈ మధ్య అలవాటైన నవ్వు నవ్వుతూ.

"వత్సలా..."

"నేను శశికన్నా పెద్దదాన్ని. శశి నీ కన్నా కొంచెం పెద్దవాడు. నువ్వునన్ను 'వదినా'అని పిలవచ్చు"అంది.

"అదికాదు వత్సలా ! నేను నిన్ను ప్రేమి స్తున్నాను."

"ప్రేమించకపోవటం ఏమిటి! నేనేమైనా నీ శత్రువునా? నీ భార్యకు అక్కను. నీకూ అక్కలాటి దాన్నీ, నర్మద నా చెల్లెలు. నువ్వు నా తమ్ముడిలాటి వాడివి"

"దయచేసి నర్మదతో ఈ విషయము చెప్పకు"

"చెప్పకపోతే ఎలా కుదురుతుంది ? దాని సంసారం గురించి దానికి కొంతైనా తెలిస్తేనే అది కొంచెం ఐనా జాగ్రత్త పడగల్గుతుంది" అని గదిలోనుంచి బయటకు వచ్చింది.

హైదరాబాద్‌కు వచ్చి ఉద్యోగములో చేరి కొన్నాళ్లు పనిచేసింది. కాని ఆరోగ్యం సహక రించకపోవటం వల్ల—"గుండె జబ్బు అని అనుమానంగా ఉంది—కొంత కాలం రెస్టు కావా"లని డాక్టర్ అభిప్రాయపడ్డం వల్ల సుభద్ర రమ్మని పిలిచినప్పుడు శశి ఇంటికి వెళ్లింది.

"పెళ్లి చేసుకోక ఈ సమస్యలన్నీ తెచ్చి పెడుతుంది. తాను సుఖముగా, శాంతిగా వించదు. మమ్మల్నీ బ్రతకనివ్వదు"అన్న శశి మాటలు వినుగు వుట్టేంత వఱకు విని మళ్లీ ద్దె ఇంట్లోకే వచ్చివడింది. తాను కొను న్న ఇంట్లో ఉండే ధైర్యం పోయింది వత్సలకు.

ప్రపంచాన్ని బాగా అర్థం చేసుకోగలుగు తుంది. ప్రతి విషయాన్ని తరచి తరచి చూస్తోంది. ప్రతి మనిషిని అర్థం చేసుకుని విలువగట్టే సమర్థత కొద్ది కాలం లోనే సంపాయించుకుంది.

శుభోదయం

(16వ పేజీ తరువాయి)

తన ఇంకో చెల్లెలు సంధ్య దగ్గరకు వెళ్ల లేదు. సంధ్య అంటీముట్టనట్టుగా ఉత్తరాలు వ్రాసేది. వాటికి తగ్గట్టుగా సమాధానంవ్రాసి ఊరుకునేది వత్సల.

సంధ్య భర్త సంధ్యని విపరీతంగా ప్రేమి స్తాడని ఆ ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటారని కారణం ఏదైనా వాళ్ల సంసారం లోకి ఏ నెపంతోగూడా ఎవరూ రావటంసంధ్య భర్త సహించలేడని అర్థం చేసుకుంది వత్సల.

మళ్లీ జబ్బుపడ్డప్పుడు రవి, కిరణ్ వచ్చి బలవంతాన వాళ్ల ఊరికి తీసుకు వెళ్లారు. ఈ కాస్త స్థిమితంగా ఉంది కిరణ్ దగ్గరే.

కిరణ్ ఇంకాచిన్నది. పదిహేడు పద్దెనిమిది ఏళ్లకన్నా ఉండవు. "నువ్వంతా అమ్మలా ఉంటావక్కా"అని ఓసారి, "నాన్నలా నే మాటాడ్తావ్"అని ఓ సారి అంటూఉంటుంది కిరణ్.

అమ్మా, నాన్నలపై ఉండే మమకారం ఇంకా కిరణ్‌కి తీరకున్నా ముందేవాళ్లు దాటు కున్నారు. అందుకే తానంటే అంత పిచ్చి మమకారంగా ఉంటుందేమో కిరణ్‌కి అను కుంది వత్సల.

ఏమైనా మళ్లీ తాను హైదరాబాద్ కి వెళ్తోంది—ఆ అద్దె ఇంటికి. జీవితం ఎన్నో మలుపులు తిరిగింది. ఇంకా ఈరకంమలుపులు ఎన్నో !? అనుకుని దీర్ఘంగా ఊపిరి పీల్చు కుంది వత్సల.

ఇరవై రోజుల తర్వాత అకస్మాత్తుగా తనిం టికి కిరణ్, రవి రావటం చూచి విపరీతంగా ఆశ్చర్యపోయింది వత్సల. ఆనాడు ఆదివారం కావటం మూలాన ఇంట్లోనే ఉంది వత్సల.

"ఇదేమిటి-ఉత్తరం పత్తరం లేకుండా వచ్చారూ?" అడిగింది.

"అకస్మాత్తుగా మమ్మల్ని చూస్తే నువ్వెలా ఆశ్చర్యపోతావో చూడాలని వచ్చాం వదినా!" అన్నాడు రవి. కిరణ్ ఓసారి వత్సల ముఖం లోకి చూచి ఊరుకుంది.

"అమ్మక్కయ్యా!" బిజ్జూ పిలుపుకి కిరణ్ వైపు తిరిగి చేతులు చాచింది వత్సల. ఆ చేతుల్లోకి వాలిపోయిన బిజ్జూని తన హృద యానికి అదుముకుని బిజ్జూ ముఖం అంతా ముద్దు పెట్టుకుంది వత్సల. ఆరకం వత్సల కనిపిస్తుంటే చూచి విపరీతంగా తృప్తి పడు తుంది కిరణ్.

భోజనం అదీ ఐ ప్రయాణపు బడలిక తీరాక వత్సలతో కిరణ్—


'నేనొక్క సాహసం చేసానక్కయ్యా'అంది.

"సాహసంచేయటం ధైర్యవంతులలక్షణం" అంది నవ్వుతూ వత్సల.

"నీకోసం ఓ అబ్బాయిని చూచిపెట్టింది వదినా !" అన్నాడు రవి.

వత్సల సమాధానం ఇవ్వలేదు. ఒడిలో ఉన్న బిజ్జూని నిమురుతూ కూర్చుంది.

"అతను రేపుదయం మనింటికి వస్తాడు. నువ్వు చూడొచ్చు. నీకు అంగీకారం ఐతేనే మిగతా విషయాలు మాటాడుకోవచ్చు. 35—36 ఏళ్ల వయస్సుంటుంది. సివిల్ సర్జన్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరి పిల్లలని కని మొదటి భార్య చనిపోయింది. పిల్లలిద్దరికి 6-8 ఏళ్ల వయస్సు. ఒక్క ఆడపాప — ఒక్క మగపాప. మనిషి అందంగా, ఆరోగ్యంగా ఉంటాడు.



స్వభావం గూడా ఎంతో మంచిగానే కనిపించింది. మంచికుటుంబీకులు గూడా. తల్లి, తండ్రి సంపాయించి పెట్టి పోయిన ఆస్థి ఉంది కొంత. ఇతడొక్కడే. తోబుట్టువులు అదీ — ఎవరూ లేరు. నాకీవిషయం కొంచెం లోపంగానే కనిపించినా ఫరవాలేదు అనిపించింది.'' అబ్బాయి గురించి ఇంకా ఎన్నో వివరాలు చెప్పింది కిరణ్.

వత్సల మౌనంగానే ఉంది. అంగీకారం గాని, అనంగీకారంగాని వత్సల తెలియపరచక పోవటంతో కిరణ్ కొంత అయోమయ స్థితిలోనే పడిపోయింది. ఏదో పేపరులో పడ్డ ప్రకటన చూచి అప్పట్లో వత్సల అన్న మాటలని మననం చేసుకుని ఆ అబ్బాయితో ఉత్తర ప్రత్యుత్తరాలవి జరిపి తాను తొందరగాని పడ్డం జరిగిందా అనుకుంది కిరణ్.

రాత్రిపూట భర్తతో ఆమాటే అంది.

“వదిన సిగ్గుపడుతోంది. పైగా ఈ వయస్సులో పెళ్ళంటే ఎవరికైనా అదోలానే ఉంటుంది. నువ్వు చిన్న చెల్లెలివి. నీ ముందు ఏం మాటాడమన్నావూ ?'' అన్నాడు. ఈ మాట గూడా కొంతవరకు బాగానే అనిపించింది కిరణ్‌కు. కాని తీరా అతను ఇంటికి వచ్చాక “తర్వాత ఉత్తరం రాసి తెల్పుదాం'' అని ఎక్కడ అంటుందోనని ఓ వైపు మనస్సులో గుబగుబగానే ఉంది కిరణ్‌కు.

* * *

తెల్లవారి వత్సల అఫీసుకి వెళ్లలేదు. పదకొండు గంటల ప్రాంతంలో అతను వచ్చాడు. వత్సలని చూడగానే అతను క్షణం ఆశ్చర్యపోయి సర్దుకున్నాడు. టిఫిన్–టీ–రకం ఫార్మాలిటీస్ తతంగం ఐపోయాక అతను ‘వత్సల తనకు ఇష్టమేనని, సాధ్యం ఐనంత తొందరలో ముహూర్తం పెడితే బాగుంటుం' దని అన్నాడు.

“అదేమిటండీ – అక్కయ్యనిగూడా అడగాలి కదా ?'' పరిహాసం చేసింది కిరణ్.

వత్సలని తన అంగీకారం గురించి తెలుపమన్నప్పుడు “నాకు గుండె జబ్బు ఉంది'' అంది.

“ఫరవాలేదు—నేను డాక్టర్నే'' అతనన్నాడు నవ్వుతూ. ఆ తర్వాత తలఊపి తన అంగీకారాన్ని తెలియబర్చింది వత్సల.

“ తిరుపతిలో పెళ్లి '' అన్నారు రవి — కిరణ్.

శుభోదయం

“పెద్దగా ఆర్భాటం అవి వద్దు'' అని అంది వత్సల.

“ఔను. మా పెళ్లిచూపులు 12–13 ఏళ్లక్రితమే జరిగాయి. బహుశః పెళ్ళిగూడా అప్పుడే జరిగిపోయి ఉంటుంది'' అన్నాడతను.

రవికి–కిరణ్‌కి ఏం అర్థం కాలేదు. వత్సల కొంత అర్థంచేసుకో గలిగింది.

* * *

తిరుపతిలో వత్సల పెళ్లి జరిగి; భర్తతో పాటు వత్సల ప్రయాణమై వెళుతోన్నప్పుడు శశి ఆగలేక కారుతున్న ఆనందబాష్పాలని తుడుచుకోకుండానే వెళ్ళి పసిపాపలా వత్సలని వాటేసుకుని — “అక్కా! ఇప్పుడు అమ్మ, నాన్న నిన్ను చూడగలిగితే — '' అన్నాడు.

“నీలా కరిగి నీరై పోరూ'' అంది పెళ్లి చీర కొన కొంగుతో తమ్ముడి కన్నీరును అద్దుతూ. శాంతా, నర్మద, సంధ్య—ఒక్కరేమిటి తన తోబుట్టువులంతా పరవశంగానే వున్నారు. ఎన్నడూలేని కళాకాంతులు వెదజల్లుతున్నాయ్ వాళ్ల వదనాల్లో. చివరకు చిత్ర గూడా ఎంతో ఉత్సాహంగా ఉంది. నర్మద భర్త – “ఈ సారి పాపాయితో పాటు కనిపించాలి వదినా !'' అన్నాడు. అప్పుడు నవ్వింది వత్సల. తనని క్షమించలేక పోయిందేమోవదిన అనుకున్నాడు నర్మద భర్త.

* * *

తన భర్తతోపాటు అత్తారింట్లో వత్సల అడుగు పెట్టగానే ముందు ఇద్దరు పాపలు ఎదురు వచ్చారు. వాళ్లిద్దరిని వత్సలకు పరిచయం చేశాడు అతను.

“ఈమె పేరు సుధ. చాలా తెలివిగలది. థర్డు స్టాండర్డులో ఉంది. “పిన్నికి నమస్కారం చేయమ్మా—'' అన్నాడు. ఆ పేరు విని నవ్వుకుంది వత్సల. అమ్మాయి నమస్కారం పెడుతున్న విధానానికి ముగ్ధురాలయింది.

“ఈయన కాశీ విశ్వనాథం. కాశీకి వెళ్లినప్పుడు పుట్టినందుకు ఈ పేరు. సెకండు స్టేండర్డులో ఉన్నాడు''అబ్బాయిని పరిచయం చేశాడు.

“కాశీ మా అమ్మ పేరు. విశ్వనాథం మా నాన్నగారి పేరు'' అని అబ్బాయిని తీసుకుని అప్రయత్నంగానే గుండెకు అదుముకుంది వత్సల. కొంచెం ఆగి—“సుధా !నువ్వు గూడా రా...'' సుధని కూడా దగ్గరకు తీసుకుంది.

ఆ రోజు రాత్రి భర్త వత్సలని అడిగాడు— “నన్ను నువ్వు గుర్తుపట్టావా?'' అని.

“అలాగే అనుకుంటున్నాను'' అందివత్సల.

“మరి చెప్పు—ఎవరినో నేను ?''

“సుధకి, కాశీ విశ్వనాథానికి తండ్రి, వత్సలకి భర్త. ఇవికాక, 12–13 ఏళ్ల క్రితం వత్సలని పెళ్లిచూపులు చూడ్డం కోసం వచ్చి తెల్లముఖం వేసుకుపోయిన అబ్బాయిగారు కూడా మీరే'' అంది.

“ఊఁ నీకు అల్లరిగా మాటాడ్డం కూడా వచ్చన్నమాట...'' నవ్వుతూ వత్సల దగ్గరకు వచ్చాడు. వత్సలని ఎదకు అదుముకున్నాడు.

30 సంవత్సరాల తర్వాత పురుష స్పర్శని అనుభవిస్తున్న వత్సల శరీరములో విపరీమైన కదలికలు...విపరీత విధానంలో...ఐతే ఆ సమయంలో కూడా వత్సల కళ్లలోకి నీళ్లు వచ్చి కొంతసేపు కారి ఆగిపోయాయి.

* * *

“శుభోదయం [illegible]!'' తెల్లవారి సుధ — విశ్శు వచ్చి అన్నప్పుడు అనుకుంది వత్సల—

‘ఔను. జీవితంలో శుభోదయమే ఇది.

—ఇంటింటి చిట్కాలు—


సందేష్

పాలు విరిగిపోతే పారబొయ్యక్కర లేదు. ‘సందేష్'అనే పిండివంట చేసుకోవచ్చును.

పాలు విరిగిపోయిన ముద్దని తీసుకొని నీళ్లు లేకుండా వడగట్టాలి. ఒక గ్లాసుతో యీ పాల విరుగుడు తీసుకోవాలి. అదే గ్లాస్‌తో పంచదార కూడా తీసుకోవాలి. అంటే ఎత్తుకు ఎత్తు పంచదార వేసుకోవాలి.

ఈ రెంటినీ కలిపి పొయ్యి మీద పెట్టాలి. అడుగంటకుండా చూసుకోవాలి. నీరు అంతా యిగిరిపోయిన తరువాత ఒక పళ్లానికి నెయ్యిరాసి, దాంట్లో యీ సందేష్‌ను పోసి మనకి నచ్చిన ఆకారంలో ముక్కలు కోసుకోవాలి. తినడానికిది చాలా రుచిగా వుంటుంది.

— బి. లక్ష్మీప్రతాప్



CMVS. 95/R 234, TL

* సిఫారసు చేయబడిన అధికతమ చిల్లర ధర (స్థానిక పన్నుల అనుసారం)

ఈ ఉదయాన్ని ఎన్ని జన్మలెత్తినా మరిచి పోను' అని.

పిల్లలను దగ్గరకు తీసుకుని ఏదో మాటాడబోతుంది. అప్పుడే శ్రావ్యమైన

శుభోదయం

కంఠంలో నుంచి జయదేవుని గీతం ఒకటి వినిపించసాగింది.

"బాత్‌రూమ్‌లో నాన్న పాడుకుంటున్నారు పిన్నీ–నాన్నకి ఉత్సాహంగా ఉన్నప్పుడు అలాగే పాడుకుంటారు" అన్నాడు విశ్వా.

"వారు ఇంత చక్కగా పాడగలరా?" విపరీతమైన ఆశ్చర్యంతో అంది.

"ఓ! ఇంతకన్నా చక్కగా కూడా పాడగలరు" సుధ అంది, తమాషాగా చేతులు త్రిప్పుతూ. చిన్నతనంలో తల్లి అనేది — "వత్సలకి పెళ్లిచేస్తే ఓ మంచి గాయకుడికిచ్చి పెళ్లిచేయాలి" అని.

'అమ్మకు, నాన్నకు కూడా జయదేవుని గీతాలన్నా–సంగీతంఅన్నా ఎంత పిచ్చి ఇష్టంగా ఉండేది' అనుకుంటున్న వత్సల కళ్లలోకి నీళ్లు వచ్చి నిలిచాయి.

"హాయ్...గుడ్ మార్నింగ్ డార్లింగ్–" అల్లరిగా అన్న భర్త మాటలకి భర్తవైపు చూచింది వత్సల. అల్లరిగా తనవైపే చూచి నవ్వుతున్నాడు అతను. ఆ నవ్వుని చూచి— 'ఎంత అదృష్టానికి–భాగ్యానికి దగ్గరయ్యాను ఇన్నాళ్లకైనా' అనుకుంది బ్రతకనేర్చిన వత్సల. (అయిపోయింది)

హైదరాబాద్ నోట్ బుక్

(5వ పేజీ తరువాయి)

కవితాప్రపంచంలో ఏదోఒక ఆల్కెమీకోసం వెదుకులాడుతున్న సువర్ణసుందరశేషేంద్రశర్మ తమ రచనలతో "మానవజీవితాన్నొక మహాకావ్యం"చేయగలరని, "కవితా వేదికల్లో సువర్ణాక్షరాల మాలవేసి" ఆంధ్రావళికి ఆత్మఅనేమంచుముక్కవేసిన ప్రేమపూర్ణపాత్రిక అందివ్వగలరని విశ్వసిస్తున్నాను.

ఇరాన్ భారత సంబంధాలు :

ఇరాన్‌కొత్తకౌన్సిల్ జనరల్ డాక్టర్ ఇస్మాయిల్ అఫ్జల్ మే 29న తన సన్మాన సభలో ప్రసంగిస్తూ, భారత ఇరాన్‌ల మూలాలు ఆర్యజాతిలో వున్నాయనడం చరిత్రసత్యమే. మనఋగ్వేద పారసీకుల జెండ్‌అవెస్థా సమానాలు, ఈ రెండు జాతుల చరిత్రా సమానాలు. కాని, భారతజాతి వివిధోపనదులు కలిసిన గంగాప్రవంతి అయింది. ఇప్పుడు ఆసేతుశీతనగం ఒకేజాతి. ఇరాన్ కౌన్సిల్ జనరల్ సూచన విభేదవాదులకు కనువిప్పుకావాలి.

ఉపశ్రుతి ;

ఇన్విజిలేటర్ :—నాయనా, ఆ కాగితాలు ఇటివ్వు. అవి పై అధికారి చూస్తే నా ఉద్యోగం పోతుంది. నీవు వచ్చే సంవత్సరమయినా పరీక్షకు చూచుకోవచ్చు.

పరీక్ష్యుడు :— ఈ జంబియా కూడా తీసుకొండిసార్ పై అధికారులకు ఉపయోగపడొచ్చు.

— తిరుమల రామచంద్ర

పై వా ర మే


'చి దం బ ర ర హ స్యం'

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

చిత్ర విశేషాలు



రాజస్థాన్‌లో మే 18న భారత్ జరిపిన అణు పాటవ పరీక్షవల్ల ఆ ప్రాంతంలో ఏర్పడిన "గుట్ట" నీ, పరిసర ప్రదేశాన్ని ఈ రెండు చిత్రాలలో చూడవచ్చును.




ఆమె రాచరిక
సౌందర్య రహస్యం
ఐటెక్స్
సౌందర్య సాధనములు
ముప్పై
సంవత్సరములకు
పైగా ప్రసిద్ధి
చెందిన సౌందర్య
పరికరాలు
EYETEX
EYETEX BINDI
EYETEX BINDI
EYETEX-DELUXE BINDI PENCIL
Aravind Laboratories
MADRAS-33